# Soviet Union  HAS A PROGRESSIVE PRISON AND EXILE SYSTEM

# ప్రగతిశీల జైళ్ళ మరియు బహిష్కరణ వ్యవస్థలను సోవియట్ యూనియన్ కలిగి ఉంది.

**అనువాదం: యార్లగడ్డ వెంకటరావు**

సాధారణ నేరస్తులకు వర్తించిన సోవియట్ జైళ్ళ వ్యవస్థలో అమలు అవుతున్న శిక్షాస్మృతిలో అనేక ప్రగతిశీల ఆలోచనలు ఉన్నాయి. మరింత అధునాతనమైన జైళ్ళలో విద్యా మరియు శారీరక శ్రమలో శిక్షణ బోధనాకోర్సులు ఉన్నాయి; ఖైదీలు యూనిఫాం ధరించాల్సిన పనిలేదు; బాగా ప్రవర్తించిన ఖైదీకి ప్రతి సంవత్సరం రెండు నెలలు సెలవు లభిస్తుంది, ఇది ఖచ్చితంగా ఒక ప్రత్యేకమైన రష్యన్ సంస్థ." –చాంబర్లిన్, విలియం హెన్రీ. సోవియట్ రష్యా. బూస్టన్: లిటిల్ బ్రౌన్, 1930, పేజీ. 124.

"1930 లలో, మనం చూశాము, పారిశ్రామికీకరణ మరియు సామూహికీకరణ యొక్క వ్యాప్తి విస్తృతమైన సామాజిక మరియు రాజకీయ హక్కులతో ఒక సోషలిస్టు రాజ్యాన్ని తీసుకువచ్చింది. అటువంటి దేశం నుండి మనం ఆశించినట్లు అది స్థాపించిన న్యాయ మరియు జైలు వ్యవస్థలు తప్పనిసరిగా న్యాయమైనవి మరియు సిక్షారహితమైనవి. వాస్తవానికి వాటిని ప్రపంచమంతటా ఉన్న ఉదారవాద న్యాయవాదులు, (పెనోలాజిస్టులు)శిక్షాస్మృతినిష్ణాతులు ప్రశంసించారు మరియు ఆరాధించారు. ప్రజా కోర్టులలో సాధారణ ప్రజలు న్యాయనిపునులైన న్యాయమూర్తులతోపాటు న్యాయపీఠంపై కూర్చొని కేసులన్నిటిలో 80 శాతం తీర్పులు చెప్పారు మరియు న్యాయ సేవలను ఉచితంగా పొందవచ్చు. జైళ్ళకు ప్రత్యామ్నాయంగా "వ్యవసాయ కార్మిక, పారికార్మిక కార్మిక కాలనీలను" స్థాపించారు. అక్కడికి కొంతమంది ఖైదీలు తమ కుటుంబాలను తీసుకువచ్చారు, మరికొందరికి అక్కడ పెళ్ళిచేసుకోవడానికి అనుమతి ఇచ్చారు. పెట్టుబడిదారీ దేశాలలో ఉన్నట్లు మాటలలో కాక ఉదాహరణకు, 'రోడ్ తు లైఫ్ చిత్రంలో నాటకీయంగా చూపినట్లు యుక్తవయస్కులైన నేరస్తుల సన్మార్గావలంబనను చూపినట్లు', వాస్తవానికి అక్కడ చేతలలో వ్యవస్థయొక్క ప్రాధమిక లక్ష్యం పునరావాసం. అత్యంత విస్తృతమైన పారికార్మిక శిబిర ప్రాజెక్టులలో ఒకటి ఖైదీలు నిర్మించిన "బాల్టిక్-వైట్ సీ కెనాల్" (Baltic-White Sea Canal),ఇది విస్తారమైన సంస్థ, దీని ముగ్గురు చీఫ్ ఇంజనీర్లు ఒకప్పటి "విచ్ఛిన్నకులు". ప్రాజెక్టు పూర్తయినప్పుడు, 300 మంది ఖైదీలు స్కాలర్ షిప్పులు అందుకున్నారు, 12,000 మందిని విడుదల చేశారు, 59,000 మందికి శిక్షలు తగ్గించారు. USSR లోని కార్మికవర్గ న్యాయం అలాంటిది. అందువల్ల వ్యవస్థలోని కొన్ని అంశాలలో మార్పులు చేస్తే దానికి కారణాలు ఉంది ఉంటాయి." –కెమెరాన్, కెన్నెత్ నెయిల్. స్టాలిన్-వైరుధ్యాల మనిషి (Stalin, Man of Contradiction). టోరంటో:NCPress, c1987, పేజీ 128.

మాస్కో-ఓల్గా కాలువను మేము చాలావరకు ఖైదీల శ్రమతో నిర్మించాము. అప్పటికి ఖైదీలు నిజమైన నేరస్తులు, తదనుగుణంగానే వారితో వ్యవహరించారు (వారిని చూశారు). నిజానికి, మొత్తం మీద మా ఖైదీలను మానవీయంగానే చూశామని నేను చెబుతున్నాను. వారిని పెట్టుబడిదారీ సమాజ సృష్టిగా మేము పరిగానిన్నాము. అందుకని, మన సోషలిస్టు సమాజం వారిని శిక్షించడం కాక విద్యావంతులను చెయ్యాలని భావించాము.( Talbott, Strobe, Trans. and Ed. Khrushchev Remembers. Boston: Little Brown, c1970, p. 99)

హంతకులు మరియు దొంగలు, వంటి సాధారణ నేరస్తులను, నిర్బంధ కార్మిక సిబిరాలలోని కులక్కులు, సంచార జాతులు, వెనుకటి పూజారులు, మరి అటువంటి ఇతర అసంతృప్త సమూహాల

సభ్యులతో ఎటువంటి విచక్షణా  లేకుండా కలిపారు. వాస్తవానికి, తమ వివిధ సంస్కరణలను వ్యతిరేకించిన సామాజిక సమూహాలతో పోల్చి చూసినప్పుడు, సాధారణ నేరస్తులపట్ల అధికారులు మరింత స్నేహపూరిత అనుభూతిని చూపినట్లు కనిపిస్తున్నది. సామూహిక వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చెయ్యడానికి తనపొరుగువారి ఆస్తులతో తన పెంపుడు జంతువులను, ఇంటిని, తోటను కలిపివేయడానికి సిద్ధపడని చిన్న రైతుకన్నా ఒక నియమంగా ఒక క్రూరమైన హంతకుని  బాగా చూసుకున్నారు.

1936 శీతాకాలంలో, నేనూ నా భార్యా కారులో గొప్ప ఈశాన్య రష్యా రాష్ట్రమైన యాకుట్స్ కి యాత్రకు వెళ్ళినప్పుడు  ట్రాన్స్ సైబీరియన్ రైల్వేను దాటిన వెంటనే మా కారు గుంతలోపడింది. రైల్వే యొక్క డబుల్ ట్రాక్ పై కాపలాలో పనిచేస్తున్న మనుషుల పెద్ద సమూహాన్ని గమనించాము. మా కారుని తిరిగి రహదారిపైకి తెస్సుకు రావడానికి మాకు సహాయం చెయ్యమని వారిలో కొందరిని అడగడానికి తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నాము.  దూర ప్రాచ్యం గుండా మా ప్రయాణాలలో ఇలాంటి అనేక సమూహాలను దాటి వెళ్ళాము. చాలా సంవత్సరాలుగా అక్కడ నిర్మిస్తున్న రైల్వేలలో ఈ కార్మికుల గొప్ప ముఠాలు పనిచేస్తున్నాయి.

మేము తిరిగి రైల్వేకి చేరుకున్నప్పుడు, కనుచూపుమేర ఎక్కడా గార్డ్ లేరు, ఏకాంతంగా ఉన్న ఈ దేశంలో ఖైదీలు పారిపోవాలనుకున్నా ఏంటో దూరం పోలేరు. ఈ పనివారందరూ సాధారణ సోవియట్ పని దుస్తులనే ధరించి ఉన్నారు, సగటు కార్మికుడి దుస్తుల కంటే వారి దుస్తులు కొంచెం ఎక్కువగా చిరిగి ఉండడం తప్ప, వారు ఖైదీలని చూపడానికి ఏమీ లేదు. మాకు సహాయం చేస్తారా అని మేము వారిని అడిగాము, వారు వెంటనే అంగీకరించారు.

వేరిని గురించి మరియు వేరే చోట వీరిలాంటి వారిని గురించి మమ్మల్ని ఆశ్చర్యపరిచింది ఏమిటంటే, వారెవ్వరూ మనం పిలుస్తున్నట్లు నేరస్తులలా కనబడలేదు. మనం ఆలోచిస్తున్న కోణంలో వీరిలో చాలామంది నేరస్తులు కాకపోవచ్చు, అధికారులు అమలుజరుపుతున్న వివిధ సంస్కరణ పథకాలలో సహకరించని సామాజిక సమూహాల వారు సభ్యులై ఉండవచ్చు.

ఇతర విప్లవ సమూహాలకు మరియు అసంతృప్తి చెందిన లేదా అవమానానికి గురైన కమ్యూనిస్టులను అలాంటి జైలు శిబిరాలలో ముఠాలలో పెట్టడం చాలా అరుదు అని నాకు చెప్పారు. వారిని ప్రమాదకరమైన వారని భావిస్తే వారిని నిర్బంధ శిబిరాలలో లేదా ప్రత్యేకంగా వేరుగా ఉంచిన జైళ్లకు పరిమితం చేశారు. వారిని చట్టరీత్యా కేవలం పనికిరానివారని పరిగణిస్తే వారికి స్వేచ్ఛా ప్రవాస శిక్ష అని పిలుస్తున్న శిక్ష విధించేవారు.

స్వేచ్ఛా ప్రవాస శిక్ష అన్నది ప్రత్యేకమైన రష్యా శిక్షా విధానం; విప్లవానికి ముందు దానిని అమలు జరిపిన రూపం లోనే ఇప్పుడు కూడా అమలుజరుపుతున్నారు. నేను పనిచేసిన సైబీరియా, కజకస్తాన్, దూరప్రాచ్యం వంటి అన్నిచోట్లా స్వేచ్ఛా ప్రవాస శిక్ష అనుభవిస్తున్న వారిని చూశాను. జారు పాలకుల మాజీ రాజధాని లెనిన్ గ్రాడ్ లో కన్నా ఎక్కువగా మధ్య ఆసియాలోని పట్టణాలలో ఒకప్పటి కులీనులను మరియు ధనికులను చూడవచ్చునని చెప్పగా నేను విన్నాను.

పోల్చి చూసినప్పుడు స్వేచ్ఛా ప్రవాసం అన్నది తేలికపాటి శిక్ష. ఇతర నివాసులనుండి వీరిని వేరుగా గుర్తించడం చాలా అరుదు. కొన్ని పరిమితులకు లోబడి వారి ఇచ్చానుసారం వారు స్వేచ్ఛగా

తిరిగేవారు, వారికి రోజువారీ సాధారణ పని ఉండేది. రష్యన్ వర్ణను ఉపయోగించడానికి వారికి 'మైనస్' గుర్తు ఇచ్చేవారు. చెప్పాలంటే, ఉదాహరణకు కొంతమంది చిన్న రాజకీయ అపరాధులకు "మైనస్ 6" ఇచ్చారు. ఇది చాలా సాధారణ శిక్ష, పాలకులకు నమ్మక ద్రోహం చేస్తున్నారని అనుమానించిన ఎవరికైనా రాజకీయ పోలీసులు ఈ శిక్షను విధించారు. "మైనస్ 6" శిక్షకు గురైన స్త్రీ, పురుషులు ఎవరైనా యూరోపియన్ రష్యాలోని ప్రధాన నగరాలలో కొన్ని సంవత్సరాలపాటు నివాసం ఉండడం కానీ లేదా ఆ నగరాలను సందర్శించడం కానీ చేయలేరు.

ఆసియాటిక్ రష్యాలోని సుదూర గనుల పట్టణాలలో చాలా విశిష్టమైన బహిష్కృత ప్రవాసులను నేను చూశాను. సాధారణంగా వారు 'చిట్టా పద్దులు వ్రాయడం' (బుక్ కీపింగ్) వంటి మామూలు పనులను చేస్తూ ఉండేవారు. బాధ్యతాయుతమైన పనిని పొందడం వారికంత తేలికైన విషయం కాదు. ఒక వేళ వారికి ఆ పనిని అప్పగిస్తామన్నా, ఏదైనా తప్పు జరిగితే తామే బాధ్యతా వహించవలసి యున్నందున, వారిలో చాలా మంది ఆ పనిని తీసుకునేవారు కాదు. ఇతర దేశాల పోలీసుల లాగానే సోవియట్ పోలీసులు కూడా ఏదైనా తప్పు జరిగినప్పుడు సహజంగానే అనుమానితులను నిర్బంధించే వారు, బహిష్కృత ప్రవాసులను అనుమానించడం సులభం. వారిలో నాకు తెలిసిన వారు నేమ్మదస్తులు, నిరపాయకరమైన వారు. ఇంతకూ ముందు వారు అలవాటు పడిన మనుషులు, ప్రాంతాల నుండి వేరు చేయబడినందున వారు సాధారనంగా విచారకరమైన వాతావరణాన్ని అనుభవిస్తూ ఉంటారు.

కానీ సాధారనంగా బహిష్కృత వ్యవస్థ యొక్క ఘోరాలను/ భయాందోళనలను చాలా అతిగా చేసి చెబుతున్నారని నేను నమ్ముతున్నాను. విప్లవానికి ముందు అన్ని లెక్కల ప్రకారం ఇది చాలా భయంకరంగా ఉండేది. బహిష్కృత ప్రవాసులతో సహా నిర్బంధ కార్మికులను కాళ్ళకు ఇనప గొలుసులు వేసే వారు, ఇప్పుడు అటువంటిది ఏమీ లేదు. నాకు తెలిసిన ఏ కేసులోనూ (సందర్భం లోనూ) ప్రస్తుత అధికారులు ఖైదీల కాళ్ళకు ఇనప గొలుసులు, చేతులకు సంకెళ్ళు వేయడం, యూనిఫాం ధరిమ్పజేయడం వంటివి ఏమీ చెయ్యడం లేదు. నేను చదివిన పుస్తకాలను బట్టి విప్లవానికి ముందు కూడా రాజకీయ బహిష్కృత ప్రవాసులకు, ఇప్పుడున్న స్వేచ్చా ప్రవాసాన్ని పోలిన గణనీయమైన స్వేచ్ఛను అనుమతించారు. వారు విధేయత చూపితే జారు ప్రభువుల కాలంలో కూడా తమ జీవన భ్రుతిని ప్రభుత్వం నుండి సంపాదించుకోవడానికి వీలుగా వారిని పనులు చేసుకోవడానికి అనుమతించేవారు. వారు చిన్న రైతులతో సమానంగా సైబీరియా నగరాలు, పట్టణాలు, గ్రామాలలో నివసించారు, మరియు రాకపోకలు చేశారు. నమ్మదగినవిగా అనిపిస్తున్న ఆ రోజుల లోని లెక్కల ప్రకారం వారిలో కొందరు జారు అధికారాలులతో స్నేహ సంబంధాలను కలిగిఉండి అటూ ఇటూ ప్రయాణాలు చేశారు. సోవియట్ అధికారులకూ బహిష్కృత ప్రవాసులకూ మధ్య స్నేహసంబంధాలను నేనెప్పుడూ చూడలేదు.

ఏమైనా, బహిష్కృత ప్రవాసులు వ్రాసిన పుస్తకాలు ఎవరైనా చదివితే, విప్లవానికి ముందూ, తరువాతా కూడా ప్రవాసం అనేది సంబంధిత వ్యక్తులకు భయంకరమైన అగ్నిపరీక్ష అని స్పష్టమౌతుంది. ఇలా ఎందుకు? మంచిది, మొదటగా, అవమానకరంగా, తన కుటుంబం నుంచి, స్నేహితుల నుంచి, పాత సహచరుల నుండి వెళ్ళగొట్టడాన్ని, దేశంలోని ఏవో కొన్ని సుదూర ప్రాంతాలలో సాధారణ పని సమయాలలో అత్యల్ప బత్తెంతో సంవత్సరాలతరబడి జీవించడానికి బలవంతపెట్టడాన్ని ఏ మానవుడూ ఆనందించలేడు. ఈ రోజున రష్యాలో ఉన్న స్వేచ్చా ప్రవాస జీవితానికి నికి ఈ వర్ణన

తగినదే.

అక్కడ మరొక కారణం కూడా ఉన్నట్లు నాకనిపిస్తున్నది. బహిష్కృతులలో చాలామంది నగరాలకు చెందినా వారు; ఆస్తులు స్వాధీనం చేసుకున్న చిన్న రైతులకు ప్రవాస శిక్ష వేసేవారు కాదు, వారిని నిర్బంధ కార్మిక సిబిరాలకు పంపేవారు. వెనుకబడిన సుద్దూర ప్రాంతంలోని జీవితానికి అలవాటు పడని ఈ నగరవాసులు, సహజంగానే అసంతృప్తితో ఉంటారు. ఉదాహరణకు నేను ట్రాట్స్కీ తన ప్రవాసకాల జీవితం గురించిన వర్ణనలో, నగరాలలోని ప్రకాసవంతమైన వెలుగులను, రాజకీయ కుట్రలూ కుతన్త్రాలనూ జరిపే అవకాశాన్ని కోల్పోయినందున అతను చాలా వేదింపులకు గురైనట్లు భావించినప్పటికీ, నాకేమీ అతనిపట్ల సానుభూతి కలగలేదు. నా వరకు నేను, ఆధునిక నగరాలకంటే అతను నివసిస్తున్న ప్రదేశాలలోనే నివసిస్తాను, ఆ కారణంచేత అతనికోసం విచారం వ్యక్తం చేయలేక పోయాను.

"ప్రవాసం" అనే పదం, మరియు దానిలో ఇమిడిఉన్న ఉన్న చిక్కులు, అమెరికన్ల మనస్సులలో భయానక భావాన్ని రేకిసుంది, కానీ సోవియట్ పౌరులు చాలా అరుదుగా ఆవిధంగా భావిస్తారని నేను నమ్ముతున్నాను. ప్రస్తుత ప్రభుత్వంలోనూ, ఇంతకూ మునదటి ప్రభుత్వం లోనూ తమ స్వంత అధికారులు అలా (తలుపులు) కొట్టడానికి వారు అలవాటు పడిపోయారు,అమెరికన్లు హృదయపూర్వకంగా ఆగ్రహించే ఇటువంటి చర్యలను వారు చాలా తేలికగా స్వీకరిస్తారు. నా స్నేహితునికి ఒకనికి ఒక రష్యన్ కుటుంబంతో ఒక అనుభావం ఉంది. ఈ ఉదంతం వారి మానసిక స్థితిపై వెలుగును ప్రసరిస్తుంది. ఈ కుటుంబానికి, కొన్ని సార్లు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడే, షుమారు 19 సంవత్సరాల వయస్సు ఉన్న కుమార్తె ఉన్నది, ఆ కుటుంబానికి స్నేహితురాలిగా నటిస్తున్న ఒక వృద్ధ స్త్రీ ఒక రోజున ఆమె అలా మాట్లాడటం విన్నది, ఈ విషయాన్ని ఆమె పోలీసులకు నివేదించింది. ఇటువంటి కేసులలో వారు సాధారనంగా వ్యవహరించే విధంగానే వారు అర్ధరాత్రి సమయంలో ఆకుతుమ్బం ఉంటున్న అపార్ట్మెర్న్టుకు వచ్చి, ఆ బాలికనూ, ఆమె 15 సంవత్సరాల వయస్సు నుండి నిర్వహిస్తున్న డైరీని తమతో తీసుకు వెళ్ళారు.

ఆ బాలికను రెండు నెలలపాటు రాజకీయ అనుమానితుల కోసం ఏర్పాటు చేసిన మాస్కో జైలులోఉంచారు, ఆ సమయంలో ఆమెతో ఉత్తర ప్రత్యుత్తరాలు చెయ్యడానికి ఆమె కుటుంబాన్ని అనుమతించలేదు. ఆ సమయం ముగిసిన తరువాత ఆమె తల్లిని జైలుకు పిలిచి, ఆమె తన కుమార్తెతో 20 నిమిషాలపాటు మాట్లాడుకోవచ్చునని చెప్పారు. ఆమెలో "ప్రతీఘాత విప్లవ మానసిక స్థితి" ఉన్నదనే నిర్ణయానికి పోలీసులు వచ్చారనీ, అందువలన రెండు సంవత్సరాల బహిష్కరిస్తారని ఆ బాలిక తల్లితో చెప్పింది. న స్నేహితుడు ఆ తల్లితో మాట్లాడుతూ "ఈ వ్యవహారం గురించి మీరు ఏమనుకున్తున్నారని" ప్రశ్నించాడు. దానికి ఆ తల్లి సహృదయపూర్వకంగా ఇలా జవాబిచ్చింది: " ఓహ్, మా అమ్మాయికి రెండేళ్ళ దెస బహిష్కరణ సిక్సే పడినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది; ఆమెను నిర్బంధ శిబిరానికి పంపి ఉండవచ్చు."

వాస్తవానికి, ఇప్పటివరకూ నేను గమనించినంత వరకూ స్వేచ్ఛా బహిష్కృత ప్రవాసులకూ, పూర్తిగా స్వతంత్రంగా ఉన్న పౌరులకూ మధ్య పెద్ద తేడా ఏమీ లేదు. అమెరికా వారి దృష్టికోణంలో,ప్రత్యేకించి పాత జారు పాలకుల పాస్పోర్ట్ వ్యవస్థను 1932లో పునరుద్ధరించిన తరువాత,

పెరోల్ పై ఉన్న ఖైదీల మాదిరిగానే సోవియట్ పౌరులందరినీ చూస్తున్నారు. ప్రతి పౌరుడూ పాస్పోర్ట్ కలిగి ఉండాలి, కరమ మైన వ్యవధిలో పోలీసుల వద్ద నమోదు చేసుకోవాలి; ప్రయాణాలు చేస్తునప్పుడల్లా తమ “పత్రాలను” చూపించాలి. దేశం లోని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళాలంటే ప్రత్యేకమైన అనుమతి తీసుకోవాలి, వారు ఎక్కడకు వెళ్ళినా అక్కడ పోలీసులవద్ద నమోదు చేసుకోవాలి. తమ దేశాన్ని వదలి వెళ్ళడానికి అనుమతి పొందాలంటే వారికి పోలీసులవద్ద ప్రత్యేక పరపతి కావాలి; ప్రతి సంవత్సరం కొన్ని వందల మందికి మాత్రమే అటువంటి అనుమతి ఇస్తారు. Littlepage, John D. In Search of Soviet Gold. New York: Harcourt, Brace, c1938, p. 135-139

ఆచరణాత్మకంగా మాట్లాడితే, స్వేచ్ఛాబహిష్కరణ విదించిన సోవియట్ పౌరునికీ, యూరోపియన్ రష్యా లోని పెద్ద నగరాలలో నివసించడానికి అనుమతి నిరాకరించిన సాధారణ పౌరునికీ మధ్య పెద్ద తేడా లేదు. మొదటివానికి తాను కొన్ని నగరాలను సందర్శించలేనని, వాటిలో నివశించలేనని తెలుసు, అతని కుటుంబం ఈ నగరాల్లో ఒకదానిలో నివసిస్తుంటే అది అతనికి తీవ్రమైన కష్టం కావచ్చు. ఈ వ్యవస్థ కారణంగా భార్యా భర్తలు, తల్లిదండ్రులూ పిల్లలూ సంవత్సరాల తరబడి ఎడబాటును అనుభవిస్తున్నారు. ఏ పౌరుడినైనా రద్దీగా ఉండే నగరాలలో నివసించడానికి అనుమతి నిరాకరించే అధికారాన్ని అధికారులకు కల్పిస్తున్న పాస్పోర్టు వ్యవస్థ అమలు ఉఉన్న చోట కొంత తక్కువ స్థాయిలోనే అయినా అదే నిజం. భార్యనో లేదా భర్తనో నగరంలో ఉంటున్న కుటుంబం లోని ఇతర సభ్యులతో కలవడానికి అక్కడ సర్వదా వసతి లేదు అనే కారణంతో వారు నిరాకరించడం నాకు తెలుసు.

ఏమైనా, కుటుంబ సంబంధాలు తగినంత బలంగా ఉంటే, భార్యో లేదా భర్తో మరొకరిని ప్రవాసంలోకి అనుసరిస్తారు లేదా కోరుకున్న ఎదో ఒక నగరంలో నివసించడానికి ఇద్దరికీ అనుమతి పొందడం అసాధ్యం అయితే రాష్ట్రాలలో ఒకరిని ఒకరు చేరతారు. అతని స్థానాన్ని భర్తీ చెయ్యడం సులభంగా సాధ్యం కానప్పటికీ, కేవలం తనకుటుంబం తనతో ఉండటం కోసమే తనస్థానాన్ని వదిలి వెళితే ఆ సందర్భంలో ఆ అధికారి అధికార స్వామ్యంలో తన స్థానాన్ని కోల్పోయే అవకాశం ఉన్నప్పటికీ, నగరాలను విడిచి వెళ్ళడానికి అధికారులు ఎప్పుడూ అనుమతి నిరాకరించరు. Littlepage, John D. In Search of Soviet Gold. New York: Harcourt, Brace, c1938, p. 141

కనీసం మన దృక్కోణంలో చూసినప్పుడు, అధికారులు కఠినంగా ఉన్నారు. 1934లో లెనిన్ గ్రాడ్ లో అనుమానితులను సాధారణంగా చుట్టుముట్టినప్పుడు అరెస్టయిన మాజీ కులీనుని గురించి నా మిత్రుడు ఒకడు ఈ విధంగా చెప్పాడు: అతనిని (కులీనుని) కొద్ది నెలలపాటు జైలులో ఉంచి ఆ తరువాత అతనికి వ్యతిరేకంగా ఏమీ కనుగొనలేదని చెప్పి అతనిని విడుదల చేశారు. ఈ మధ్యాకాలమంతా ఆమెనుండి ఏ సామాచారమూ లేని అతని భార్యను వెతుక్కుంటూ అతను తన అపార్ట్మెంటుకు వచ్చాడు. అతని అపార్ట్మెంటుకు తాళం వేసి ఉంది, అతని భార్య ఎక్కడా కనపడలేదు. అతను జైలులో ఉన్నప్పుడు ఎవరో ఒకతను తాళాలు బ్రద్దలుకొట్టి అపార్ట్ మెంటులో చొరబడి అతని వ్యక్తిగత ఆస్తులను చాలావరకు ఎత్తుకు పోయాడు. అదేమీ అతన్ని అంతగా ఇబ్బంది పెట్టలేదు కానీ అతనికి భార్య అంటే చాలా ఇష్టం, ఆమెను వెతుక్కుంటూ అతని కాలమంతా వెచ్చించాడు. లెనిన్ గ్రాడ్ లో అతనికి ఏ ఆధారమూ దొరకలేదు, చివరకు ఆటను మాస్కో వచ్చాడు, ఆమెను మధ్య ఆసియాకు ప్రవాసానికి పంపారని అక్కడ అతనికి తెలిసింది. వీలైనంత త్వరగా ఆమెను చేరుకుంటున్నానని

ఆమెకు వెంటనే టెలిగ్రాం పంపి, అతని ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకోవడం ప్రారంభించాడు.

ఈయన ఏమి చేయ్యాలనుకున్తున్నాడో ఒక సోవియట్ అధికారి ఎదో ఒక విధంగా తెలుసుకొని, ఇతనిని తన కార్యాలయానికి పిలిపించుకొన్నాడు. "మీరు పరిస్థితిని తప్పుగా అర్థం చేసుకున్నట్లున్నారు" అని ఆ అధికారి ఆయనకు చెప్పాడు. "పోలీసులు మీపై ఉన్న అనుమానాలన్నిటినీ తొలగించారు, మీకు ఇంకా ఏ సమస్యలూ ఉండవు. లెనిన్ గ్రాడ్ లోనో లేదా మాస్కో లోనో మీకోసం మంచి ఉద్యోగం ఎదురు చూస్తున్నది. గతంలో మీరు మాకోసం బాగా పనిచేశారు, మీరు ముందుకు సాగేతట్లు మేము చూస్తాము. ఈ పరిస్థితులలో మీరు మధ్య ఆసియాకు వెళ్ళనవసరంలేదు అని చెప్పాడు."

"కానీ నా భార్య అక్కడ ఉంది", "ఆమెను బహిష్కరించారు, అనేక సంవత్సరాలపాటు యూరోపియన్ రష్యాకు తిరిగిరావడానికి ఆమెకు అనుమతిరాదు, ఆమె ఆరిగ్యం సరిగా లేదు, నేను ఆమెను గురించి ఆందోళన చెందుతున్నాను. ఆమెను చూసుకోవడానికి ఆమెకు ఎవరో ఒకరు కావాలి, నేను ఆమెదగ్గరకు వెళ్ళాలి" అని లెనిన్ గ్రాడ్ నివాసి జవాబిచ్చాడు. Littlepage, John D. In Search of Soviet Gold. New York: Harcourt, Brace, c1938, p. 142

సోవియట్ అధికారి తల (దించుకున్నాడు) ఊగించాడు(అనంగీకారంగా). " నా అభిప్రాయంలో, నీవు తెలివితక్కువ పని చేస్తున్నావు మిత్రమా", "నీ భార్యకు బహిష్కృతురాలి ముద్ర వేశారు, నీ పైనేమో ఏ నేరమూ లేదు. ఇప్పుడు నీవు నీ భార్యను తిరిగిచేరితే అధికారులలో నీపై ఉన్న సదభిప్రాయాన్ని కోల్పోతావు. నీవు ఆమెను అంటిపెట్టుకుని ఉన్నంత వరకూ నీవు ముందకు పోలేవు.నీవు గతంతో ఒక్క సారిగా తెగతెంపులు చేసుకోవడం మంచిది" అని అతనన్నాడు.

లెనిన్ గ్రాడ్ వ్యక్తి మెల్లగా జవాబిచ్చాడు: "నాకు నా ఉద్యోగ భద్రతా, ఉన్నతాధికారుల నుండి సానుకూల అభ్ప్రాయం పొందడం కన్నా నాకు నా భార్య ముఖ్యం."

ఆ అధికారి తన అనిష్టాన్ని తెలియజేయడానికి బుజాలు ఎగురవేశాడు. "అటువంటప్పుడు నేవు మేము నమ్మిన వ్యక్తివి కావు", "నీవు మధ్య ఆసియాకు కోరుకున్న విధంగా వెళ్లు", అని అతనును చెప్పాడు. Littlepage, John D. In Search of Soviet Gold. New York: Harcourt, Brace, c1938, p. 143

గులగ్ లలో ఉన్న ఖైదీలను హింసించడం యెజోవ్ నేతృత్వంలో జరిగింది; 1938 చివరలో NKVDబాధ్యతలను చేపట్టినప్పటి నుండీ అటువంటి నివేదికలు రావడం ఆగిపోయింది.

విస్తృతమైన, విభిన్న కోణాలతో, నియమాలతో వివిధ రకాల శిబిరాల, బహిష్కృతుల ప్రాంతాల ఉనికి గులగ్ విధానం అమలు ఉద్దేశం అమాయక ప్రజలను బంధించి ఉంచడం, నాశనం చెయ్యడం కాదని నిరూపిస్తున్నది. ఖైదీలను వారు దోషులుగా నిర్ధారించడానికి కారణమైన వారు చేసిన నేరాల స్వభావం, తీవ్రతలకు అనుగుణంగా చూసేవారు. పరిపాలనా కారణాల వలన బహిష్కృరానా శిక్షలను అనుభవిస్తున్న వారిని తరచుగా స్వతంత్ర కార్మికులుగా నియమిస్తున్నామని NKVD కల్నల్ అయిన అల్మజోవ్ నివేదించాడు. వారి ఉత్పాదకత సాధారణ ఖైదీలకన్నా ఎక్కువగా ఉన్నందున, గులగ్ ఖైదీలపై వారి నివాసానికి, త్నిడికి, కాపలాకు ఏర్పాట్లు గులగా పాలనా వ్యవస్థ చేయవలసిన అవసరం లేదు.

మరియు 1937లో అరెస్టు అయిన సగటు వ్యక్తిని, NKVD ఏర్పాటు చేసిన అటువంటి సదుపాయాలలో భాగంగా నిర్మించిన సముదాయం అయిన  ఖజకస్తాన్ లోని ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రానికి పంపేవారు. "చివరకు స్వేచ్ఛ వస్తుందనే ఆసతో మేమంతా చాలా కష్టపడి పనిచేశాం" అని ఆటను జ్ఞాపకం చేసుకున్నాడు. అతనున్న ప్రదేశంలో  ఆకలి చావులున్నట్లు అతను నివేదించలేదు.  అదే సంవత్సరంలో అరెస్టు అయిన ఒక రష్యా యువకుడిని ఆరచ్ ఏంజెల్ లోని కర్మాగారానికి పంపారు. అతనిని నిఘాలో ఉంచకుండా కలపపనిలో విద్యుత్ రంపాన్ని ఎలా వినియోగించాలో నేర్పారు. "నేను ఈ యంత్రంపై పని నేర్చుకున్నాను, కష్టపడి పని చేశాను" అని ఆ తరువాత అతను చెప్పాడు. ఇతను రాజకీయ ఖైదీ కాదు; ఆ వర్గానికి చెందిన వారు అడవులలో కాపలా మధ్య పని చేశేవారు, వారిలో అధిక మరణాల రేటు ఉండేది. ఆర్థిక లాభానికి ఉపయోగించడానికి కాక, రాజకీయ ఖైదీలకు సాధారణంగా చెత్తపని ఇచ్చేవారు లేదా గులగ్ లోని తక్కువ ఉత్పాదకత ఉన్న ప్రాంతాలలో పడవేసేవారు. ఈ రెండు వర్గాల ఖైదీలను చూసే విధానం లోని వ్యత్యాసాన్ని విక్టర్ హెర్మన్ యొక్క జ్ఞాపకాలలో కూడా వివరించాడు. ఉత్తర రష్యా లోని విటకాకు దగ్గరగా ఉన్న రెండు శిబిరాలు 'బురేపోలోం' మరియు 'నుక్షా 2' లలోని వ్యత్యాసాన్ని అతను వివరించాడు. 'బురేపోలోం'లో కేంద్ర కాంపౌండులో ఉన్న 3000 ఖైదీలలో అందరూ రాజకీయేతర ఖైదీలే. అందులో వారు స్వేచ్ఛగా తిరగవచ్చు, తక్కువ కాపలా ఉండేది, దుప్పట్లు, దిండ్లు ఉన్న తాళాలు వేయని (బ్యారక్ లతో) ఇళ్ళతో ఉండేది, పాశ్చాత్య సినిమాలు చూశేవారు. కాని, తెవ్రమైన నేరాలు చేసిన వారిని, రాజకీయ ఖైదీలను ఉంచిన 'నుక్షా2' ని మరతుపాకులతో కాపలా కాసే గార్డులతో, తాళాలు వేసిన ఇళ్ళతో(బ్యారక్ లతో), ఎటువంటి సమాచార బట్వాడాకు అనుమతి లేకుండా ఉండేది....

1933 లో అరెస్టు చేసిన తరువాత ఉస్బిర్లాగ్ సమీపంలో నివసించిన రష్యా వ్యక్తి చేసినట్లే, దశాబ్దం ప్రారంభంలో (1930లు), ఖైదేలూ, బహిష్కృతులూ తరచుగా తమ నైపుణ్యానికి తగినట్లు పనిచేసేవారు. పని నిబంధనలను ఆదిగమించి  పని చెయ్యడం ద్వారా ఆ సమయంలో ఖైదీలు తమ శిక్షలను తగ్గించుకోగలిగేవారు. "శిబిరం వెలుపల పంపకం అనుమతిన్చాబడని"దిగా గ్రిoచబడిన  'వైట్ సీ కంబైన్' కు చెందిన వార్తాపత్రిక పెరెకోవ్కాబాగా పని చేసి నందుకు 1936 ప్రారంభంలో త్వరగా విడుదలైన 10 మంది జాబితాను ప్రచురించింది. కష్టపడి పనిచేస్తే  ఇక్కడ బలమైన ప్రోత్సకాలు ఉన్నాయి.

ఈ సమయంలో ఇతర ఉత్పాదక ఎంపికలు ఖైదీలకొరకు తెరిచి ఉన్నాయి. దాగ్గరలో ఉన్న ఒక ప్రభుత్వ వ్యవసాయ  క్షేత్రంలో ఖైదీల కోసం పశువుల పెంపకంలో ఒక కోర్సును నడిపారని, ఈ కోర్సు చేసిన వారికి పని దినాన్ను 4 గంటలకు తగ్గించారని అదే పత్రిక 1935 ప్రారంభంలో వ్రాసింది. అదే సంవత్సరంలో ఆ శిబిరా సముదాయంలోని వ్రిత్తి కళాకారుల నాటక బృందం 1,15,000 మంది ప్రేక్షకులకు 230 నాతకాలూ మరియు కచేరీలు ఇచ్చింది.

1937 వరకు ఎప్పుడూ రాజకీయాలు చెయ్యని, స్వేచ్చా పురుషులను, ఖైదీలను సాయుధ గార్డులుగా ఉపయోగిచారు. ఖైదీల నుండి ప్రభుత్వానికి డబ్బులు వసూలు చెయ్యడం విడ్డూరంగానూ, క్రూరంగాను ఉన్నప్పటికీ, అప్పటివరకు క్యాంప్ పత్రికలూ, బాండ్ డ్రైవ్ లు ఉన్నాయి.వారిని కొంతమేరకు సమాజంలో భాగస్వాములుగా పరిగణిస్తున్నారనే దానికి ఇది ఒక సూచన. Thurston, Robert. Life and Terror in Stalin's Russia, 1934-1941. New Haven: Yale University Press, c1996, p.

102-104

అది [బాల్టిక్ వైట్ సీ కెనాల్] అది పూర్తిఅవ్వ వలసిన విధంగానే 1933 మే నెలలో పూర్తయ్యింది. కిరోవ్, యగోడా, వోరోశిలోవ్, మరి ఇతరులతో కలిసి స్టాలిన్ స్వయంగా ఆ కాలువను సందర్శించాడు, కొద్దిపాటి పడవ ప్రయాణం(యాత్ర) చేశాడు. సోవియట్ శిక్షా విధానం మానవత్వం మరియు పునరావాసం లక్ష్యంగా జన్మించిందని, ఈ కాలువ నిర్మాణం పారికార్మిక విజయమే కాక, సోవియట్ శిక్షా విధానం యొక్క నైతిక విజయమని విస్తృతమైన ప్రజాభిప్రాయాన్ని నిర్మించడానికి ఇది తగిన సందర్భం. చాలా మంది ఖైదీలు రక్షించబడి, ఉన్నత పౌరులుగా మారినందుకు తమ ఆనందాన్ని వ్యక్తీకరించారు. గోర్కీతో సహా ఒక రచయితల సమూహాన్ని కాలువ వద్దకు పంపారు, హాస్యాస్పదమైన పుస్తకం ఉద్భవించింది, గోర్కీని నిజాయితీతో లోపలకు తీసుకున్నట్లున్నది. [కాంక్వెస్ట్ ఈ హాస్యాస్పదమైన పుస్తకం కలిగి ఉన్నాడు] Conquest, Robert. Stalin: Breaker of Nations. New York, New York: Viking, 1991, p. 186

(బహిష్కరణకు గురైన) బహిష్కృత కార్మికులకు పౌరాహక్కులను 1934, మే నెలలోనూ, 1935 జనవరిలో ఓటు హక్కునూ పునరుద్ధరించారు. Siegelbaum and Sokolov. Stalinism as a Way of Life. New Haven, Conn.: Yale University Press, c2000, p. 97.

కానీ ప్రతి ఖైదీ యొక్క వాస్తవ జీవితానికి జైలు పరిపాలనా విభాగం ఖచ్చితంగా బాధ్యతా వహించింది. "ఒకే జైలు గదిలో విచారణ ప్రభావంలో తీవ్రమైన బాధకు గురౌతున్న, ఎవ్వరూ పట్టించుకొనే ఖైదీలు ఒక పక్క పది ఉండడాన్నీ, మరొక పక్క జలుబు, దగ్గు, తలనొప్పి వంటి వాటి నివారణకు, చికిత్సకు అవసరమైన ప్రతి ఔషదాన్నీ క్రమంతప్పకుండా పంపిణీ చెయ్యడం వంటి పరస్పర విరుద్ధమైన చర్యలను ఇది ఎంతో దూరం తీసుకు వెళ్ళింది." ఆత్మహత్యకు వ్యతిరేకంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. Conquest, Robert. The Great Terror. New York: Oxford University Press, 1990, p. 265

పాలట్కా గ్రామంలో [పసిఫిక్ తీరం లోని మడగాన్ కి ఉత్తరంగా] ఆటను యుక్త వయస్సులో ఉన్నపుడు ఒక శిబిరంలో పనిచేసిన, ప్రస్తుతం స్థానిక రైకోం పార్టీ కమిటీలో పనిచేస్తున్న.... బోరిస్ సులింతో నేను మాట్లాడాను.

స్టాలిన్ పాలనలో, మగదాన్ నుండి 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓంసచ్కాన్ శిబిరంలో పనిచేశాడు. "నాకప్పుడు 18 సంవత్సరాల వయస్సు, నాకప్పుడు మగదాన్ ఏంటో ఆహ్లాదకరమైన ప్రాంతం అనిపించింది. నాకు నెలకు 800 రూబుళ్ళ జీతం, మరో 3000 సంస్థాపన గ్రాంటు (ఇన్స్టాలేషన్ గ్రాంట్) వచ్చేది, అది నాలాటి పిల్లవాడి చాలా పెద్దమొత్తం. అందులో కొంత నేను మా అమ్మకు ఇచ్చేవాడిని. వారు నాకు యువజనసంఘంలో (కామ్సోమాల్) సభ్యత్వం కూడా యిచ్చారు. అక్కడ ఒక గని మరియు ఖనిజ శుద్ధి కర్మాగారం ఉండేది, అది టిన్ కోసం తవ్వకాలకు మనుషులను పంపేది. ఆ మనుషులతో సంబంధాన్ని నెరపే రేడియో స్టేషణ్ లో నేను పనిచేసేవాడిని.

"శిబిరంలోని వారు మంచి వారైతే, సత్ప్రవర్తన కలిగి ఉంటే స్వేచ్ఛా కార్మికులకు ఉన్న హక్కులే వారికి కూడా ఉండేవి. వారిని నమ్మేవారు, వారు సినిమాలు చూడడానికి కూడా వెళ్ళేవారు. వారు శిబిరాలలో ఉన్నందున, వారి వివరాల జోలికి నేనెప్పుడూ వెళ్ళలేదు. వారు నేరం చేసినందున అక్కడ

ఉన్నారని మేమంతా అనుకునే వారం.  Remnick, David. Lenin's Tomb. New York: Random House, c1993, p. 425

1947 నుండి 1950ల మధ్య వరకు అనేక మంది వ్యక్తులకు వారి వామపక్ష రాజకీయ అనుబంధం, నమ్మకాల కారణంగా అమెరికాను వదిలి వెళ్ళడానికి అనుమతించలేదు, కొన్ని సోషలిస్టు దేశాలకు వెళ్ళడానికి పూర్తి నిషేడం ఉండేది. ఎవరి విదేశీ కార్యకలాపాలు అమెరికా ఉత్తమ ప్రయోజనాలకు అనుగుణంగా లేవో వారికి  దేశం నుండి బయటకు వెళ్లడాన్ని తిరస్కరించే అమెరికా విదేశాంగ శాఖ (US స్టేట్ డిపార్ట్మెంట్) విధానాన్ని కమ్యూనిస్టు పార్టీ సభ్యులకు పాస్పోర్టు ఇవ్వడాన్ని నిషేదించిన, 1950 నాటి మెకార్న్ అంతరంగిక భద్రతా చట్టంలో చేర్చారు. ఒక వ్యక్తికీ పాస్ పోర్ట్ ను నిరాకరించే విచాక్షణాదికారాన్ని  1954 నాటి అంతరంగిక భద్రతా చట్టం స్టేట్ సెక్రెటరీకి కట్టబెట్టింది. ఈ సమయంలో చెల్లుబాటు అయ్యే పాస్ పోర్ట్ లేకుండా అమెరికాను వదిలి వెళ్ళినవారు (మెక్సికో, కేందాలకు వెళ్ళినవారు కూడా) తిరిగి అమెరికా వచ్చినప్పుడు నేరానికి గాను వారికీ జరిమానాలు / శిక్షలు  విధించేవారు. 1950ల చివరలో ప్రచ్ఛన్నయుద్ధం తీవ్రత తగ్గడంతో స్టేట్ సెక్రెటరీ విచక్షణాధికారాలు చచ్చిపోయాయి/ ముగిశాయి. ఏమైనా రాజకీయ కారణాల వలన కొన్ని దేశాలకు(ఉదాహరణకు, క్యూబా, చైనా, వియత్నాం, అల్బేనియాలకు) 1970ల మధ్యకాలమంతటిలోనూ, 1980లో ఇరాన్ పైనా, ప్రయాణాలపై ఆంక్షలు కొనసాగాయి, నేరస్త చర్యల వలన ముప్పు పేరున బలోపేతం చెయ్యబడినాయి. 1981లో రీగన్ పాలన మరొక మారు కొన్ని దేశాలకు ప్రయానాలపై ఆంక్షలను తిరిగి విధించింది. ఉదాహరణకు  క్యూబా, వియత్నాం లకు. Szymanski, Albert. Human Rights in the Soviet Union. London: Zed Books, 1984, p. 21

... వాస్తవానికి అన్ని దేశాలూ దాదాపు చరిత్ర అంతటా, తమ దేశాన్ని వదలి వెళ్ళాలనుకున్న తమ పౌరులందరి మార్గం లోనూ  తీవ్రమైన ఇబ్బందులు కలిగించారు. Szymanski, Albert. Human Rights in the Soviet Union. London: Zed Books, 1984, p. 23

వీట క్రాఫ్ట్ చెప్పినదాని ప్రకారం, " 1920ల నుండీ నిర్బందించకుండానే నిర్బంధ శ్రమకు గురైన వర్గం ఉంది. 1930ల మధ్య నాటికి నిర్బంధ శ్రమ శిక్షకు గురైనవారిలో దాదాపు సగం మంది సాధారణంగా తాము పనో చేసే స్థలాలలోనే ఈ శిక్షలను అనుభవించారు. ఈ శిక్షలు సాధారణంగా ఆరు నెలలు, కొన్ని సందర్భాలలో ఒక సంవత్సరం కాలం ఉండేవి. సాధారణ వేతనంలో 25 శాతం కోత విధించే వారు."    Szymanski, Albert. Human Rights in the Soviet Union. London: Zed Books, 1984, p. 246

విప్లవానికి ముందు ఉన్న రష్యా జైళ్ళ వ్యవస్థ బహుశా యూరపులోనే అత్యంత వెనుకబడినది. ఇప్పుడు రష్యా ప్రపంచం లోనే అత్యంత అభివృద్ధి చెందినా శిక్షాస్మృతిని కలిగి ఉంది...

ఎవరైనా USSR లోని జైళ్ళ వ్యవస్థను అర్ధం చేసుకోవాలంటే అందులో అంతర్లీనంగా ఉన్న మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అర్ధం చేసుకోవాలి. ప్రస్తుతమున్న అన్ని సాంస్కృతిక పునాదులతో పాటు పాత శిక్షాస్మృతి సూత్రాలనుకూడా విప్లవానంతరం తుప్పుకింద తీసివేసారు. మార్క్స్, ఎంగెల్స్ మరియు వారి ఆధునిక బాష్యకారుడు లెనిన్ ల ప్రకారం నేరం అనేది పెట్టుబడిదారీ ఆర్ధిక వ్యవస్థ సృష్టి / ఉత్పత్తి . ఆర్ధిక వ్యవస్తను మారిస్తే అన్ని నేరాల నెరవూ ఎండిపోతుంది. ఏమైనప్పటికీ, విప్లవం పెట్టుబడిదారీ

సమాజం నుండి కమ్యూనిస్టు సమాజానికి మార్పును ఒకే మారు సాధించలేకపోతున్నందున, రష్యా ఇప్పుడు ప్రయాణిస్తున్న పరివర్తనా దశ కారణంగా సంఘ-విద్రోహ శక్తుల కార్యకలాపాల రూపాలు ఇంకా మిగిలి ఉన్నాయి. Davis, Jerome. The New Russia. New York: The John Day company, c1933, p. 219

రష్యా శిక్షా స్మృతి మానవతావాద భావోద్రేకాలపై ఆధారపడినది కాదు. దాని ఇతర (నియమాల) చట్టాల లాగానే ఇది కూడా జామెట్రీ యొక్కసిద్ధాంతాలను అంగీకరించే గణిత శాస్త్రవేత్త మాదిరిగానే కొన్ని పరిమితులకు లోబడి పనిచేసే లోతైన తర్కంపై ఆధారపడిన కొన్ని సూత్రాలపై పనిచెయ్యడం స్వయంగా స్పష్టంగా కనపడుతుంది. ఈ సూత్రాలే మౌలిక మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతాలు. వీటి నుండే ప్రధమికమైన శిక్షాస్మృతి సూత్రాలు అభివృద్ధి చెందాయి. ఈ సూత్రాలను ఈ క్రిందివిధంగా సమీక్షించవచ్చు.

1. తప్పులన్నీ పెట్టుబడిదారీ సమాజంలో వందల సంవత్సరాలుగా సుదీర్ఘంగా పాతుకుపోయిన సంస్కృతీ వలననే.
2. కొందరు వ్యక్తులు నూతన సమాజ నియమాలకు అనుగుణంగా తమ అలవాట్లను మార్చుకోలేరు.
3. ఇతరులు సులభంగా కొత్త అలవాట్ల నమూనాలను ఏర్పరసుకోగలరు, తద్వారా తమను తాము నూతన విషయాలకు అనుగుణంగా మార్చుకోగలరు,
4. "శిక్ష" యొక్క ఉద్దేశ్యం సమాజాన్ని రక్షించడం.
5. ఆధునిక బోధనా మరియు వైద్య శాస్త్రానికి తెలిసిన అన్ని పద్ధతులనూ ఉపయోగించి సమాజం "తప్పుచేసేవారి" వైఖరిని మార్చే ప్రయత్నం చెయ్యాలి.
6. సమాజాన్ని రక్షించడానికి "సంస్కరించడం" సాధ్యం కానివారిని సమాజం నుండి తొలగించాలి.

ఇక్కడ మనోభావాలు లేవు; లోతైన తర్కం మాత్రమే ఉంది. తొలగించవలసిన వారి ఎంపికలో జరిగిన తప్పులకు కన్నీళ్లు కార్చేది లేదు; సమాజ రక్షణ కోసం కొన్ని ప్రమాదాలను భరించక తప్పదు. ఏమైనా, తప్పు చేసిన వారిని సరిదిద్దడానికి ప్రతి ప్రయత్నమూ చెయ్యాలి...

పెట్టుబడిదారీ సమాజాన్ని ఒక్కమారుగా కమ్యునిస్టు సమాజంగా మార్చడం సాధ్యం కాదని సోవియట్ నాయకులు గుర్తించారు. సోషలిజం మద్యంతర దశ...

ఈ సమ్యమన కాలంలో ఈ వ్యక్తుల జీవితాన్నిమరింత సన్నిహితంగా సక్రమ మార్గంలో పెడటానికి, సాధ్యమైతే వారిని సమాజంలోని మంచి సభ్యులుగా మార్చడానికి సమాజానికి అవకాశం ఉంది. వారికి పారికార్మిక శిక్షణ ఇవ్వడం మొదటి కర్తవ్యం. అందు చేత జైళ్ళు గొప్ప పారికార్మిక శిక్షణా కేంద్రాలు. సోషలిజానికి పరిణామ దశలో వ్యక్తుల ఆర్థిక ప్రేరణను సజీవంగా ఉంచాలని గుర్తించిన సోవియట్ అధికారులు స్వేచ్ఛా కార్మికునికీ, ఖైదీకీ ఆచరాణాత్మకంగా ఒకే వేతనాన్ని తప్పనిసరిగా చెల్లించే ఏర్పాటు చేశారు, అతని నిర్వహణ ఖర్చును పరిగణనలోకి తీసుకున్నారు...

ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే జైళ్ళలోని శ్రామికుల శ్రమా, స్వేచ్ఛా కార్మికుల శ్రమా అనివార్యమైన సంఘర్షణలో ఉన్నాయనే సిద్ధాంతంపై ఆధారపడి జైళ్లను నిర్వహించడానికి బదులు, జైళ్ళలోని శ్రామికుల శ్రమ, స్వేచ్ఛా కార్మికుల శ్రమ మధ్య సన్నిహిత సంబంధాన్ని రష్యాలో ఏర్పరచారు. కార్మికులందరి సంఘీభావాన్ని ఖైదీలు గుర్తిన్చే్జతట్లు చెయ్యాలి. ఖైదీ బహిష్కృతుడు కాదు, ఆటను దేశం యొక్క శ్రమ శక్తిలో ఒక భాగం. అతను కార్మికసంఘంలో సభ్యుడైతే జైలుకు పంపిన తరువాత ఆటను ఆ సంబంధాన్ని కోల్పోడు. వాస్తవానికి తన శ్రమ మరియు ప్రవర్తన ద్వారా అతను స్వేచ్ఛా కార్మికుల గొప్ప సంఘంలో తానూ ఒకడినని నిరూపించుకున్న ఖైదీని అతని జైలు జీవిత చివరిదశలో జైలు నుండి కర్మాగారంలో పనిచెయ్యడానికి పంపవచ్చు...

నిర్బంధం ప్రయోజనం యొక్క వారి సిద్ధాంతానికి అనుగుణంగా సోవియట్ అధికారులు జీవిత ఖైదును ఎత్తివేశారు; బాగా పొడుగైన జైలు శిక్ష 10 సంవత్సరాలు. ఆ సమయంలో ఒక మనిషిని మార్చలేకపోతే అతనిని ఎప్పటికీ మార్చలేము...

పైన సూచించిన విధంగా, మరణ శిక్ష ముష్కరులకోసం కేటాయించారు....

అపరాధిని సరిదిద్దడానికి, అతనిని తిరిగి సమాజంలోకి గౌరవప్రదంగా తీసుకు రావడానికి వ్యవస్థ రూపొందించినట్లు స్పష్టమౌతుంది. అనుబంధ శ్రమ, సామాజిక వత్తిడి, వృత్తివిధ్య గరపడం, సోవియట్ (సిద్ధాంత) సైద్ధాంతిక విద్య, కొన్నిమొండి కేసులలో క్రమశిక్షణా చర్యలు, ఇందుకు అనుసరించిన పద్ధతులు. ఈ సంస్థలన్నిటిలోనూ క్రూరత్వం, సంకెళ్ళు వేయడం, ఆహారం ఇవ్వకుండా ఉండడం, ఏకాంత శిక్ష మరియు తెరలను ఉపయోగించి సందర్శకులతో సంభాషణలు జరపడం వంటి అవమానకరమైన పద్ధతులను అమలు జరపరాదని శిక్షాస్మృతిలో ఉంది. ఖైదీల వైఖరి మరియు ప్రవర్తనలో మెరుగుదలను అధికారులు గమనించినప్పుడు ఖైదీలను ఒక సంస్థ నుండి మరొక సంస్థకు బదిలీ చేసేవారు. మంచి పురోగతిని సాధించిన వారికి రెండు రోజుల శ్రమను మూడు రోజుల శిక్షతో సమంగా గణించేవారు. జైళ్ళలో కార్మికుల పరిస్థితులు, స్వేచ్ఛా కార్మికుల పరిస్థితులూ ఒకే నిబంధన ద్వారా నియంత్రించబడతాయి. ఈ సంస్థలలో శ్రమ చేసే శిక్షకు గురైన వారికి మొట్టమొదటి 5 1/2 నెలలు గడిచిన తరువాత సంవత్సరానికి రెండు వారాల శలవుకు అర్హులు. వారు కార్మికవర్గానికి చెందిన వారైతే ఈ రెండు వారాల శలవును శిక్షా కాలం నుండి తగ్గిస్తారు. ఖైదీలకు చెల్లించే వేతనం స్వేచ్ఛా కార్మికుల వేతనం తో సమానం, దానినుండి ఖైదీలకు అయ్యే ఖర్చు పోను మిగిలినవి చెల్లించేవారు. నిర్బంధ శ్రమ శిక్ష పడిన వారికి వేతనంలో 25% తక్కువ అందేది. ఖైదీ పైతరగతి లోకి అభివృద్ధి చెందుతున్నప్పుడు తన వేతనంలో ఎక్కువ భాగాన్ని ఖర్చు చెయ్యవచ్చు. సంస్థలు స్వయంపోశాకంగా ఉండాలి అందువలన జాగ్రత్తగా దాని నిర్వహణ చెయ్యడం అవసరం....

జైళ్ళలో విధ్యగరిపే విధానం ఒక ప్రత్యేక లక్షణం. తరగతి పని, విద్యా లక్ష్యంతో వినోదం, గోడ పత్రికలూ, ప్రచ్రించిన వార్తా పత్రికలూ, క్లబ్బులు, నాటక ప్రదర్శనలు, ఆటలు, సంగీత కచేరీలు, మరియు అత్యంత అధునాతన తరగతులలో స్వయం పాలన అక్కడ ఉన్నాయి. ఖైదీలను సాన్వికీకరించడానికి ("సోవియతీకరించడానికి") ప్రతి విధమైన, ప్రోత్సాహకాన్నీ, వత్తిడిని తీసుకువచ్చేవారు. నేను సందర్శించిన పాత జారు ప్రభువుల నాటి భవనాల నుండి అత్యాధునిక వ్యవసాయక పరిశ్రమల గృహ సముదాయాల వరకు (కాలనీలు) ప్రతి సంస్థలోనూ ఈ కార్యకలాపాలను ఎంతో ఉత్సాహంతోనూ,

శ్రద్ధతోనూ కొనసాగించడాన్ని చూశాను.బహుశా నేను చూసినవాటి అన్నిటిలోనూ అత్యంత ఆసక్తిని కలిగించింది బోల్షేవో అని పిలుస్తున్న మాస్కో వెలుపల ఉన్న GPU పరికార్మిక గృహ సముదాయం. నిరాశ్రయులైన పిల్లల కోసం GPU దీనిని స్థాపించింది. నేనింతవరకు చూసిన, యువ నేరస్తులైన బాల, బాలికలు ఇరువురికీ ఉన్న  చాలా ప్రగతిశీల దిద్దుబాటు సంస్థలలో ఒకటిగా  ఇది మారింది. 2,000 మంది ఖైదీలతో, చుట్టూ గోడలు లేకుండా, చాలా తక్కువ మంది కాపలాదారులతో, ఇది ఒక గొప్ప పారికార్మిక గ్రామంగా కనిపిస్తున్నది.... క్రమశిక్షణా చర్యలు క్రింది తరగతికి పంపడం, ప్రత్యేక హక్కులు కోల్పోవడానికి, వ్యక్తిగత నిధుల వినియోగానికి పరిమితులు విధించడం, 14 రోజులపాటు వంటరిగా ఉంచడం, మరియు కఠినమైన చర్యలు తీసుకునే ఏకాంత ప్రదేశాలకు పంపడానికే పరిమితం. ఏమైనా రష్యాలోని ఏకాంతవాస ఖైదు శిక్ష  మనం ఊహించే కోణంలో ఉండదు. శిక్షాస్మృతి లోని 49వ ఖండిక (పేరాగ్రాఫ్) దీనిని నిషేదించింది. బహిరంగ పనిన్నుంది మరియు శలవులు పోనడడం నుండి తొలగించడం, బాహ్య ప్రపంచం నుండి కఠినంగా వేరు చెయ్యడం ఇందులో ఉంటుంది. Davis, Jerome. The New Russia. New York: The John Day company, c1933, p. 221-229

ఏమైనప్పటికీ, ఈ రచయిత జైళ్ళను, ప్రత్యేకించి, వ్యవసాయక, పారికార్మిక గృహ సముదాయాలను సందర్శించినప్పుడు, చాలా ఉన్నత విద్యా తరగతుల చిత్రాలను చూపారు, రష్యా ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలోనూ, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలోనూ మరియు రష్యా పారికార్మిక సంస్థలలోనూ చాలా మంది వ్యవసాయశాస్త్ర నిపుణులుగానూ, సాంకేతిక శాస్త్ర నిపుణులుగానూ అయిన విషయాన్ని తెలిపారు...

నేరస్తులతో వ్యవహరించడంలో రష్యన్ అనుభవంపై రచయిత యొక్క తీర్పు సారాంశమే  ఈ దిగువ మదింపు.  స్థలాభావం అతని అభిప్రాయాన్ని సమర్ధించడానికి అనుమతించలేదు. ఈ వ్యవస్థ యొక్క ఫలితాలు ఏమిటి అని తెలుసుకోగలిగిన రశ్యాలొఇ ఉన్న వారి నుండి తానూ తెలుసుకున్న దాని మరియు ప్రపంచంలోని పెద్దభాగంలో ఉన్న జైళ్ళపై అతని సుదీర్ఘమైన మరియు విస్తృతమైన పరిశీలనా ఆధారంగా మాత్రమె తానిది చెబుతున్నానని ఆటను చెప్పగలిగాడు....

వారు దిద్దుబాటుకు తగినవారని తమ ప్రవర్తన చూపిన ప్రతివారిలోనూ సామాజిక ఒంటరితనం భావన పెరగకుండా ఉండడానికి ప్రతి ప్రయత్నమూ చేశారు, వీలైన ప్రతి మార్గంలోనూ ఆదిపత్యసమూహంతో సంఘీభావాన్ని పెంపొందించడానికి కృషి చేశారు....

తాము ముష్కరులమని, మారమని నిరూపించుకున్నవారికి మిగిలిది ఒకే ముగింపు – తొలగింపు. ఆ ముగింపుకు చేరుకునే ముందు వారిని సరిదిద్దడానికి చెయ్యవలసిన ప్రతి ప్రయత్నమూ చేస్తారు. సోవియట్ దృక్కోణంలో కులక్క, మరి ఇతర "ప్రజా కన్తకుల" నివాస సముదాయాలను అర్చంగెల్  మరియు సబీరియాలలో ఏర్పాటు చెయ్యడంలోని ఉద్దేశం అదే....

ఖైదీల దిద్దుబాటులో ఆర్ధిక అవకాశాల పాత్రకూ, పారికార్మిక మరియు సామాజిక సిక్షనకూ ఇచ్చిన ప్రాధాన్యత మరెక్కడా చూడలేదు. వ్యతిరేకంగా తీసుకున్న క్రమశిక్షణా చర్యలు కూడా ఖైదీల సంస్కరణ ప్రయోజనానికి ఉద్దేశించినవే. ప్రతీకారం కోసం శిక్షలు ఏమీ లేవు. Davis, Jerome. The New Russia. New York: The John Day company, c1933, p. 236

రష్యా సంస్థలలో స్వయంపాలనాను ప్రవేశపెట్టడం ఈ సూత్రాన్ని[జైలు పాలనలో ఖైదీలను

బాగస్వాములను చేసే సూత్రం] వర్తింపజేయడానికి ఇప్పటివరకు ప్రయత్నించిన అత్యంత సమగ్రమైన ప్రయత్నం. ఇది చాలా క్లిష్టంగా కనిపిస్తూన్ది, కానీ ఈ రచయిత దానిని గురించి ఎవరితో మాట్లాడారో వారు ఇది చాలా బాగా పనిచేస్తుందని చెప్పారు. అమెరికాలో జరిగిన ప్రయత్నాలలో కనిపించే కొన్ని దుర్వినియోగాలను తొలగించడానికి ఇది ప్రయత్నిస్తుంది. ఇంకా ఖైదీలో బాధ్యతాయుత బాగస్వామ్య భావనను ఇది కలిగిస్తుంది. Davis, Jerome. The New Russia. New York: The John Day company, c1933, p. 238

ప్రహరీ గోడలు లేని, అతి తక్కువ కాపలాతో ఉన్న వ్యవసాయ, పారికార్మిక సముదాయాలు చ్ఛేదవలసిన విలువైన ప్రయోగాలు. ఈ రచయిత తెలుసుకున్నంత వరకు, సరైన వ్యక్తి బాధ్యుడుగా ఉంటే, మరియు ఖైదీల ఎంపికపై తగిన శ్రద్ధ పెడితే, అవి బాగా పనిచేశాయి...

ఆర్థిక మరియు సామాజిక సంబంధాలను చెక్కు చెదరకుండా ఉంచడానికి ఉపయోగించిన పద్ధతులు ప్రత్యేకమైనవి మరియు ప్రభావవంతమైనవి. కుటుంబంతో నియమితకాలంలో శలవలు గడపడమనేది ఒక ముందడుగు. జైలు వేతనం పూర్తిగా ప్రశంసనీయమైనది. ఖైదీలను, స్వేచ్ఛా కార్మికులను, యజమానులను సన్నిహిత సంబంధాలలో ఉంచే ప్రయత్నం చాలా ప్రశంసనీయం. Davis, Jerome. The New Russia. New York: The John Day company, c1933, p. 239

ఖైదీలలో ఉన్న స్వేచ్ఛ మమ్మల్ని ఆశ్చర్యచాక్తులను చేసింది. ఇంతకూ ముందున్న మా జైళ్లలో మేము అలాంటిదేమీ చూడలేదు. కానీ గొప్ప ఆశ్చర్యకరమైనవి మాకోసం ఎదురు చూస్తున్నాయి.

మారుసటి రోజు జైలులో ముద్రించిన పత్రాలను కామ్రేడ్లు మాకు చూపారు. ఎంతటి వైవిధ్యభరితమైన అభిప్రాయాలు వాటిలో ఉన్నాయి, ప్రతివ్యాసం ఎంత స్వేచ్ఛాయుతంగా ఉన్నది! సైద్ధాంతిక మరియు నైరూప్య సమశ్యలపైనే కాదు, కొన్ని గొప్ప వాస్తవిక విషయాలలో కూడా ఎంతటి స్పష్టత, అభిరుచి. వ్యవస్థను శాంతియుతంగా సంస్కరించడం ఇంకా సాధ్యమేనా, లేదా సాయుధ తిరుగుబాటు, ఒక కొత్త విప్లవం అవసరమా? స్టాలిన్ ఒక చైతన్యవంతుడైన లేదా అచేతనుడైన దేశ ద్రోహా? అతని విధానం (ప్రతిస్పందనకు కారణమౌతుందా) ప్రతిచర్యా లేక ప్రతీఘాత విప్లవమా? కేవలం నిర్దేశక సిబ్బందిని తొలగించడం ద్వారా అతనిని తొలగించవచ్చా లేదా సరైన విప్లవం అవసరమా? ఎటువంటి నిగ్రహం లేకుండా చుక్కలు చూపుతూ, దాటుతూ మహాభీభాత్సంగా, ప్రతి వ్యాసం చివరా రచయితా పూర్తీ పేరుతొ, వార్తల పేజీలన్నీ గొప్ప స్వేచ్ఛతో వ్రాశారు.

మా స్వేచ్ఛ దానికి మాత్రమే పరిమితం కాలేదు. అనేక వార్డులను ఒక చోట చేర్చే నడక సమయంలో, యార్డు యొక్క ఒక మూలలో క్రమం తప్పకుండా, ఛైర్మన్, సెక్రెటరీ, వక్తలు సరైన క్రమంలో మాట్లాడే సమావేశాలు నిర్వహించడం ఖైదీలకు అలవాటు. అన్ని కార్యక్రామాల నిర్వహణను ఆ రోజున కేటాయించిన సమయం తట్టుకోలేకపోతే తదపరి వినోద సమయం వరకు చర్చలు వాయిదా పడేవి. ఈ సమావేశాలలో అత్యంత ప్రమాదకరమైన విషయాలను, నిషేదించిన విషయాలను కనీస సంయమనం లేకుండా, ఎటువంటి భయం లేకుండా చర్చించే వారు. పరీక్షించే ఇన్స్పెక్టర్ ఎక్కడో ఒక చోట కూర్చోవడం, లేదాఅటూ, ఇటూ నడవడం చేసేవాడు. అతను తన నివేదికలను తగిన అధికారులకు నివేదిన్చేవాదనతంలో అనుమానం ఏమీ లేదు, కానీ దానిని గురించి ఎవ్వరూ ఆందోళన చెందనట్లు కనుపిస్తున్నది. ఈ సమావేశాలలో స్టాలిన్ ను అన్నిరకాల పేర్లతో పిలుస్తూ, చాలా ఘోరంగా

చిత్రించేవారు. USSRలో నేను చాలా విషయాలు చూశాను, కానీ బానిసత్వ సముద్రంలో కోల్పోయిన, ఈ స్వేచ్ఛా ద్వీపం వలే ఇంతగా ఏవీ భయపెట్టలేదు, లేదా ఇది ఒ క పిచ్చివాళ్ళ గృహమేనా? అవమాన కరమైన, భయభ్రాన్తులకు గురైన దేశానికీ మరియు ఈ జైలులో (మనస్సుకు)ఆలోచనలకు ఉన్న స్వేచ్ఛల మధ్య ఉన్న వైరుధ్యం ఎంత గొప్పదంటే అది ఎవరినినా పిచ్చివాళ్ళ గృహం అనే సిద్ధాంతం వైపు మొగ్గే టట్లు చేస్తుంది. అపారమైన నిశ్శబ్దంలో మునిగిపోయిన రష్యాలో మనుషులు స్వేచ్ఛగా ఆలోచించి, మాట్లాడుకునే రెండు లేదా మూడు చిన్న స్వేచ్ఛా ద్వీపాలు... జైళ్ళు అని ఎవరైనా ఆమోదించడం ఎలా? Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 199

(అమ్నెస్టీ కమిషన్) క్షమా బిక్ష కమిషన్ క్రమానుగతంగా జైళ్లను సందర్శించేది, జైలు పరిపాలనా విభాగం క్షమాబిక్షకు శిఫారసు చేసిన వారి జాబితాను సిద్ధం చేసేది. క్షమాబిక్ష కోసం అభ్యర్థులుగా మొదటి శ్రేణిలో "ఔత్సాహిక సోషలిస్టులు" అని పిలవబడుతున్న జైలులో తరిగి చదువుకున్న కార్యకర్తల నుండి, రెండవ శ్రేణిలో తప్పుగా శిక్షకు గురైన వారి నుండి, మూడవ శ్రేణిలో వారు చేయగలిగిన వేతనం లేని శ్రమ వారిపై పెట్టె ఖర్చుకన్నా తక్కువగా ఉన్న తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉండేవారు. Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 365

# సోవియట్ యూనియన్ లోని జైళ్ళు ప్రజలకు చాలా బాగా పునరావాసం కల్పిస్తాయి

బాల్టిక్-వైట్ సీ కెనాల్ కు చెందినా చాలా మంది మాజీ ఖైదీలు, ప్రత్యేక బహుమతులు, మరియు వారు చేసిన మంచిపనికి ప్రత్యేక గౌరవంతో పాటు స్వేచ్ఛను పొందిన తరువాత, శిక్షకు గురైన కార్మికులు చెయ్యవలసిన మరొక పని, మాస్కో-వోల్గా కాలువ నిర్మాణానికి సహాయపడటానికి స్వచ్ఛందంగా వెళ్ళారు. ఇక్కడ వారు ప్రత్యేకంగా విలువైన వారు, ఎనుకంటే వారి స్వంత అనుభవం ద్వారా కొత్త ఖైదీలకు అవలంభించ్చవలసిన ప్రక్రియను వారు అర్ధం చేసుకున్నారు, మరియు తమకు తాము తయారు చేసుకోవడానికి వారికి సహాయం చెయ్యడంలో ప్రత్యేకంగా నైపుణ్యం కలిగిఉన్నారు....

కాబట్టి మానవ జాతి పునర్నిర్మాణంలో బాగా తెలిసిన మరియు సమర్ధవంతమైన సోవియట్ పద్ధతులను ఇప్పుడు చేర్చుకోనున్న నేరస్తులకు అమలుచేస్తారు. అటువంటి ఒక మనిషిని నేను గులిన్ గ్రామంలో కలుసుకున్నాను. స్థానికంగా దొంగగా, తాగుబోతుగా అపఖ్యాతి పాలయ్యాడు,అతని అపఖ్యాటికి తగ్గట్టు అతనికి డజను శిక్షలు పడ్డాయి, చివరకు ఆటను అధికారులవద్దకు వెళ్లి ఈ విధంగా చెప్పాడు: " నేను నాశనం అయిన వ్యక్తిని, కాని నేను సరిదిద్దుకోవాలనుకుంటున్నాను". వారు అతనిని కార్మిక శిబిరానికి పంపారు, అక్కడి నుండి ఆటను అర్హతగల కార్మికునిగా తిరిగివచ్చాడు. బోల్షెవో కమ్యూన్ నేరస్తులకు ప్రఖ్యాతిగాంచిన "స్వాస్తత" కేంద్రంలోనికి, దరఖాస్తును సభ్యుల సాధారణ సమావేశంలో ఆమోదించిన తరువాత మాత్రమే చేరగలరు. అందులో చేరడానికి వేచి ఉన్నవారి జాబితా చాలా పెద్దది, అది చాలా కఠినమైన కేసులను మాత్రమే ఆమోదిస్తుంది, ఇతర సంస్థలు ఏవీ నయం చేయలేని వారికి నయం చేయ గలిగామని గర్వపడుతుంది. తెలివైన మాజీ నేరస్తులు పెద్దమొత్తంలో సభ్యులుగా ఉండడంలో దాని బలం ఉంది. నేరమనస్తత్వాన్ని గుర్తించడంలో తమకుగల సన్నిహిత జ్ఞానాన్ని వారు కొత్తగా ప్రవేశిస్తున్న వారిపై

ఉపయోగిస్తారు.

నేడు USSRలో  నేరాలు వేగంగా తగ్గుతున్నాయి. 1929 నుండి 1934 మధ్య హత్యానేరానికి శిక్షలు సగానికి పడిపోయాయి, లైంగిక నేరాలకు గాను శిక్షలు నాల్గవ వంతుకు పడిపోయాయి. మనుషులను తీర్చిదిద్దడంలో పెరుగుతున్న సోవియట్ సమాజ వాతావరణం యొక్క బలం, శిక్షా విధానం అనుబంధ బలం మాత్రమే. ఈ రెండు కారణాల ప్రభావంలో తగ్గినా వ్యభిచారుల సంఖ్య ఇందుకు గొప్ప ఉదాహరణ.  యద్ధానికి ముందు మాస్కోలో 25,000 నుండి 30,000 వరకు వ్యభిచారులు ఉండేవారు; 1928 నాటికి వీరి సంఖ్య 3,000కు పడిపోయింది, ఈ తగ్గుదల స్పష్టంగా ఆర్థిక పరిస్థితిలో మెరుగుదల వల్లే. Strong, Anna Louise. This Soviet World. New York, N. Y: H. Holt and company, c1936, p. 261

ధనిక రైతులు/భూస్వాములు (కులక్కులు) గృహ దహనాలకు, పశువులను చంపడానికి, హత్యలకు పాల్పడ్డారు, పెద్ద సంఖ్యలో బహిష్కరణకు గురయ్యారు. సోవియట్ వ్యతిరేక ఇంజనీర్లు, అధికారులు విధ్వంసానికి పాల్పడారు,  వారిని కార్మిక శిబిరాలకు పంపారు. కష్టపడి నిజాయితీగా పనిచెయ్యడంవలన వారిలో చాలా మంది తిరిగి పౌరసత్వ హోదాను పొందడం వలననే కాక, గ్రామాలలోని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు తగినంత బలంగా ఉంది వారి దాడులను తట్టుకొని, ఇమిడ్చుకోగల స్థితిలో ఉన్నందున ఇప్పుడు (కులక్కులను) ధనిక రైతులు/భూస్వాములు కార్మిక శిబిరాల నుండి విముక్తి పొందారు.జైళ్ళ స్థానంలో వచ్చిన కార్మిక శిబిరాలే తగ్గిపోతున్నాయి. పాక్షికంగా అవి తమ బందీలను సంస్కరించడం వలననూ, అంతకంటే ఎక్కువగా సోవియట్ సమాజం లోని స్వేచ్ఛా జీవితం బలపడుతుండడం మరియు ఇంకా మిగిలి ఉన్న సామజిక ఉపయోగ రహితులైన వారిని సన్మార్గం లోనికి తెచ్చే ప్రత్యక్ష ప్రభావం గలంతగా  సంపద్వంతం కావడం కూడా కారణం. Strong, Anna Louise. This Soviet World. New York, N. Y: H. Holt and company, c1936, p. 264

పోలిష్ సమస్యపై నా నేపద్యాన్ని ప్రవాస పోలిష్ ప్రభుత్వ సభ్యులనుండి 1943లో నేను లండన్ లో ఉన్నప్పుడు పొందాను.  లండన్ గ్రూపు సమాచార శాఖా మంత్రి ఒకవిన్దులో నాతో ముచ్చటించారు. ఆవిందులో పాల్గొన్నవారిలో రష్యాలో జైలుశిక్ష అనుభవించిన పోలిష్ జాతీయులు కొందరు ఉన్నారు. తమ జైలు అనుభవం మిక్కిలి చెడ్డదని తాము పరిగణిస్తున్నామని వారు నాకు చెప్పారు. YMCA వారి ప్రపంచ కమిటీ యొక్క కెనడా లోని యుద్ధ ఖైదీల పనికి  నిర్దేశకునిగా కొంతకాలం ఉండడం జరిగింది. వారిచ్చిన వివరణలో కెనడాలోని సిబిరలలోని పరిస్తితులకు భిన్నంగా రాష్యాలోని శిబిరాలలో  ఉన్నట్లు ఏమీ లేదు. వారిని పనిలో ఉంచారు, కానీ అది నేను కెనడియన్ ప్రభుత్వాన్ని నిరంతరం కోరుతున్న విధానం. Davis, Jerome. Behind Soviet Power. New York, N. Y.: The Readers' Press, Inc., c1946, p. 99

హత్యానేరంతో సహా తీవ్రమైన చాలా నేరాలకు కూడా జైలుశిక్ష 10 సంవత్సరాలకే పరిమితం. 1921గరిష్టంగా శిక్ష 5 సంవత్సరాలు మాత్రమే. ఆచరణలో, మంచి ప్రవర్తనకు గాను తగ్గించిన శిక్షాకాలం పోను శిక్షా కాలాన్ని 5 నుండి 6 సంవత్సరాలకు తగ్గుతుంది. సోవియట్ జైళ్ళు ఖైదీలను సంస్కరించడానికే గాని శిక్షించడానికి కాదు, ఒక మనిషిని 10సంవత్సరాలలో సంస్కరించలేకపోతే అతనిని ఎప్పటికీ సంస్కరించాలేము అనే సూత్రం ఆధారంగానే ఈ స్వల్పకాల శిక్షా విధానం

అమలులోకి వచ్చింది. పొడవైన నేరాల జాబితాకు అనుగుణంగా మరణ శిక్ష విధించడం సాధారణంగా 1927 వరకు అమలులో ఉంది. అక్టోబరు విప్లవ దశమ వార్షికోత్సవం సందర్భంగా రాజకీయ నేరాలకు, సాయుధ దోపిడీకి చెందిన వాటికి  తప్ప అన్ని కేసుల్లోనూ మరణ శిక్షను రద్దు చేశారు. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 65

రష్యాలో క్రిమినల్, రాజకీయ నేరాలలో ఏ నేరానికైనా గరిష్ట శిక్ష 10 సంవత్సరాలు. నేరాస్తులకు అమలుజరిపిన సూత్రం ఒక మనిషిని 10సంవత్సరాలలో సంస్కరించలేకపోతే అతనిని ఎప్పటికీ సంస్కరించలేము, అందుచేత అంతకన్నా ఎక్కువ సిస్క్ష వెయ్యడం నిర్ప్యోగం. రాజకీయ కేసులో మరణ శిక్ష అమలు జరపని ఏ నేరానికైనా 10 సంవత్సరాల శిక్ష స్పష్టంగా సరిపోతుంది. ఈ పది సంవత్సరాలు తరచుగా ఆచరణలో 6 లేక 7సంవత్సరాలకు మంచి ప్రవర్తన ఆధారంగా కుదిన్చేవారు. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 203.

[కార్మిక శిబిరాల ప్రాంతాలలో పనిని అభివృద్ధి చేసే చర్యలపై 1925, జనవరి 27 న NKVD విడుదల చేసిన ప్రకటన పత్రం.(సర్క్యులర్)]

దిద్దుబాటు కార్మిక చట్టం, దిద్దుబాటు శ్రమ యొక్క ప్రయోజనాలను వారికి అందించే ఉద్దేశ్యంతో ఖైదీలను ఉత్పాదక ఉపాదికి కేటాయించడం మా ప్రాథమిక లక్ష్యం అని నిర్వచిస్తుంది.

ఖైదీల ఉపాదిని అభివృద్ధి చెయ్యడానికి, అన్ని జాతీయ మరియు స్థానిక సంస్థల పన్నుల, సుంకాల నుండి మినహాయించిన, ఖైదీలను స్వీయ సహాయక పని విభాగాలుగా నిర్వహించాలి....

మన కున్న సమాచారం ప్రకారం, ఖైదుచేసిన ప్రదేశాలలో ఖైదీల కోసం ఉద్దేశించిన పనికార్యక్రమాలు పేద సంఖ్యలో ఏర్పాటు చెయ్యలేదన్నది స్పష్టం, తత్ఫలితంగా దిద్దుబాటు శ్రమ యొక్క ప్రయోజనాలను ఖైదీలు కోల్పోతున్నారు, అంటే దిద్దుబాటు స్థలాలు దిద్దుబాటు కార్మిక నిబంధనల ద్వారా నిర్వచించిన ప్రాథమిక లక్ష్యాన్ని సాధించడంలో విఫలమౌతున్నాయి. (కొఎన్కర్ మరియు బచ్మన్,Eds. రష్యా పురాతన పాత్ర బాన్డాగారాల నుండి బహిరంగ పరచినవి. వాషింగ్టన్: లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్, 1997, పేజీ 141.) Koenker and Bachman, Eds. Revelations from the Russian Archives. Washington: Library of Congress, 1997, p. 141

... ఈ పుస్తకం [వైట్ సీ-బాల్టిక్ కాలువ నిర్మాణంపై ఒక సంపుటి] గోర్కీ.... మరిఇతర ప్రముఖ రచయితల రచనలు జైలు కార్మిక పునరావాస ప్రాజెక్టు ప్రయోజనాలను ప్రసంసించాయి, కాలువపై పనిచేసిన వారిలో చాలామందికి క్షమ్మబిక్ష ఇచ్చారు. Koenker and Bachman, Eds. Revelations from the Russian Archives. Washington: Library of Congress, 1997, p. 153

జైలులో నన్ను కలవడానికి గవర్నరు 10:00 గంటలకు వచ్చారు... "చూడండి, క్లైఇస్ట్ ,USSRలో ఉన్న దర్యాప్తు మరియు శిక్షా విదానానికీ మీ పెట్టుబడిదారీ దేశాలలో ఉన్న దానికీ మధ్య ఉన్న ముఖ్యమైన వ్యత్యాసం, మా పరిశోధనా కాలం కఠినమైన క్రమశిక్షణ మరియు విచారణా కాలం, మరియు "శిక్షా కాలం" అని పిలుస్తున్న కాలం ఖైదీని సంస్కరించే కాలం, ఇందులో ఖైదీ తనను తానూ సాధ్వరణ సమాజానికి అనుగుణంగా తీర్చిదిద్దుకోవడం సాధ్యమయ్యే విధంగా దానిని ఎంత మేరకు వీలయితే అంతగా మేము సులహారం చేస్తాము. మీకు దర్యాప్తు కాలం సరళంగా ఉండి శిక్షా కాలంలో

సమాజ క్రోర్రంగా. ప్రతీకారంతో వ్యవహరించి ఆచరణలో శిక్షకు గురైన వాడిని ఇకపై తిరస్కరిస్తుంది.” Edelman, Maurice. G.P.U. Justice. London: G. Allen & Unwin, ltd.,1938, p. 192

“తప్పులకు శిక్షించడం అన్నది చివరి ప్రయత్నం. తప్పులను నివారించడం ఎలా అన్నది బోధించడం అవసరం.... ‘ఒప్పించు, బోధించు, సహాయపడు’ అనే ప్రాధమిక సూత్రాన్ని గుర్తించుకోవడం ముఖ్యం” అని ప్రకటించినప్పుడు, ఈ ప్రచారానికి ప్రావ్దా పత్రిక తన సంపాదక స్వరాన్ని 1935, ఆగస్టులో జోడించింది. “తీవ్రమైన కేసులలో” మాత్రమే అణచివేతను అమలు జరపాలి, అప్పుడు కూడా శిక్షణ ఇవ్వాలి.

ఈ విధంగా 1935లో పార్టీ పత్రికలూ, న్యాయ వ్యవస్థ యొక్క కేంద్ర అధికారులు దిగువ కోర్టులకు, ప్రాసిక్యూటర్లకు చిన్న సమస్యలు మరియు ఉల్లంఘనలను నేరంగా పరిగణించ రాదు, తీవ్రమైనవైతే తప్ప ప్రతీఘాత విప్లవ కేసులు పెట్టరాదు, మరియు సాక్ష్యాలపై శ్రద్ధ వహించడం ఈ నాటి క్రమం అని హెచ్చరించాయి. NKVD ప్రవర్తనకు వ్యతిరేకంగా మరియు ఆర్టికల్ 58 ని విస్తృతంగా వాడటం అదే వత్తిడిని కలిగిస్తున్నదని, క్రిలెంకోస్ మరియు వైషిన్స్కిస్ అభ్యంతరం తెలిపారు. Thurston, Robert. Life and Terror in Stalin’s Russia, 1934-1941. New Haven: Yale University Press, c1996, p. 14

ఈ సంస్థలోని సభ్యులందరినీ వర్గీకరించారు. తప్పు చేసి, జైలుకు వచ్చిన పౌరులను ప్రారంభంలో మొదటి కేటగిరీలో ఉంచారు. పరిశీలనా కమిటీ వారిని రెండవ కేటగిరీలోకి పదోన్నతి కలిగించడానికి సిఫారసు చేసే వరకూ వారిని అక్కడే ఉంచేవారు. వారు మొదటీ వర్గీకరణలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరికీ ఇంటికి కానీ లేదా వారు కోరుకున్న ప్రదేశానికి కాని మూడు రోజుల శలవులో వెళ్లడానికి అనుమతి ఉంది, కాని నిర్దేశించిన రోజున వారు తిరిగి జైలులో హాజరు కావాలి. పదోన్నతికి అర్హులైన వారికి రెండవ కేటగిరీలోకి పదోన్నతి కలిగించేవారు, వారికి ఇతర అదనపు రాయితీలతో పాటు సంవత్సరానికి 7రోజుఅల శలవలను ఈ పదోన్నతి ఇచ్చిన వారికి ఇచ్చే వారు. వారిని మూడవ కేటగిరీ కి పదోన్నతి కల్పించినప్పుడు సంవత్సరానికి నెల రోజుఅల శలవలను వారు అందుకునేవారు. వారికి విధించిన శిక్షలో బాగంగా ఈ శలవలను లెక్కించేవారు.

మంచి ప్రవర్తనకు ఒక ఖైదీని విడుదల చేస్తే అతనికి ఉద్యోగం ఇచ్చేవారు. కాని ఆటను తిరిగి మరలా నేరం చేస్తే కొత్తశిక్షా కాలంతోపాటు పాత శిక్షాకాలంలోని మిగిలిన బాగం కూడా కలుపుతారు. ప్రతి ఖైదీ జైలులో వారు కోరుకున్న ఎక్కడికైనా పోవచ్చు, నమ్మకస్తులైన వారికి కాపలాకు ఉండే హక్కును ఇచ్చేవారు. తప్పుడు ప్రవర్తన కారణంగా ఏకాంత శిక్షవిధించి, ఇతర ఖైదీలు లేని చోట మాత్రమే నడవటానికి అనుమతించినప్పుడు, ఈ శిక్ష అతని అతని దుష్ప్రవర్తనను గుర్తు చెయ్యడానికేననీ, ఇది బాగా ఫలితాన్ని ఇచ్చిందనీ జైలు వార్డెన్ చెప్పాడు. ఈ సంస్థలో ఒక కర్మాగారం ఉంది, అందులో పని చేయ్యగ్గెగిన ప్రతి ఖైదీ పనిచెయ్యాలి. అప్పటికి ఏ వృత్తిపనీ తెలియని ఖైదీకి ఆచరణ ద్వారానూ, పాఠాలు చెప్పీ ఎదో ఒక వ్రుట్టిపనిని నేర్పేవారు, కావున, విడుదల అయిన తరువాత అతను ఉపాడిని పొందగలడు. ప్రతి ఒక్కరికీ వారు చేసిన పనికి వేతనం చెల్లించేవారు, మరియు జైలు లోని దుకాణంలో అవసరాలకోసం కొంత మొత్తాన్నిఖర్చు చెయ్యడానికి అనుమతించేవారు, మిగిలిన మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాలో జమ చేసేవారు. విడుదలైనప్పుడు, తనని తానూ చూసుకోవడానికి, మరొక నేరానికి

పాల్పడ వలసిన అవసరం రాకుండా ఉండడానికి  వారి పొదుపు ఖాతాలో జమ అయిన మొత్తాన్ని అతనికి తిరిగి ఇచ్చేవారు. వేతనం నెలకు 50 నుండి 60 రూబుళ్ళు ఉండేది. ఖైదీల వేతనం స్వేచ్ఛా కార్మికుల వేతనంతో సమానంగానో, ఎక్కువో ఉంటె వేతనం స్పష్టంగా ఉండగా ఖైదీలు ఆహారాన్ని, బట్టలను, నివాసాన్ని ఉచితంగా పొందుతున్నందున కార్మికులు దీనిని అవకాశంగా తీసుకొని అదనపు లాభం కొసం నేరాలకు పాల్పడకుండా ఉండడాన్ని నివారించడానికి, ఖైదీలుఇతర కార్మికులతో పోటీ పడకుండా ఉండటానికి సరిపడినంత తక్కువగా ఈ వేతనం ఉందని భావించారు.

జైల్లన్నీ బహిరంగ జైళ్ళని భావించారు, ఉత్తర సైబీరియా లోని జైళ్ళు మాత్రమే ఏకాంతంగా ఉంటాయి, ఖైదీలను ఖైదీల సమూహంలో (సమాజంలో)ఉన్నారంర్ అర్ధం లోనే అవి ఏకాంత జైళ్ళు. అనూహ్యామైన చెడ్డ ఖైదీలను, మరలా, మరలా  నేరాలు చేస్తూ, సుదీర్ఘమైన నేరాల జాబితా ఉన్న ఖైదీలను మాత్రమే అక్కడకు పంపేవారు. అయితే వీరు “సంస్కరించదానికి అసాధ్యమైన” వారు అని వర్గీకరించిన వారు. ఈ జైలులో నిర్బంధ గదులు లేవు – నేను కోరుకున్న ఎక్కడికైనా వెళ్ళే అధికారాన్ని కలిగి ఉన్నాను, అక్కడ అటువంటిది ఏమీ నేను చూడలేదు. జైలు గదుల పరస్థితి ప్రతిగదీ తగినంత వేలుతురునివ్వడానికి సరిపడిన కితెకీతో  సగటుగా ఉన్నదని వర్గీకరించవచ్చు. ఆహారం, బట్టలకు సంబంధించి ఇవి కూడా సగటుగా ఉన్నదని చెప్పవచ్చు.

నేరస్తునితో వ్యవహరించే విధానం అతనిని భౌతికంగా కొట్టడం, శిక్షించడం కాదనీ, వానిని తప్పుడు మార్గం పట్టిన పౌరునిగా పరిగణించి అతనిని చట్టబద్దంగా వ్యవహరించే పౌరునిగా తీర్చిదిద్దే శిక్షణ ఇచ్చి సహాయపడటం  సోవియట్ విధానం. ఒక వ్యక్తికీ జైలుకు వెళ్ళిన చరిత్రుంటే అది ఆటను ఉపాది పొందడానికి అడ్డంకి కాదు. మన జైళ్ళ వ్యవస్థకు పూర్తిగా  భిన్నమైనది ఇది! అక్కడ శిక్ష అనుభవిస్తున్నప్పుడు  చదువుకోవడం, వ్రాయడం అనే రెండు విషయాలకు మాత్రమె ఖైదీపై వత్తిడి పెట్టేవారు.

కొంతకాలం తరువాత ఒక ఖాదీల సమూహం ప్రభుత్వ భూములపై యంత్రాలతో పంట నూర్పిడి పనిని చెయ్యడం చూశాను. అక్కడ చాలా తక్కువ మంది మాత్రమె కాపలాదారులు ఉన్నారు, అక్కడ శ్రమ దోపిడీకి ఆనవాళ్ళు ఏమీ కనపడలేదు. Wright, Russell. One-Sixth of the World’s Surface. Hammond, Ind., The Author, c1932, p. 33-34

“బలవంతపు శ్రమ ద్వారా సంస్కరణ” అనే విధానాన్ని ప్రభుత్వం ప్రకటించింది. “ సోషలిజాన్ని నిర్మించడంలో” తమ విలువను చురుకుగా నిరూపించుకున్న వారికి క్షమాబిక్ష పొందడానికి, బహు మతి పొందడానికి, తమ వృత్తిని కొనసాగించడానికి మంచి అవకాసం ఉంది. బాల్టిక్-వైట్ సి కాలువ నిర్మాణ శిబిరం వద్ద నేరస్తులకూ, రాజకీయ ఖైదీలకు ఇరువురికీ వేగవంతంగా పునర్విద్య గరపి, సోషలిజం నిర్మాణంలో బాగస్వాములు చెయ్యడాన్ని, 1930ల లో అత్యంత ప్రాచుర్యం పొందిన సినెమా “ప్రిజనర్స్” (ఖైదీలు) వర్ణించింది. Siegelbaum and Sokolov. Stalinism As a Way of Life. New Haven, Conn.: Yale University Press, c2000, p. 89

బలవంతపు శ్రమ శిక్షని, ఖచ్చితమైన అర్ధంలో, వ్యవసాయ సమిష్టీకరణను ప్రతిఘటించిన రైతులకు విధించారు. వారిని నేరస్తులుగా చూసి, జైళ్ళకు పంపారు. ఇక్కడ చరిత్ర తన ప్రాణాంతకమైన, విషాదకరమైన పరిహాసమాడింది.  ప్రారంభ సంవత్సరాలలోని  మానవతా దృక్పధంతో ప్రేరితమైన

సోవియట్ శిక్షా సంస్కరణలు నేరస్తులకు విధించే జైలు శిక్షను వారికి పునర్విద్య గరిపే సాధనంగా చూసింది తప్ప శిక్షగా చూడలేదు. వారు ఉపయోగకరమైన పనిలో నేరస్తులకు ఉపాదిని అందించారు. ఖైదీలు కార్మికసంఘాల రక్షణలో ఉండేవారు, కార్మికసంఘాలు నిర్దేశించిన వేతనాన్ని వారిపనికి చెల్లించాలి. తిరుగుబాటు చేస్తున్న రైతుల సంఖ్య పెరగడంతో పెద్ద కార్మిక శిబిరాలలో ఉంచి కాలువల, రైల్వేల నిర్మాణం లోనూ, కలప కొట్టడం లోనూ మర ఇతర విధంగానూ వారికి ఉపాది కల్పించారు. Deutscher, Isaac. Stalin; A Political Biography. New York: Oxford Univ. Press, 1967, p. 336

ప్రశ్న: ఓగ్పూ (OGPU) మరొక పేరుతో నిర్బంధ కార్మిక శిబిరాల నిర్వహణకు 20 లేదా 30 లక్షల రాజకీయ ఖైదీలను వినియోగిస్తున్నదా?

జవాబు: అమెరికన్ ఆదర్శవాద మేధావులు ఊహించుకున్న 'గొలుసులతో బంధించి, వేతనాలు ఇవ్వకుండా బలవంతంగా పనిచేయిస్తున్నారని అమెరికన్ ఆదర్శవాద మేధావులు ఊహించుకున్నఊహా చిత్రం ఇక్కడ USSRలో లేదు.

ఏమైనప్పటికీ, ఉపయొగకరమిఅన సమిష్టి శ్రమ ద్వారా సంఘ-విద్రోహ శక్తులను సంస్కరించే సోవియట్ విధానలో భాగంగా దేశంలో అనేక ప్రాంతాలలో కార్మిక శిబిరాలు ఉన్నాయి. క్రమంగా మూసివేయబడుతున్న జైళ్ళ స్థానాన్ని అవి భర్తీ చేసాయి. పాత జైలు భవనాలను పాఠశాలలుగా పున్నిమించడం నేను చూశాను. కార్మిక సిబిరాలలోని మనుషులు వేతనాలు తీసుకుంటున్నారు, వాళ్ళు శిబిరాలను వదిలిపెట్టి వెళ్ళడానికి శలవలు ఉన్నాయి, స్వేచ్చా కార్మికుల మాదిరిగానే వారు వృత్తిలో అభివృద్ధిని పొందుతున్నారు. తమ ప్రత్యేక రంగంలో వారు పనిచేస్తున్నారు; ఇంజనీర్లు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ పనులు చేస్తున్నారు; మేధావులు సాంస్కృతిక రంగంలో, బోధనా రంగంలో, గుమస్తా పనులలో పనిచేస్తున్నారు, నటులు నటనా రంగంలో పనిచేస్తున్నారు, నైపుణ్యం లేని కార్మికులకు వృత్తి శిక్షణ ఇస్తున్నారు; నిరక్షరాశ్యులకు విద్యా బోధనచేస్తున్నారు. వారి భార్య, కుటుంబ సభ్యులు వారిని తరచుగా సందర్శించడానికి పొడిగించిన కాలానికి అనుమతిస్తున్నారు.

ఈ శిబిరాలను, సాధారణంగా సృజనాత్మక శక్తిని, సామూహిక గర్వాన్ని రేకెత్తించడానికి ఉద్దేసించిన కొన్ని ప్రముఖ జాతీయ ప్రాజెక్టులపై పనిచేస్తాయి. ఈ ఉద్దేశాలకు ప్రతిస్పందించే వారు అత్యున్నత గోరవ స్థానానికి ఎదగవచ్చు. ఉదాహరణకు బాల్టిక్-సి కెనాల్ ప్రాజెక్టును నిర్మాణంలో సాధించిన విజయంగానే కాక, నేరస్తులు "తమను తాము ఉన్నతులుగా తీర్చిదిద్దుకున్న" ప్రదేశంగా కూడా ఘనంగా ఉత్సవం జరుపుకున్నారు. చాలామంది మాజీ దొంగలు, విచ్చిన్నకులు, హంతకులు దేశం యొక్క అత్యున్నత గౌరవ పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' ను అందుకున్నారు. Strong, Anna Louise. "Searching Out the Soviets." New Republic: August 7, 1935, p. 358\

అదేవిధంగా, అసాధారణ పరిస్థితులలో తప్ప (1918-1920ల మధ్య జరిగిన అంతర్యుద్ధం, 1930-31మధ్య జర్గిన గ్రామీణ తిరుగుబాటు వంటి) చాలా తక్కువమంది ప్రత్యర్థులకు మాత్రమే మరణ శిక్ష విధించారు. క్రియాశీల ప్రత్యర్థులకు విధించే ప్రామాణిక శిక్ష (సాధారణ నేరస్తులకు ఉన్నట్లే) సోషలిస్టు పునర్విద్య, చాలా వరకు ఉపయోగకరమైన ఉత్పాదక శ్రమ. ఇది మానవీయ కోణాన్ని, ఎక్కువగా ప్రభావవంతమైన వ్యూహాన్ని ఇది సూచిస్తుంది.... 1937 వరకు క్రియాశీల ప్రత్యర్థులకు జైలులో

అమలులో ఉన్న పరిస్థితులు సాధారణ నేరస్తుల పరిస్తితులకన్నా మెరుగ్గానే ఉన్నాయి; 1937 వరకుUSSRలో అధికారికంగా హింసను నిషేదించారు. (వాస్తవానికి చాలా అరుదుగా అమలు చేసేవారు). సుదూర ప్రాంతం లోని కార్మిక శిబిరానికి పునర్విద్యకు పంపినవారికి శిక్షా కాలం పూర్తవాదానికి చాలా ముందే వారిని తమ పూర్వపు పదవులలో(ఇంజనీర్లుగా, పార్టీ పదవులలో, తదితరాలు) నియమించడం ప్రామాణిక ఆచరణ. Szymanski, Albert. Human Rights in the Soviet Union. London: Zed Books, 1984, p. 228

# మాగ్నటోగోర్స్క్ జైలు లోని ఖైదీలను చూసిన విధానాన్ని స్కాట్ వివరించాడు.

మాగ్నటోగోర్స్క్ లో నిర్దోషులెవ్వరూ లేరు, మరణ శిక్ష పడిన వారు అరదజనుకు పైగా లేరు. విచారణ తరువాత, NKVD యొక్క కార్యాచరణ విభాగం దోషులను , దోషుల శ్రమను ఉపయోగించి కొన్ని నిర్మాణ పనులు పూర్తిచేయ్యడం, మరియు ఖిదీల పున్విధ్యా కార్యక్రమాన్ని అమలు చెయ్యడమే పనిగా గల ఉలగ్ కు [(ULAG)(నేరస్తుల శిబిర పరిపాలనా విభాగం)] పంపేది. ఉలగ్ పూర్తిగా NKVD సంస్థ యొక్క వేరుపడిన, స్వతంత్ర భాగం. ఫలానా, ఫలానా నిబంధనల ప్రకారం దోషులుగా నిర్ధారించాము అనే అరిగిపోయిన రికార్డుతో పాటు ఖైదీని వారు అందుకొనేవారు. దీనికి మించి వారికి ఖైదీని గురించి ఏమీ తెలవదు. అధిక ఉత్పాదకతపై ఆసక్తితో ఆనకట్టలు, రైల్వే ప్రాజెక్టులు కట్టడం వారి పని. వేరే ఇతర కారణాలు ఏమీ లేకపోతే ఎంత బాగా వీలయితే అంట బాగా ఖైదీలను వారు చూసుకోనేవారు.

అరెస్ట్ అయినప్పి నుండి అప్పటి వరకు అందుకుంటున్న ఆహారం, వెచ్చని, గట్టి బట్టలుకన్నా మెరుగైన వాటిని నిర్మాణ స్థలం వద్దకు చేరుకున్న తరువాత ఖైదీలకు అందించేవారు, అప్పటి నుండి వారు చేసే పనిని మాత్రమె లెక్కలోకి తీసుకుంటామని చెప్పేవారు. 1938 వరకు వారు చేసిన మంచి పనికి గాను తరచుగా ఇరవై, నలఫై లేదా అరవై శాతం వారి శిక్షలను తగ్గించే వారు....

1937 సంవత్సరంలో మేగ్నిటో గోర్స్క్ NKVD ప్రధాన అధికారి అయిన అలెక్సీ పుష్కోవ్ నే, 1939 ప్రక్షాలనలో మేగ్నిటో గోర్స్క్ (ఖైదీలను) ప్రజలను ప్రక్షాళన చెయ్యడంలో చూపిన అత్యుత్సాహానికి గాను ప్రక్షాళన చేశారు. Scott, John. Behind the Urals, Boston: Houghton Mifflin Company, 1942, p. 193

వారు అరెస్టు అయినప్పుడు, 1930ల ప్రారంభంలో పార్టీ ఏతర నిపుణులకు విచారణ తరువాత వారికి మంచి జీవనం, మరియు పనిపరిస్థితులు ఇచ్చినట్లు తమకు కూడా సాపేక్షంగా తమకు తేలికపాటి శిక్ష వేస్తారని విచ్చిన్నకారులైన కమ్యూనిస్టులు స్పష్టంగా ఎదురుచూశారు. "పారకార్మిక పార్టీ" ("Industrial Party") కేసులో దోషులుగా తేలిన 20 నుండి 30 మంది ఇంజనీర్లనో జిపియు(GPU) మేగ్నిటోగోర్స్క్ కు 1932లో పంపినప్పుడు, వారు మేగ్నిటోగోర్స్క్ కు తమ కుటుంబాలతో చేరగానే వారికి నాలుగు గదుల కుటీరాన్ని, కారులను ఇచ్చిన విషయాన్ని, స్కాట్ వివరించాడు. వారు ఒప్పందం ప్రకారం పనిచేశారు,దాని ప్రకారం వారికి నెలకు 3,000 రూబుళ్ళు చెల్లించారు.(సగటు కార్మికుని వేతనానికి 10 రెట్లుకన్నా ఎక్కువ). ఓగ్పు(OGPU) వారిని గమనిస్తూ ఉన్నప్పటికీ, శలవు దినాలలో

నగరానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న యురల్స్ అడవులలో వేటాడడానికి వారిని అనుమతించారు. వారికి అత్యంత బాధ్యతాయుతమైన పనులను అప్పగించి, వారు నిజంగా మంచి సోవియట్ పౌరులుగా మారాలని అనుకుంటున్నారని నిరూపించుకోవడానికి కష్టపడి పనిచెయ్యమని ఆదేశించారు. మాజీ విచ్చిన్నకులలో ఒకరు కామినాట్ లో ప్రధాన ఎలక్ట్రీషియన్ గా పనిచేసారు, మరొకరు రసాయన కర్మాగారంలో ప్రధాన ఇంజనీరుగా పనిచేశారు. వారిలో చాలా మందిని శ్రమలో విజయం సాధించినందుకు పతకాలతో సత్కరించారు. Rogovin, Vadim. 1937: Year of Terror. Oak Park, Michigan: Labor Publications, 1998, p. 269

# రహస్య పోలీసులు ఖైదీల పట్ల న్యాయంగా/ సున్నితంగా ఉన్నారు.

ఏమైనప్పటికీ, మెట్రో విక‌ర్స్ విచారణలో బ్రిటిష్ విధేయులుగా ఉన్న వారందరూ(పౌరులందరూ) సోవియట్ అధికారులు ఎంతోమర్యాదతోనూ, పరిశీలనత తోనూ వ్యవహరించారని ఆతరువాత వెల్లడించారు.వారిలో ఎవ్వరినీ బలాత్కారానికి గానీ, మూడవ ఆమోదిత పద్ధతులకు లేదా బలవంతానికి గురిచెయ్యలేదు.

మర్చి 15నాటి లండన్ కు పంపిన కధనంలోని ఒక ప్రకటనలో అలన్ మాంక్ హౌస్ ఈఈ విధంగా ప్రకటించాడు: వారు అసాధారణ రీతిలో నాపట్ల మంచిగా వ్యవహరించారు మరియు వారి ప్రశ్నలలో సహేతుకత ఉండింది. నన్ను విచారించిన వారు తమ పనేమిటో క్షుణ్ణంగా తెలిసిన మనుషులుగా కనుపించారు, ఒగ్పు (OGPU) జైలు సామర్ధ్యాన్ని గురించి చివరకు ఒక మాట, దానిని పూర్తిగా శుభ్రంగానూ, క్రమబద్ధాంగానూ, చక్కగానూ నిర్వహిస్తున్నారు. నేను అరెస్టు కావడం ఇదే మొదటిసారి, కానీ నేను బ్రిటిష్ జైళ్లను సందర్శించాను, ఒగ్పు (OGPU) క్వార్టర్స్ చాలా ఉన్నతమైనవని నేను ధృవీకరించగలను. ఒగ్పు (OGPU) అధికారులు నాసౌలభ్యాన్ని గురించి ఎంతో శ్రద్ధ చూపారు. Sayers and Kahn. The Great Conspiracy. Boston: Little, Brown and Company, 1946, p. 175

GPU అధిపతులను చేరుకోగలిగినప్పుడు వారు తమ ఆధీనంలోని వారు చేసిన అన్యాయాలను, లేదా దుర్వినియోగాలను , సరిదిద్దడానికి ఆలోచించేవారని ఖైదీల తరఫున GPUతో నిరంతరం వ్యవహరించినవారు చేబుత్న్నారు. పాత చెకా (Cheka) అధిపతి అయిన జెర్జిన్స్కీ కూడా తీవ్రంగాఉన్నప్పటికీ అటువంటి సందర్భాలలో మెళకువగా ఉండేవాడు – మరియు చాలా అందుబాటులో ఉండేవాడు.

విప్లవాన్ని రక్షించడానికి, ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డంకులను తొలగించడానికి GPU సోవియత్ ప్రభుత్వం యొక్క బలమైన అంగం అయినప్పటికీ, అనివార్యంగా అది దాని సృష్టి కర్తగా కేంద్ర కమిటీ నియంత్రణలోని కమ్యూనిస్టు పార్టీ అంగమని, కొన్ని ఇతరదేశాల గూఢచార విభాగాలలో జరిగినట్లు ఉదాహరణకు అమెరికాలో దుఫేర్తి-బుర్న్స్ పాలనలో గూఢచార విభాగం చేసినట్లు, పార్టీ కట్టుబాటునుండి బయటకు పోరాదు అని జెర్జిన్స్కీ నొక్కిచేప్పాడు.

సోవియట్ పాలన యొక్క ప్రత్యర్థుల మనస్సులకు GPU పెద్దది అనిపిస్తుంది. వారికి ఇది ఎర్ర భీభత్సం, ఎదురులేనిది, కట్టుబాటు లేనిది, సర్వ-శక్తివంతమైనది, క్రోరమైనది, అనుమానం మీద ఇచ్చానుసారం కాల్చివేసేది. సోవియట్ రష్యా యొక్క రాజకీయ రూపదర్శకాన్నిఅధ్యయనం చేసే తెలివిగల విద్యార్థికి ఎవరికైనా ప్రతిపక్షం మొత్తాన్ని ఎదుర్కొనే కర్తవ్యంతో, నిశ్శబ్దంగా, కనపడని, కేంద్ర రాజకీయ అధికారం క్రింద, ఖచ్చితమైన హద్దులలో పనిచేస్తున్న GPU, బాగా వ్యవస్థీకృతమైన, సమర్థవంతమైన సైనిక పోలీసుగా కనిపించాలి.Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 194

రాజకీయ ఖైదీల కొరకూ, బందీల కొరకూ విప్లవాన్ని వెన్నంటివచ్చిన అంతర్యుద్ధ సమయంలో సోవియట్ రష్యాలో నిర్బంధ (కార్మిక) శిబిరాలనూ, తాత్కాలిక జైళ్ళనూ స్థాపించారు. నియమబద్ధంగా నడిచే జిల్లా వ్యవస్థను 1920 వరకు కొంత మేరకైనా ప్రారంభం కాలేదు, దానిని అమలుజేయడానికి చట్టాలను వివరించలేదు. 1920లలో రాజకీయ ఖైదీలకు నియమావళి సాపేక్షంగా కొంత సరళంగా ఉండేది. వారుఅదనపు ఆహారం పొందేవారు, నిర్బంధ శ్రమ నుండి మినహాయింపు పొందేవారు, అవమానకరమైన తనిఖీలకు గురయ్యేవారు కాదు. రాజకీయ జైళ్ళలో స్వయంపాలనను అనుమతించారు, జైలు పరిపాలనను చూసే పెద్దలను వారు ఎన్నుకునే వారు. వారు తమతో బట్టలు, పుస్తకాలు,వ్రాత సామాగ్రిని, చిన్నపాటి కత్తులను ఉమ్ముకునేవారు; వారు వార్తాపత్రికలకు, పుస్తకాలకు చందా కట్టుకునే వారు. వారి జైలు శిక్షణ జాతీయ అత్యవసర పరిస్థితిలోని ఏకాంత జీవితంగా పరిగణించేవారు.

ఉదాహరణకు అంతర్యుద్ధం నామమాత్రంగా ముగియగానే, 1920, డిసెంబరు 30న చెకా ప్రత్యేక ఉత్తర్వును ఈ దిగువ విధంగా జారీ చేసింది; “రాజకీయ అభ్యోగాలపై అరెస్టయిన వివిధ సోవియట్ వ్యతిరేక పార్టీల సభ్యులను చాలా చెడ్డ పరిస్థితులలో ఉంచారని చెకా అందుకున్న సమాచారం ధృవీకరించింది... పైన పేర్కొన్న వర్గాల ప్రజలను శిక్ష అనుభవిస్తున్న వారిగా పరిగణించరాదు. విప్లవ ప్రయోజనాల కోసం వారిని సమాజం నుండి తాత్కాలికంగా వేరుచేసినట్లు పరిగణించాలి. వారి నిర్బంధ పరిస్థితులకు శిక్షాత్మక లక్షణం ఉండకూడదు.”

ఒక సంఘటన ఆనాటి జైలు ఆచారాలను ఎలుగెత్తి చాటుతుంది. అరాచకవాద పితామహుడు, క్రోపోత్కిన్ మాస్కో సమీపంలో తన ఇంటిలో చనిపోయినప్పుడు, వారి సోవియట్ వ్యతిరేక చర్యలకు బుటిరస్కయా జైలులో ఉంచిన వందలాదిమంది అరాచకవాదులు తమ గురువు అంత్యక్రియలకు హాజరుకావడానికి అనుమతి కోరారు. అర్రచకవాదులను వారి స్వంత పూచీకట్టుమీద విడుదల చెయ్యాలని జెర్జిన్స్కి ఆదేశించాడు. సైనిక వందనంతో అంత్యక్రియలు జరిగిన తరువాత ఒక్కరు కూడా బీరుపోకుండా అందరూ తిరిగివచ్చారు....? వాస్తవానికి 1920ల ప్రారంభంలో GPU వారు ఖైదీలను అవమానకరంగా చూశారని వర్గీకరించడానికి తగిన కొన్ని సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ ఇది ఒక మినహాయింపే కాని, నియమం కాదు. నేరస్తులూ, విప్లవప్రతీఘాతకులతో సహా ఖైదీలందరి స్థితిగతులను క్రమబద్ధీకరించిన 1924 నాటి కార్మికులను సంస్కరించే నియమం ఈ విధంగా (ప్రకటించింది) చెప్పింది: “నియమావళిలో క్రూరమైన లేదా దుర్భాషలాడిన జాడలేవీ ఉండరాదు. చేతులకు సంకెళ్ళు వెయ్యడం, శిక్షించడానికి గదులలో పెట్టడం, ఏకాంత జైలులో ఉంచడం, ఆహారమివ్వడానికి తిరస్కరించడం, సందర్శకులతో మాట్లాడేటప్పుడు ఖైదీలను కటకటాల వెనుక

ఉంచడం వంటి వాటిని ఎట్టిపరిస్థితిలోనూ అనుమతించరాదు." ఆ సందర్భంలో చాలా కేసులలో ఈ నియమాన్ని ఆచరించారు.

పెట్టుబడిదారీ దేశాలలో ఉనికిలో లేని మానవీయ జైలు పాలనను స్థాపన గురించి గర్వంగా ఆరోగ్య శాఖ కమిస్సార్ సెమస్కోవ్ 1920ల ప్రారంభంలో మాట్లాడాడు. ఖచ్చితంగా చెప్పాలంటే, కొంత క్షీణతను 20వ దశకంలో కూడా గమనించవచ్చు. ఉదాహరణకు 1923 చివరలో వ్యాయామ సమయాన్ని తగ్గించారు, ఇది బాగా ప్రచారంలోకి వచ్చిన సోలోవ్ కెట్స్కి జైలువద్ద సోషల్ రివల్యూషనరీ పార్టీ ఖైదీలకూ కాపలా దార్లకూ మధ్య ఘర్షణకు దారితీసింది. ఇంకా మరికొన్ని మితిమీరిన ఘటనలు కూడా ఉన్నాయి, కానీ ఆ సమయంలో అవి కొన్ని మినహాయింపులు తప్ప నియమాలు కావు. Medvedev, Roy. Let History Judge. New York: Columbia University Press, 1989, p. 501-502

సోవియట్ యూనియన్లో ఖదీలను బాగా చూసుకున్నదాన్ని సరిగ్గా అభినందించడం సాధ్యం కాక పోవడానికి కారణం ప్రధానంగా వాస్తవ ఆధారాలు లేకపోవడం,అస్పష్టంగా ఉన్నవాటిని మరింతగా నిర్ధారించుకోవాలనుకున్న వారు దానిని మరింత పెంచారు, వారు OGPU పై కల్పిత గాధలను సృష్టించారు, అవి పూర్తిగా కల్పితమైనవని, ఇతరుల కల్పితాల ఆధారంగా చేసినవి కాదా అని ఎవరైనా వాదించవచ్చు. వాటిని పునశ్చరణ చెయ్యడం అనవసరం,వాటిని GPU గురించిన నిజాలుగా విస్తృతంగా భావిస్తున్నారు.

గూఢచర్య నేరారోపణ కు గురై, GPU చే విచారణ కోసం జైలులో ఉన్న జర్మను ఇంజనీరు, పీటర్ క్లైఇస్ట్ యొక్క జ్ఞాపకాల నుండి వ్రాసిన కధనం కనీసం ఈ అద్భుత కల్పనలను నాశనం చేస్తుంది, మాస్కో విచారణల ముందున్న రిమాండ్ కాలంపై వెలుగును వెదజల్లుతుంది. నాకు సన్నిహితంగా తెలిసిన క్లైఇస్ట్ యొక్క ఆసక్తి అంతా అతని పనిపైనా, శాస్త్రీయ సత్యంపైనాను. లుబియంకా మరియు బుటిర్కీ జైళ్లలో అతను GPUవ్యవస్థను గమనించాడు, అది అనుసరించే పద్ధతులను అనుభవించాడు. ఉద్రేకానికి గానీ ఆగ్రహానికి గానీ లోనుకాకుండా ( విశిష్టమైన అతని ఆలోచనకు గాను అతన్ని విడుదల చేశారు)లేదా పక్షపాతంతో గానీ (ఆటను కమ్యూనిస్టు ఏ మాత్రమూ కాదు) ఆటను తన అనుభవాలపైన పరిశీలనలపైన వ్యాఖ్యానించాడు. కొంతమంది వ్యక్తుల విషయంలో రాజీ పడకుండా ఉండడానికి అవసరమైన విధంగా కొన్ని పేర్లను మార్చడం తప్ప క్లైఇస్ట్ యొక్క జ్ఞాపకాలకు ఈ కధనం కట్టుబడి ఉంటుంది. అది సంచలనాత్మకం కాకపోవడానికి కారణం అతనిని జైలుకుపంపడం సంచలనాత్మకం కాకపోవడమే. వారి పక్షపాత దృష్టిని వదులుకోవడానికి ఇష్టపడని వారు కూడా తమ దురభిప్రాయాలను సరి చేసుకోవాలని ఇంకా కోరుకుంటే, GPUపై తీర్పు చెప్పడంలో క్లైఇస్ట్ కధనం ఒక ముఖ్యమైన సాక్ష్యంగా నేను భావిస్తున్నాను. Edelman, Maurice. G.P.U. Justice. London: G. Allen & Unwin, ltd.,1938, p. 7

లుబియాంకా జైలులో (వార్డర్లను) కాపలాదారులను నిరంతరం మార్చేవారు, వారితో సాన్నిహిత్యం నెరపడం ఎప్పుడూ సాధ్యం కాదు. ఖైదీలతో వ్యవహరించే విధానంలో పెనుమార్పులను ఖచ్చితమైన దినచర్య నిబంధనలు అడ్డుకునేవి. చాలా వరకు (వార్డర్ల) కాపలాదారుల ప్రవర్తన అభ్యంతరకరంగా ఉండేది కాదు. వారితో సాధారణ సంభాషణలు చేయడానికి అనుమతించ నప్పటికీ,

జైలు నిబంధనల ప్రకారం వారు ఖైదీలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి. Edelman, Maurice. G.P.U. Justice. London: G. Allen & Unwin, ltd.,1938, p. 105

[క్లెఇన్ట్ సోవియట్ సరిహద్దును దాటి పోలెండులో ప్రవేశించగానే అతనిని కలిసాను] నేను పోలిష్ పోలీసు గూఢచారిని. మేము USSR నుండి వచ్చే సందర్శకుల ఉద్దేశాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. బాగున్నారా క్లెఇన్ట్ –మీకు ఎలా అనిపిస్తున్నది?

నేను చాలా బాగున్నాను

మీరు (నేరాన్ని) ఒప్పుకోలేదని  నేను అనుకుంటున్నాను.

లేదు, నేను అంగీకరించడానికి ఏమీ లేదు.

" అది మీ ముత్తవకు చెప్పండి, వాళ్లు మిమ్మల్ని హిమ్సించారా?"

"లేదు," నేను అతనివైపు గుర్రుగా చూసాను. "అది రష్యా జైలు, పోలిష్ జైలు కాదు."

అతను బెదరలేదు. "మా జైళ్ళు చాలా మానవీయంగా ఉంటాయి,"  అని అతను చెప్పాడు.

"మిమ్మలను దారుణంగా చూశారా?"

"లేదు. జైలు నిబంధనలు అనుమతించిన విధంగా నన్ను చూశారు."

Edelman, Maurice. G.P.U. Justice. London: G. Allen & Unwin, ltd.,1938, p. 199

[ నేను పోలెండులో రైలు దిగగానే] యువకులలో ఒకడు కెమేరాతో ఎదురుపడ్డాడు, "ఇటువైపు చూడండి అన్నాడు". కెమేరా ఫ్లాష్ వెలిగింది, వెంటనే ఫోటోగ్రాఫర్ తన కెమేరాతో వెళ్ళిపోయాడు.

"పోల్స్కా గజెట్టా!"రెండవ యువకుడు జర్మను బాషలో మాట్లాడుతూ తన గురించి సంక్షిప్తంగా పరిచయం చేసుకున్నాడు.  "వార్సాలో అతి పెద్ద సర్క్యులేషన్ ఉన్న పత్రిక మీకు "మీ కథనానికి500 జోల్టిలు ప్రతిఫలం  ఇస్తామంటున్నారు."

అతని తలపై నుండి నాతల్లికోసం వెతుక్కుంటూ"మీరు ఏమి తెలుసుకోవాలనుకున్తున్నారు?" అని నేనన్నాను.

" మచిది, ప్రారంభిద్దాం-వారు మిమ్మల్ని ఏ విధంగా హింసించారు?"

"ఏమీ లేదు".

"ఓహ్, చెప్పండి, వారు మిమ్మల్ని ఏ, ఏ హిమసలకు గురిచేశారు – మంచినీరు, తిండి లేకుండా మాడ్చారా, మీ జైలు గది బయట రేత్రింబవళ్ళు తుక్కు తుక్కుగా కొట్టారా, మిమ్మల్ని బన్ధించిన గది కాళ్ళు జాపుకోవడానికి  కూడా సరిపదనంత చిన్నదిగా ఉందా, వాళ్ళు ట్రాట్స్కీ వాదులను మీ కళ్ళముందు కాల్చి చంపారా? ఇటువంటి సమాచారం మాకు కావాలి. దాన్ని చీల్చి చెండాదండి!"

అతను తన పెన్సిల్ ను సిద్ధంగా ఉంచుకుని వేచి వున్నాడు.

"నేను మీకు చెప్పగలిగేది ఏమీ లేదు," అని నేను జవాబిచ్చాను. "మీకు ఆవిధమైన

విషయాలపై ఆసక్తి ఉంటే, పరిస్థితులు అనుమతించినంత మంచి పరిస్థితులలో నన్ను విచారించారు. నేనేది చేశానో దానిని అంగీకరించాను ఏది చెయ్యలేదో అది చెయ్యలేదని చెప్పాను".

అతను నిరాశకు గుర్రైనట్లు కనపడ్డాడు.

అమ్మయ్యా! మీరు మత్తు పదార్ధాలు తీసుకోవడం గురించిన విషయం ఏమిటి? మీకేమన్నా మత్తు మందులు ఇచ్చారా?

"నాకు తెలిసినంత వరకు లేదు."

"మంచిది, మీకు మత్తుమందులు ఇస్తే మీకు తెలిసే ఉంటుంది."

"ఖచ్చితంగా".

"మఛిది, మీ వృత్తాంతం వల్ల పెద్ద ఉపయోగం లేదని నేను భయపడుతున్నాను. మనం చూద్దాం." సంక్షిప్త లిపిలో వేగంగా ఈ విధంగా రాయడం ప్రారంభించాడు: "క్లైఇట్ మూడు నెలలలుబియాంకా జైలులో ఖైదీ జీవితం తరువాత బక్కచిక్కి, చినిగిన దుస్తుతో కనుపించాడు.... మాట్లాడడానికి నిరాకరించాడు. అతని అనుభవాల వలన అతని ఇంద్రియాలు మోద్దుబారినట్లు అనిపించింది. ఆటను తన బాధలను గుర్తుపెట్టుకోలేకపోయాడు, పొందికగా మాట్లాదల్కేక పోయాడు. GPU తనకు పెట్టిన హింసను గురించి మాట్లాడడానికి అతను నిరాకరించాడు, ప్లాట్ ఫాం వైపు బిత్తరచూపులు చూడడం ప్రారంభించాడు. అతని ఈ మౌనానికి కారణం ఇంకా కొంతమంది అతని మిత్రులు లుబియాంకాలో ఉండడమే కారణంలాగా కనుపిస్తున్నది. ఇది ఎలాఉంది?"

నేను నా బుజాలు ఎగురవేశాను. "నా ప్రియమైన సహకారుడా నీవు ఒక చిన్న వ్యక్తివి. మే అధికారులు మిమ్మల్ని ఇలా రాయమని అడిగారు. నీవు ఆవిధంగానే నీవు ఇవ్వాలి. నానుండి అటువంటిదేమీ ఆశించవద్దు."

తడబాటుతో అతను తన చిరు పుస్తకాన్ని మూసివేశాడు.తన టోపీని ఎత్తిపట్టుకుని వేగంగా వెళ్ళిపోయాడు.

# అనుబంధం 1

# (మాస్కో విచారణలపై క్లైఇస్ట్)

పార్లమెంటు సభ్యులందరూ, సెనెటర్లు, స్థానిక మేయర్లు మరియు జిల్లా పరిపాలనా యంత్రాంగ అధిపతులు, భూస్వాములు, వ్యాపారులు, న్యాయవాదులు, పూజారులు, పోలీసులు, మార్క్సిస్ట్ఏతర మేధావులూ తదితరులతో కూడిన  NKVD నిర్బంధించ దలచినవారి జాబితా(బాల్టిక్ దేశాలలో) SS మరియు గెస్టపోల జాబితాలను పోలిఉంటుంది.  సంక్షిప్తంగా చెప్పాలంటే ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే ఎవరినైనా అరెస్టు చేసి కజకస్తాన్, సైబీరియా బీడు భూములకు పంపేవారు. అయినప్పటికీ, నాజీల మాదిరి కాకుండా, తమ సహచర సోవియట్ పౌరులకు భిన్నంగా తమ బాధితులను చూడలేదని సోవియట్ అధికారులు నిజాయితీగా వాదించవచ్చు.

ఆంథోనీ మరియు డేవిడ్ ఫిషర్ల రచన "The Deadly Embrace. New York: Norton, 1988, p. 360", మరియు "ఆశ్చర్యకరంగా, నిజానికి నన్నెప్పుడూ కొట్టలేదు....  Kuusinen, Aino. The Rings of Destiny. New York: Morrow, 1974, p. 147" లు చదవండి.

నెల తరవాత నెల నన్ను ప్రశ్నించిన రెండు సమయాలలోనూ బెదిరింపులు, అవమానాల గురించి నేను విన్నప్పటికీ, విచారణలు సుదీర్ఘంగా ఉంది అలసట కలిగించేవే అయినప్పటికీ నన్నెప్పుడూ క్రూరమైన శారీరక హింసలకు గురి చెయ్యలేదని నేను నమోదు చెయ్యాలి. Kuusinen, Aino. The Rings of Destiny. New York: Morrow, 1974, p. 197

అది "పోలీసు రాజ్యం" కాదని నా అనుభవం నిజంగా చెబుతున్నది. నా కాలంలో GPU ఎంతగా భయపడవల్సిందో అంతగా గౌరవించా తగినది. సాధారణ పట్టణ పోలీసులంటే భయమూ లేదు, గౌరవమూ లేదు, కానీ జాలిపడేవారు. రెండు సార్లు అదేసన్నివేశాన్ని నేను చూశాను: ఒక పౌరుడు ఒక పోలీసును పడగొట్టాడు; ప్రక్కన నిలబడి ఉన్నవారు (ప్రేక్షకులు) అతని సహాయానికి వచ్చారు; మరొక పోలీసు  సంఘటనా స్థలానికి వచ్చేవరకు దాడి చేసిన వ్యక్తిని పట్టుకొని ఉన్నారు; ఆ ఇద్దరు చట్ట పరిరక్షకులూ అపరాధిని, అతని చేతులు మెలితిప్పకుండానే  స్టేషన్ కు తీసుకు వెళ్ళారు. మరొక సమయంలో ఒక పోలీసు ఇద్దరు తాగుబోతు యువకులకు సలహా ఇచ్చాడు, వారిలో ఒకడు ట్రాఫిక్ ను నియంత్రించే సంజ్ఞలను అనుకరించి "కామ్రేడ్ రెగ్యులేటర్ మీరు ట్రాఫిక్ ను నియంత్రించండి, మాకు ఇబ్బంది కలిగించాకండి" అని అరచాడు! చుట్టుప్రక్కల వారి (అపహాస్యపు)నవ్వుల మధ్య "సరే మంచిది పిల్లలూ  మీరు ఇంటికి పొయ్యి నిద్రపోండి" అని సమాధానం ఇచ్చాడు ఆ పోలీసు.

... ఏమైనప్పటికీ, తదనంతరం ఒక సందర్భంలో స్త్రీ, పురుషుల పెద్ద సమూహాన్ని ఒక మందలాగా మోటుగా వీధులలో నడిపించుకొని సైనికులు తీసుకొని వెళ్లడాన్ని చూసి నేను దిగ్భ్రాంతికి గురయ్యాను. వారంతా నేరస్తులని నమ్మడం నాకు కష్టం అయ్యింది. సోవియట్ యూనియన్లో ప్రజలకు భౌతిక హానికి కల్గించడం, కొట్టడం, లేదా చిత్రహింసలకు గురిచేయ్యడం జరుగుతున్నదని అప్పుడుచ, ఆ తరువాత చాలాకాలం పాటు నేను నమ్మలేక పోయాను. సాధారణంగానూ తీవ్రంగానూ ఖండిస్తున్న దానికి విరుద్ధంగా నేను కనుగొన్న ప్రతి చోటా ప్రబలంగా ఉన్న శారీరక హింస ఉంది. తిట్టుకోవడాలు,

తగవులాటలూ ఘోరంగానే ఉండేవి కాని అవి కొట్టుకునే దాకా వచ్చేవికావు;దీనిని "సభ్యతలేకపోవడంగా" భావించేవారు. మొండిగా ఉండే పిల్లలలో పాఠశాల క్రమశిక్షణ నిర్వహణ అంట క్లిష్టం గాని మకేఎవ్కాలో, ఒక ఉపాధ్యాయుడు ఒక బాలుడిని తతగతి గదిలో ఒక మూల మోకరిల్లమని ఆదేశిస్తే, అది ఒక పెద్ద బహిరంగ కళంకం. నేను తూర్పున నివసించి పని చేసినప్పుడు ఈ క్రూరత్వపు ముసుగు వెనుక ఉన్న మానవ ముఖాన్ని(హృదయాన్ని) నేను గుర్తించాను. Blumenfeld, Hans. Life Begins at 65. Montreal, Canada: Harvest House, c1987, p. 167

# సోవియట్ జైళ్ళు నివాస యోగ్యమైనవి

సోవియట్ యూనియన్లోని జైలు అనుభవాలపై కడు చేదు కథనాలు ఈ ప్రాథమిక నిర్బంధ జైళ్ళ గురించి వ్రాశారు. ఈ కథనాలు GPUయొక్క కొన్ని పద్ధతులపై న్యాయమైన నేరారోపణ చేస్తూ ఉన్నప్పటికీ, రష్యన్ రాజకీయ వ్యవస్థపై తీర్పు చెప్పడానికి అవి సరైన ఆధారాలు కాదు. ప్రపంచ వ్యాపితంగా ఉన్న తాత్కాలిక జైళ్ళు అన్నిటిలోనూ ప్రమాణాలు సగటు జైలు ప్రమాణాలకన్నా తక్కువగానే ఉంటాయి.

మాస్కో. లెనిన్ గ్రాడ్ల లోని పెద్ద జైళ్ళు బుటిర్కి మరియు స్పాలెర్నాలు కూడా చాలా మంచివి. నిజానికి రాజకీయ ఖైదీల జైలుగా జార్ చక్రవర్తుల నిర్మించిన  స్పాలెర్నాను తరచుగా రద్దీగా ఉన్నప్పటికీ "ప్రపంచం లోని ఉత్తమ జైళ్ళతో" పోల్చవచ్చు.  భౌతిక దృక్కోణం నుండి చూసినప్పుడు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఎక్కడా కూడా ఇంతకన్నా మంచి జైలును చూసినట్లు నాకు గుర్తు లేదు. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 241

జార్జియా నుండి లెనిన్ గ్రాడ్ వరకూ ఒక డజను పైగా అన్ని రకాల జైళ్ళకు నేను వెళ్లాను, ఇంగ్లండుతో తెగతెంపులు చేసుకున్న ఉద్రిక్త పరిస్థితులలో విదేశీ సందర్శకులకు మూసి వేసిన మాస్కో లోని నిర్బంధితుల జైళ్లకు, రాజకీయ కారణాల వలన ఖైదీలను ఏకాంతంలో ఉంచిన జైళ్ళను  తప్ప మిగతా వాటిలో వేటిలోనూ లోపలి వెళ్ళడం లోనూ బయటకు రావడం లోనూ నాకు ఎటువంటి ఇబ్బందీ ఎదురు కాలేదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మాదిరిగానే  వారు పరిశుభ్రత, అమరికలలో భిన్నంగా ఉన్నారు. నేను అమెరికా సంయుక్త రాష్ట్రాలలో చూసిన కొన్నిటికన్నా ఘోరంగా వేటినీ చూడలేదు, మరియు రెండు అమెరికాలోని ఉత్తమమైన వాటిలాగానే శుభ్రంగానూ, సక్రమంగానూ ఉన్నాయి. అయితే సగటున తక్కువ స్థాయిలో ఉన్నాయి, కానీ మొత్తం రష్యన్ జీవన ప్రమాణాలే తక్కువగా ఉన్నాయి. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 244

... ఎక్కువ లేదా తక్కువ  స్వేచ్ఛకు అనుగుణంగా నిలబడగలిగిన వారి సామర్థ్యాన్నిఅధికారులు అంచనా వేసిన దాని ప్రకారం  ఖైదీలను ఒక సంస్థ నుండి మరొక సంస్థకు తరలించడానికి అనువుగా మొత్తం వ్యవస్థను ఎలాస్టిక్ లైన్ లో నిర్వహించారు. ఎక్కడైనా పాలన జైళ్ళలో ఉన్న మాదిరిగానే ఉండే అత్యంత తీవ్రమైన శిక్షావిధానం గల  ఏకాంతవాస జైలునుండి ఒక ఖైదీ స్వేచ్ఛగా ఉండే ఒక సంస్కరణ గృహానికి పురోగమించవచ్చు.  ఈ స్వేచ్ఛాయుత పరిపాలనా విధానం, ఉన్నత స్థాయి సత్ప్రవర్తన గల

ఖైదీకి ప్రతి సంవత్సరం వేతనంతో కూడిన రెండువారాల శలవు, ప్రవర్తన ఉన్నత స్థాయి సత్ప్రవర్తన కన్నా తక్కువ సత్ప్రవర్తన గల ఖైదీకి ప్రతి సంవత్సరం వేతనంతో కూడిన శలవు వారి ప్రవర్తనకు తగ్గట్టు తక్కువ శలవు పొందే విధానం, సోవియట్ జైళ్ళ యొక్క అద్భుతమైన హక్కులకు ప్రతీకగా నిలిచింది. ఈ రెండు వారాల శలవు దినాలను ఖైదీలు ఒక్క మారుగా గానీ లేదా విడతల వారీగా గానీ లేదా "వారాంతాలలో పట్టణాలకు పోవడానికి" గాని వాడుకోవచ్చు. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 245

ఖైదీలుగా ఉన్న రైతులకు, వారు ఇంటికి తిరిగి రావడాన్ని వారి గ్రామ సోవియట్ వ్యతిరేకించకపోతే, పొలం పనులలో తోడ్పడటానికి గాను వేసవిలో జైలు వేతనం లేని మూడు నెలల శలవులు ఇచ్చేవారు. కొంత మంది ఖైదీలను కోపంగా ఉన్న గ్రామస్తులు కూటడం, చంపడం జరిగిన ప్రారంభ ఘటనల తరువాత, పొరుగువారితో వారు (ఖైదీలు) ఇబ్బంది పడకుండా ఉండడానికి, ఇప్పుడు వారి స్వగ్రామ సోవియట్ల అనుమతి అవసరం అయ్యింది. చాలా కొద్దిమంది ఖైదీలు సెలవుల నుండి తిరిగి రావడంలో విఫలమౌతున్నారని అధికారులు చెబుతున్నారు. తిరిగి రాని వారికి మరియు పట్టుబడిన వారికి శిక్షలలో మార్పు(పెంపుదల) ఉండదు కాని వారికి ఇంకా శలవలు ఇవ్వరు మరియు మరింత పరిమితమైన స్వేచ్ఛ ఉన్న జైళ్లకు వారిని తిరిగి పంపవచ్చు. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 246

సాధారణంగా నగరాలలో ఉన్న మధ్యంతర సంస్కరణ గృహాలలో, ఖైదీలకు మరింత స్వేచ్ఛ ఉంది, వారు పని కొరకు బయటకు వెళ్ళవచ్చు, రాత్రి వాటిలో నిద్రపోవడానికి మాత్రమే వారు తిరిగి వస్తున్నారు. కొందరు లోపలనే ఉన్న దుకాణాలలో పనిచేస్తున్నారు; కానీ వారిని కూడా బయటకు పోవడానికి అనుమతిస్తున్నారు. సురక్షితమైన ఉద్యోగం, సౌకర్యవంతమైన వసతి గృహంతో తమకన్నా మెరుగైన జీవితం ఖైదీలు అనుభవిస్తున్నారని భావిస్తున్న నిరుద్యోగ కార్మికుల చేసే అసూయాతో కూడిన వ్యాఖ్యలను నేను లెనిన్ గ్రాడ్ లో విన్నాను! చాలా పెద్ద జైళ్ళతో అనుసంధానించి ఉన్న వ్యవసాయ కాలనీలలో స్వేచ్ఛపై పరిమితులు కనీసంగా ఉన్నాయి. నేను సందర్శించిన లెనిన్ గ్రాడ్ దగ్గరలోని ఒకటి పాత ఎస్టేట్. పొలాలకు, ఆడవులకు, వారు తమ సందర్శకులను చూడాడానికి అనుమతించిన ఒక మెయిలు దూరంలో ఉన్న రైల్వే స్టేషన్ కు కూడా, ఖైదీలు చేస్తున్న రాక, పోకలను ప్రధాన ద్వారం వద్ద పరిశీలించడానికి దాని చ్చుట్టూ ముళ్ళ కంచ వేసిఉన్నది. అక్కడి వాతావరణం అంతా సహజంగాను, నియంత్రణ ఏదీ లేకుండానూ ఉన్నది. వరదే, కాపలాదారులు మగవారితో ఆటలాడుతున్నారు, పొలాల్లోనూ, అడవులలోనూ వారితో(ఖైదీలతో) కలిసి పనిచేసి నిద్రపోతున్నారు. ఈ వ్యవసాయ కాలనీలలో ఉండటానికి అనర్హులుగా నిరూపించుకున్న వారిని గుర్తించి తిరిగి మరింత నియంత్రణ ఉన్న జైళ్ళకుపంపుతున్నారు. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 246

జైలు నడుస్తున్న పద్ధతిలో జైలు లోపల కాపలాదారులకూ, ఖైదీలకు మధ్య సంబంధాలు అసాదారణంగా ప్రజాస్వామికంగా ఉన్నాయి. సమగ్ర స్వయం పాలనా విధానం అమలుచేయ్యడం ఇంకా శైశవ దశలోనే ఉన్నప్పటికీ, జైళ్ళను నిర్వహించడంలో ఖైదీలు చురుకుగా పాల్గొంటున్నారు. జైలులో స్వయంపాలనలో ఖైదీల బాగం ఇప్పటివరకూ, విద్య మరియు వినోద కార్యక్రమాల నిర్వహణకూ, జైలు సహకార దుకాణాలు నడపదానికే పరిమితమై ఉంది.

... నాకు కలిసే అవకాశం ఉన్నమరొక చోట ఎక్కడా కూడా, మరియు నాకున్న ఎదో ఒక అధికారంద్వారా నేను కలిసిన చాలామంది వర్డేన్లకన్నా ఇక్కడ చాలా మంది వార్డెన్లు మరింత అప్రమత్తంగా, తక్కువ అధికారికంగా, ఖైదీలతో సంనిఖిత వ్యక్తిగత సంబంధం కలిగి ఉండడంనన్ను ఆశ్చర్యపరిచింది. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 247

రష్యా జైళ్లలోని గొప్ప మెరుగుదలలో ఒకటి దాదాపు ఖైదీలందరికీ పని అందుబాటులో ఉంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో లాగా బలవంతపు శ్రమ, గుత్త కూలి (కాంట్రాక్ట్ లేబర్) లేదు. వారికి ఇష్టం లేకపోతే పని చెయ్యకుండా ఉండే స్వేచ్ఛ ఖైదీలందరికీ ఉంది. కనీ పని చేసినందుకు ఖైదీలకు వేతనం చెల్లించడం, శిక్షా కాలంలో మూడో వంతు తగ్గింపులు పని చెయ్యడానికి గొప్ప ప్రేరణలుగా ఉన్నాయి. సాధారణంగా వేతనాలు తక్కువగా ఉన్నప్పటికీ, ఖైదీల కుటుంబాలకు మద్దతివ్వడానికి, వారి అవసరాలకు గాను పొగాకు, తేపి పదార్థాలు, వ్రాత సామాగ్రి (స్టేషనరీ), టాయ్లెట్ సామాగ్రి వంటి వాటిన జైలు దుకాణంలో కొనుక్కోవడానికి, విడుదలైనప్పుడు వారికి కొంత సొమ్ము ఇవ్వడానికి సరిపోతుంది. ఏవో కొన్నిటిలో తప్ప జైళ్ళ అన్నిటిలోనూ దుకాణాలలో, వస్త్రాల, పట్టీల, పాదరక్షల, వేగన్ల తయారీ, ముద్రణ రంగాలలో చెయ్యడానికి చాలా పని ఉంది. ప్రభుత్వ శాఖలు కొనుగోలు చెయ్యని సరకులను మార్కెట్లో అమ్మే వారు. లాభాలు జైలు నిర్వహణకు వెళతాయి.

చాలా జైళ్ళలో సాధారణ నేరస్తులైన పురుషులు నాలక్ష్యం గురించి ఆసక్తితో నా చట్టూ గుమిగూడే వారు. జారిస్టు జైళ్ళలో కూడా గడిపిన వారిని గురించి నేను అడిగిన ప్రతి సమయం లోనూ కొంతమంది మాట్లాడారు.సోవియట్ పాలనలో అభివృద్ధి ఏమైనా ఉంటే, వారు గుర్తించిన అభివృద్ధి ఏమిటనే ప్రశ్నకు సమాధానంగా అటువంటి ప్రశ్న అడిగినందుకు సాధారణంగా నవ్వేవారు. " వాస్తవానికి ఈ పాలన బాగుంది", "మేము పొగ త్రాగావాచ్చు, మేము చర్చికి పోవలాసిన పనిలేదు, మేము ఎప్పుడు కలవాలనుకుంటే అప్పుడు వార్డెన్ ను కలవవచ్చు, మాకు వేతనం సలవాలు ఇస్తున్నారు అని ఒకతను చెప్పాడు." Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 248

... అయితే జైలులో చేసిన నేరానికి తాత్కాలికంగా తప్ప రష్యాలో ఏకాంత ఖైదు లేదు. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 249

సోవియట్ పాలన, రాజకీయంగా, ఆర్థికంగా విభేదిస్తున్న ప్రతిపక్షం పట్ల కఠిన విధానాన్ని అనుసరిస్తూనే, ఒకే గదిలో ఏకాంతంగా నిర్బంధించే జారిస్టు వ్యవస్థను, సైనిక కోతల లోని నేలమాళిగలను, కొరడాలతో కొట్టడం, బలవంతపు శ్రమ చేయించడం వంటి వాటిని రాద్దుచేయ్యడంలో చెప్పుకోదగ్గ ప్రగతిని సాధించింది... ప్రవాస వ్యవస్థ జార్ ప్రభుత్వాల క్రింద కంటే చాలా చెడ్డ గానూ బహుశా అధ్వాన్నంగానూ ఉన్నది. రాజకీయ ఖైదీల పరిస్థితులు చెడ్డగా ఉన్నప్పటికీ నిస్సందేహంగా మెరుగుపడ్డాయి. ఇతర దేశాలతో పోల్చినప్పుడు ఇది చాలా విషయాలలో బాగా ఉంది. బాగు అంటే ఉదాహరణకు, భౌతికంగా అమెరికాలోని జైళ్ళ పరిస్థితి సగటున మెరుగ్గా ఉన్నప్పటికీ, రాజకీయ నేరస్తులకీ, సాధారణ నేరస్తులకీ మధ్య ఎటువంటి వ్యత్యాసాన్నీ చూపని అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని సాధారణ ఖైదీల విషయం. కానీ ప్రజల జీవన ప్రమాణాలతో పోల్చి చూచినప్పుడు

మనలాగే జైళ్ళు చాలా ఉన్నత స్థాయిలో ఉన్నాయి. రాజకీయ ఖైదీలు గౌరవప్రదమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని చెబుతున్న యూరపులోని ఇతర ప్రాంతాలలోని రాజకీయ జైళ్ళు చాలా ఘోరంగా ఉండడాన్ని నేను చూశాను. Baldwin, Roger. Liberty Under the Soviets, New York: Vanguard Press, 1928, p. 252

[1938, మార్చి 3, "జపాన్-జర్మనీ-ట్రాట్స్కీయిస్టు ఏజంట్ల విచ్ఛిన్నకర చర్యలు, దృష్టి మళ్లింపు, గూఢచార కార్యకలాపాల నుండి గుణపాఠాలు" పై 1937, ఫిబ్రవరి-మార్చి కేంద్రకమిటీ ప్లీనం తీర్మానం.]

దోషులుగా నిర్ధారించిన ట్రాట్స్కీయిస్టులకు, జినోవీవిస్టులకు, మితవాదులకు, సోషల్ రివల్యూశనరీలకు, సోవియట్ అధికారానికి విద్వేషపూరిత శత్రువులైన మరి ఇతరులకు సంబంధించినంత వరకు USSR యొక్క NKVD స్థాపించిన జైలు విధివిధానాలు మరింత భరించశక్యంకానివి. రాజకీయ ఒంటరి జైళ్ళు అని పిలుస్తున్న USSR యొక్క NKVD ఆదేశాల క్రింద ఉన్న జైళ్ళలో ఒక నియమంగా ఈ ప్రజా కంటకులైన శత్రువులందరినీ ఉంచేవారు. ఈ ఒంటరి జైళ్ళలోని పరిస్థితులు ప్రత్యేకమైన అనుకూలత కలిగి ఉన్నాయి. ఈ జైళ్ళు, జైళ్ళ కంటే బలవంతపు విహార గృహాలను పోలి ఉన్నాయి.

ఈ రాజకీయ ఒంటరి జైళ్లలో ఖైదీలకు ప్కరితో ఒకరు సన్నిహితంగా ఉండే, దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిస్థితులపై చర్చించుకోవడానికి, వారి సంస్థల ద్వారా సోవియట్ వ్యతిరేక కార్యకలాపాల నిర్వహణకు ప్రణాళికా రచన చేయడానికి, మరియు బయటి వ్యక్తులతోటి సంబంధాలను కొనసాగించడానికి అవకాశం లభించింది. సాహిత్యాన్ని, కాగితాన్ని, వ్రాత పరికరాలను యధేచ్ఛగా వినియోగించుకోవడానికి, పరిమితిలేని ఉత్తరాలను, టెలిగ్రాములను అందుకోవడానికి, వారి వ్యక్తిగత అవసరాలను పొందడానికి, వాటిని వారి జైలు గదిలో ఉంచుకోవడానికి, వారికి అధికారికంగా లభించే ఆహారంతో పాటు బయటి నుండి ఏ విధమైన సరకులు ఉన్న పాకెట్లయినా, ఎంత (సంఖ్యలో) మొత్తంలో అయినా తెప్పించుకునే హక్కును కల్పించారు. Getty & Naumov, The Road to Terror. New Haven, Conn.: Yale Univ. Press, c1999, p. 423

[1939,జూన్ 10నాటి NKVD క్యాంపులను గురించి కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ యొక్క పోలిట్ బ్యూరో ప్రోటోకాల్ #3 నుండి సంగ్రహణ]

2. అధిక ఉత్పత్తిని సాధించిన ఉత్తమ కార్మికులకు తిను భండారాల మరియు పోషకాహార సరఫరాలో మెరుగుదల, ఈ కేటగిరీకి చెందిన ఖైదీలకు అదనపు ఆర్థిక ప్రోత్సాహకం, శిబిర నిర్వహణలో వెసలుబాటు, జీవన ప్రమాణాల మెరుగుదల శిబిరాలలో ఉత్పాదకత పెంచడానికి ప్రధాన ప్రోత్సకాలుగా ఉండాలి.

3. ఆదర్శ ప్రాయమైన పనివాళ్లమని తమను తాము నిరూపించుకున్న, సుదీర్ఘ కాలంలో అధిక స్థాయిలో పని చేసి చూపిన కొందరు ఖైదీలకు, శిబిర పర్యవేక్షకుడు మరియు శిబిర రాజకీయ విభాగ పర్యవేక్షకుడు ప్రత్యేక విజ్ఞాపనను పంపినప్పుడు NKVD యొక్క కొల్లీజియం లేదా. NKVD యొక్క ప్రత్యేక బోర్డ్ ఆ ఖైదీలను పరిశీలనాత్మకంగా విడుదల చెయ్యవచ్చు...

4. ఏ ఉత్పాదక పనిలో అయినా శిబిరంలోని పనివారియొక్క శారీరక బలాన్ని గరిష్టంగా

ఉపయోగించుకునే విధంగా శిబిరంలో పనిచేసే వారికి ఆహారం, పనిబట్టలు ఉండాలి. Getty & Naumov, The Road to Terror. New Haven, Conn.: Yale Univ. Press, c1999, p. 549

కొలిమ ప్రాంతంలో ప్రకృతి కఠినంగా ఉండడంతో, 1932-1937 సంవత్సరాలలో దాల్స్ట్రోయి శిబిరాలలో కొంతమంది మరణించారు. పది సంవత్సరాల శిక్షను 2 లేదా 3 సంవత్సరాలకు తగ్గించడానికి, అద్భుతమైన ఆహారం మరియు దుస్తులు, శీతాకాలంలో నాలుగు నుండి ఆరు గంటల పనిదినం, వేసవిలో పది గంటల పనిదినం, ఖైదీలు తమ కుటుంబాలకు సహాయ పడఘానికి, విడుదలైనప్పుడు తగిన నిధులతో ఇంటికి తిర్గి వెళ్ళడానికి అనువుగా మంచ్ వేతనం వగైరాలను అమలు జరిపే పరిశోధనా వ్యవస్థ ఒకటి అక్కడ ఉంది. కొలిమ శిబిరాలలో ఒక దానిలో మాజీ అధిపతిఅయిన వ్యక్తిన్ వ్రాసిన పుస్తకంలోనే కాక షలమోవ్'స యొక్క  కొలిమ శిబిరాల కథలలో కూడా ఈ వాస్తవాలను చూడవచ్చు. . Medvedev, Roy. Let History Judge. New York: Columbia University Press, 1989, p. 508

లుబియాంకాలోని నా USSRలో నేను ఉన్నంత కాలమూ నేనున్న నా  జైలుగది అత్యంత సుబ్రమైనదనీ, ఆహ్లాదకరమైనదనీ నేను చెబితే నేను అతిశయోక్తులు చెప్పడం లేదు. Edelman, Maurice. G.P.U. Justice. London: G. Allen & Unwin, ltd.,1938, p. 73

మమ్మల్ని చూసుకుంటున్న విధానంపై మేము చాలా అరుదుగా ఫిర్యాదు చేశేవాళ్ళం. మాకిచ్చే ఆహారం బఠాణీలు మరియు కేబేజీ లేదా బంగాళ దుంపలు, మాంసం రొట్టె లేదా చేపలు రొట్టె మార్చి మార్చి ఇస్తూ మార్పులేనిదిగా ఉండేది, కానీ ఒకరి ఆకలిని తీర్చడానికి ఎల్లప్పుడూ సరిపోతుంది. టీ అప్పుడప్పుడూ వేడిగా ఉండేది కాదు కానీ మా ఫిర్యాదుపై దీనిని సరిచేసేవారు. మాగది సరిపడా వేడిగా ఉండేది, అదనంగా మాకు నాలుగు సన్నని దుప్పట్లు సరఫరా చేశారు. Edelman, Maurice. G.P.U. Justice. London: G. Allen & Unwin, ltd.,1938, p. 106

లుబియాన్కాలో మాదిరిగానే బుతిర్కీలో కూడా వైద్య పరీక్షలు క్రమబద్ధంగా జరిగాయి. ప్రతి రోజూ షుమారు 9:30కి, మగ నర్సులుగా శిక్షణ పొందుతున్న జైలు శిక్షా విభాగం నుండిఖైదీలు   ఇద్దరు సహాయకులుగా వెంటరాగా వైద్యుడు ప్రతి గదికీ  తనిఖీ చేసివచ్చేవాడు. వైద్యుడు వేసే సాధారణ ప్రశ్న “రోగులెవ్వరన్నా ఉన్నారా?” గది నలుమూలల నుండి వెంటనే ఖైదీలు చొచ్చుకు వస్తారు.  కొందరు ఖైదీలు తల నొప్పి అనీ, ఇతరులు మలబద్ధకం అనీ, కొందరు అతిసారం (నీళ్ళ విరోచనాలు) అని, మరియు ఒక డజను రోగాలను గురించి ఫిర్యాదు చేసేవారు. సాదా దుస్తులలో ఉన్న వైద్యుడు వీటన్నిటినీ మంచి హాస్యంగా స్వీకరించి, దొంగారోగులు ఉండడం నిత్యకృత్యం అయినా కూడా  దొంగ రోగులని ఎవ్వరిపైనా అభియోగం చెయ్యలేదు కదా, వేగంగా, ఖచ్చితంగా రోగ నిర్ధారణ చేసి,  వైద్య సలహా ఇచ్చి పంపేవాడు. అతనిని దొంగ రోగులెవ్వరూ  మోసం చెయ్యలేదు, నిజమైన వ్యాధిగ్రస్తుని ఫిర్యాదును అతనెప్పుడూ తిరస్కరించా లేదు. Edelman, Maurice. G.P.U. Justice. London: G. Allen & Unwin, ltd., 1938, p. 163

... జైలులో సాపేక్షంగా స్వేచ్చను అనుమతించినప్పటికీ తప్పించుకునే ప్రయత్నాలు చాలా తక్కువగా ఉండడం ఆసక్తికరంగా ఉంది. కటకటాల కంటే ప్రభావావంతమైన నిరోధకం ఖచ్చితంగా పట్టుబడతామ మనే భయం. సోవియట్ జైళ్ళలో  తాత్కాలిక విడుదలలో ఉన్నామనే భావన కూడా

ఉంది. ఎంత మూల్యమైనా చెల్లించి తప్పించుకోవాలని వేరే చోట ఖైదీలలో కనిపించే కశిని ఈ భావన తగ్గిస్తుంది. Edelman, Maurice. G.P.U. Justice. London: G. Allen & Unwin, ltd.,1938, p. 165

పోలీసులకు సమాచారం చేరవేసే వారి సమశ్య ఉన్నప్పటికీ (జైలులో) ఖైదీల మధ్య సంబంధాలు, ప్రత్యేకించి మాస్కో జైలులో బాగానే ఉన్నాయి. దయా మరియు స్వలాభాన్ని వదులుకున్న అసంఖ్యాకమైన కేసులను ఉదాహరించారు, ఒక ఖైదీ (ఒక హంగరీ దేశ కమ్యూనిస్టు నివేదించాడు) మరింత అధ్వాన్న మైన పరిస్థితులలో తిరిగివచ్చినప్పుడు 25మంది ఖైదీలు ఉండడానికి అనువైన గదిలో 275మంది కుక్కబడినప్పటికీ వారందరూ, 24గంటలు పడుకోవడానికి మంచం అతనికి ఇచ్చారు, తమ రేషన్ నుండి అతనికి అదనపు చక్కర ఇచ్చారు.

పార్టీకి విశ్వాసపాత్రులుగా ఉన్న పార్టీ అధికారులు, జరుగుతున్నదేమిటో స్టాలిన్ కు గానీ, పొలిట్ బ్యూరోకు గానీ తెలవదనీ లేదా ఈ నిర్ణయాలపై తీర్పు ఇవ్వడానికి తాము అర్హులం కాదనీ, ఒప్పుకోలుతో సహా పార్టీ నియమాలను పాటించవలసిన కర్తవ్యం తమపై ఉందనే అభిప్రాయాన్ని కలిగి ఉన్నారని ఖైదీలందరూ చెప్పిన సందర్భాలు ఉన్నాయి...

పోగాత్రాగాదాన్ని అనుమతించారు. ఆటలన్నిటినీ నిషేదించారు...

మాస్కోలోని రెండు జైళ్ళు లుబియాంకా & బుట్యర్కలలో పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. (ఎజోవా యొక్క అధికారం మేరకే అయినప్పటికీ, వాటిని నిషేదించినట్లు కనపడుతున్నది). మహా కావ్యాలు, అనువాదాలు, చరిత్ర పుస్తకాలు, శాస్త్రీయ గ్రందాలతో ఈ గ్రంధాలయాలు చాలా మంచివి, బ్రిటిష్ జైళ్ళ కన్నా, ఆస్పత్రులు, (క్రూయిజ్ లైనర్ల)నౌకల కన్నా బాగా ఉన్నట్లు ధ్వనిస్తున్నది. బుట్యర్క ప్రత్యేకించి చాలా మంచిది. దీనికి కారణం ఈ జైలును జారిస్టు పాలనలో రాజకీయ ఖైదీలను ఉంచడానికి వాడడమూ, పెద్ద ఉదారవాద ప్రచురణ సంస్థలు తమ పుస్తకాలను ఈ జిల్లకు ఉచితంగా ఇవ్వడమూను. లుబ్యాంకా జైలులోని గ్రంధాలయం లోని పుస్తకాలలో చాలా భాగం ఖైదీలనుండి స్వాధీనం చేసుకున్నవే. Conquest, Robert. The Great Terror. New York: Oxford University Press, 1990, p. 266

ఒక ప్రత్యేక తరగతికి చెందిన అరడజను “రాజకీయ ఏకాంత జైళ్లు” ముఖ్యంగా, సుజ్దాల్, వెర్ఖ్నే-ఉరల్స్క, యరోస్లావ్ల్, మరియు అలెగ్జాన్డ్రోవ్స్క ల వద్ద ఉన్నాయి. ముఠాలు కట్టే కంయునిస్టులను, ఇతర అతివాద రాజకీయ నాయకులను ప్రజల నుండి దూరంగా ఉంచడానికి ఇవి తులనాత్మకంగా మానవీయ పద్దతులని భావించిన(సోవియట్) పాలన యొక్క ప్రారంభ దినాలనుంది ఇవి ఉన్నాయి. 1930ల ప్రారంభంలో కూడా ఈ జైళ్లలో ఖైదీలను చూసే విధానం మానవీయంగా ఉండేది.

లుబ్యాంకాలో నల్లూ లేవు, సాధారణంగా నల్లులు పుష్కలంగా ఉన్నప్పటికీ కీవ్ జైళ్లలో నల్లులు లేవని చెప్పారు... లుబ్యాంకాలో నడవలు (కారిడార్లు) శుభ్రంగానూ, ఫినాయిల్ మరియు క్రిమిసంహారక మందుల వాసనలతో ఉన్నాయి. Conquest, Robert. The Great Terror. New York: Oxford University Press, 1990, p. 268

మరియు నిజానికి చాలాకాలం నుండి ప్రత్యామ్నాయ సోవియట్ కథనం ఉంది. అధిక లబ్దిని

కలిగించే దిద్దుబాటు కార్మిక సంస్థలు అక్కడ ఉన్నమాట నిజం. వాటి పని విధానాన్ని వైట్ సీ కెనాల్ మరి ఇతర చోట్ల ఏ విధంగా ఖైదీలను సంస్కరించారో చూపించిన పోగోడిన్ యొక్క నాటకం “ద అరిస్టోక్రాట్స్” వంటి రచనలలో చూడవచ్చు. శ్రమ ద్వారా సంస్కరించిన బందిపోట్లకు, దొంగలకు, మరియు విచ్ఛిన్నకారులైన ఇంజనీర్లకు పోడోగాన్ ప్రాతినిధ్యం వహిస్తాడు. పునరుజ్జీవనం పొందిన ఇంజనీరుగా ఒక ప్రాజెక్టులో ఉత్సాహంగా పనిచేస్తున్న అతనిని అతని ముసలితల్లి సందర్శిస్తుంది. దయార్ద్ర హ్రుదయుడైన ఆ శిబిర ప్రధానాధికారి తన కారును ఆమె అవసరానికి ఉంచుతాడు, ఆమె తనకొడుకు యొక్క ఆరోగ్యకరమైన శారీరక రూపాన్ని చూసి ఆనందిస్తుంది. “నేను పునర్జన్మ ఎత్తాను, నేను పాడుతూ జీవించాలనుకుంటున్నాను” అని ఒకరు పాడుతుండగా “పున్సర్విధ్యగరిపి నన్ను ఎంత అందంగా తీర్చిదిద్దారు” అని ఒక దొంగ వ్యాఖ్యానిస్తాడు. Conquest, Robert. The Great Terror. New York: Oxford University Press, 1990, p. 308

ఏమైనప్పటికీ, శిక్షా స్థలాల స్వంత ప్రాంతంలో గణనీయమైన వాక్స్వాతంత్రం ఉంది:

[సోల్జెనిత్సిన్ యొక్క (ఎ డే ఇన్ ద లైఫ్ ఆఫ్ ఇవాన్ డెనిసోవిచ్) ఇవాన్ డెనిసోవిచ్ జీవితంలో ఒక రోజులో ఒక ఖైదీ ఈ విధంగా చేబుతాడి, “... శిక్షా శిబిరం గురించిన గొప్ప విషయం ఏమిటంటే మీకు చాలా స్వేచ్ఛఉంది. ఉస్తలజామకు వెనక్కు వస్తే, వారికి బయట అగ్గిపెట్టెలు దొరకడం లేదని మీరంటే, వారు నిన్ను డబ్బాలో పెట్టి పదేళ్ళు జైలు శిక్ష వేస్తారు. కాని ఇక్కడ దేనిని గురించి అయినా మీరు తల ఎగరేసి మీ ఇష్టం వచ్చినట్లు ఎంతగా అరచినా లంచం తీసుకుని రహస్యాలు వెల్లడించేవారు కూడా మిమ్మల్ని గురించి చెప్పటాన్ని గురించి ఆలోచించాడు. భద్రతా సిబ్బంది మీ రక్షణ గురించి మిమ్మల్ని గురించి పెద్దగా ఆలోచించరు. మీకున్న సమశ్యల్లా దేనిని గురించి మాట్లాడటానికీ మీకు తీరికలేదు.”] Conquest, Robert. The Great Terror. New York: Oxford University Press, 1990, p. 318

ఒక సమావేశం [సమాచార స్వేచ్ఛలతో కూడిన విధానం అమలిన కాలంలో (during glasnost)]సంస్మరణ కొరకు ఏర్పడిన సంస్థ స్థానిక శాఖ సభ్యుల [స్తాలినిజం బాధితుల జ్ఞాపకార్థం ఒక స్మృతి చిహ్నాన్ని ఏర్పాటు చెయ్యాలని సంతకాలు సేకరిస్తున్న ఒక సమూహం]మరియు MVD(అంతరంగిక భద్రతా వ్యవహారాల మంత్రిత్వ శాఖ) సంస్థల 1930-1940ల మధ్య శిబిరాలలో కాపలా దారులలుగా ఉన్న మాజీ సభ్యుల సమావేశం ఒకటి జరిగింది. శిబిరాలను గురించి పరువు నష్టం కలిగించే వ్యాసాలూ వ్రాసిన రచయితలను కాల్చి చంపాలని ఆ తరువాతి వారిలో (మాజీ కాపలాదారులలో)ఒకరు అరిచారు, వారికి సంఘీభావంగా మరి కొందరు చప్పట్లు చరిచారు. సిబిరాలలోని ఖైదీలు నేరస్తులనీ, రాజకీయ బాధితులు కాదనీ మరికొందరు వాదించారు. ఖైదీలపట్ల అమానవీయంగా ప్రవర్తించిన సందర్భాలు ఎవరికీ గుర్తు లేవు, ఆహారం సమృద్ధిగా ఉంది, వైద్య సదుపాయాలూ బ్రహ్మాండంగా ఉన్నాయి. ఈ సాక్ష్యాలను ఎవరైనా నమ్మితే శిబిరాలలోని పరిస్థితులు శలవలలో సరదాగా తిరిగివచ్చే ప్రాంతాలను పోలి ఉన్నాయి శిబిరాలు. శిబిరాలలో కొందరు చనిపోయింది వాస్తవమే కానీ శిబిరాల బయట కూడా కొందరు చనిపోయారు. Laqueur, Walter. Stalin: The Glasnost Revelations. New York: Scribner’s, c1990, p. 269

[1936, మే 6న జినోవీవ్ జైలులో ఈ విధంగా చెప్పాడు]ఇక్కడ జైలులో నన్ను మానవీయంగా చూస్తున్నారు. ఇక్కడ నాకు వైద్య సదుపాయాలూ తదితరాలు ఉన్నాయి. కానీ నేను ముసలివాడిని,

తీవ్రంగా ఆందోళనకు గురయ్యాను. Radzinsky, Edvard. Stalin. New York: Doubleday, c1996, p. 339

ఆ విధంగా, 1930ల చివరలో వివిధ కారణాల వాళ్ళ శిబిరాలలో చనిపోయిన వారు చాలా తక్కువ, బహుశా 10,000కు మించి ఉండరు. రాత్యేకించి యుద్ధం తరువాత సోవియట్ యూనియన్ గురించి వ్రాసిన గొప్ప కాల్పనిక గాధల ప్రకారం సోవియట్ లోని కార్మిక శిబిరాలు సరిగ్గా హిట్లర్ యొక్క నిర్మూలనా సిబిరాలవంటివే: సోవియట్ కార్మిక శిబిరాలలో ప్రజలు శలభాలలా/ పిట్టల్లా చనిపోయారు. వాస్తవానికి అవి ఇవాన్ దేనిసోవిచ్ లో సోల్జేనేత్సిన్ వర్ణించిన విధంగా ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో (చివరకు, కనీసం శిబిరాలలో ఉన్న వారితో వ్యక్తిగతంగా మాట్లాడగలిగినప్పుడు) చాలా మంది రష్యన్లు దీనిని ధృవీకరించారు... ఇంకా అదనంగా నేను సంభాషణ జరిపిన అందరూ కాకపోయినా చాలా మంది యుద్ధం ప్రారంభమయ్యే వరకు ఖైదీలకు ఇంటి నుండి ఉత్తరాలు, ఆహారపు పొట్లాలు వచ్చేవని ధృవీకరించారు. Werth, Alexander. Russia; The Post-War Years. New York: Taplinger Pub. Co.,1971, p. 30

ఖైదీలు ప్రతి రోజూ రెండు సార్లు నడవటానికి వెళ్ళేవారు, ఇవి శీతాకాలంలో ఒక గంట, వేసవి కాలంలో గంటన్నర సాగేవి. నాలు నుండి ఐదు వార్డుల అంటే 25 నుండి 35 మంది ఖైదీలు ఒక్క మారు వెళ్ళేవారు, నడవడం, సమావేశాలు జరుపుకోవడం, వ్యాయామం చెయ్యడం (ఫుట్ బాల్, టెన్నిస్ లేదా గోరోడ్కి, తొమ్మిది పిన్నుల రష్యన్ ఆట)ఏదైనా వారు కోరుకున్నది చేసుకోవడానికి అనుమతించేవారు. వేసవిలో పూలు, కూరగాయలు పెంచడానికి అనుమతించేవారు. నెలకు రెండుసార్లు ఖైదీలు స్నానాలకు (మన తల స్నానం వంటివి కావచ్చు) వెళ్ళేవారు, అ సందర్భంలో పక్క బట్టలు మార్చే వారు, బాడీ లినెన్ ను ఉతకటానికి పంపేవారు.

జైలులో గణనీయమైన గ్రంధాలయం ఉంది, దానికేంద్రకంగా జారిస్టు జైలు నుండి వారసత్వంగా వచ్చిన (రష్యన్, జర్మన్, ఫ్రెంచ్, ఆంగ్ల సాహిత్య) పుస్తకాలు ఉన్నాయి. చాలా సంపుటాలను, ప్రత్యేకించి సామాజిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, చరిత్ర పుస్తకాలను ఖైదీలు తాము విడుదలై వెళుతున్నప్పుడు బహుమతిగా ఇచ్చినవి; అంటే కాక పరిపాలనా విభాగం అప్పుడప్పుడూ పుస్తకాలు కొనేది. అందువలన ఆండ్రే గైడ్ యొక్క వాయెజ్ ఆ కాంగో అండ్ ట్రావెన్ యొక్క కాటన్ వంటి చాలా కొత్త పుస్తకాలను నేను చదవగలిగాను. మొత్తం మీద గ్రంధాలయం బాగానే ఉంది. అవే కాక కొంతమంది ఖైదీలు తమతో అద్భుతంగా ఎంపిక చేసిన స్వంత పుస్తకాలను, తరచుగా రెండు వందల నుండి మూడు వందల వరకు సంపుటాలను తెచ్చేవారు. నిర్దిష్ట సంఖ్యలో ఖైదీలు తమ బందువులు పంపిన పుస్తకాలను కలిగి ఉన్నారు. ఈ సంపుటాలను వాటి స్వంత దారులే కాక వాటి స్వంత దారుల వార్డు లోని సహచరులూ, పక్క వార్డులలో ఉన్న వారూ ఒకే విధంగా పంచుకుని చదువుకునే వారు. అంతేకాక USSRలో ప్రచురించే ఏ పత్రికనైనా కొనుక్కునే హక్కు ఖైదీలకు ఉంది. .... విదేశీ పత్రికలకు సంబంధించి కమ్యూనిస్టు పార్టీల కేంద్ర పత్రికలు, ద రోటే ఫహ్నే, ఐ హ్యూమనైట్ అండ్ ద డైలీ వర్కర్ లను మాత్రమే, జైలు ఒక అంతస్తుకు ఒకటి మాత్రమే అనుమతించేవారు...

అటువంటి పరిస్థితులలో కావలసినంత పఠనా సామాగ్రి అనుబాతులో ఉండడం తగినంత శారీరక వ్యాపకం కాదు. ఖైదీలలో ప్రధానంగా విద్యావంతులైన వారు జైలు లోని వార్తా పత్రికల, వ్యాసాల

సంపాదకత్వ, ప్రచురణ, సమావేశాల నిర్వహణ, చర్చలు వంటి రాజకీయ కార్యకలాపాలకు తమ శక్తినంతా వెచ్చిస్తున్నారు. వెర్ఖ్నే-ఉరల్స్క్ రాజకీయ ఏకాంత జైలు దాని లోని 250 మంది రాజకీయ ఖైదీలతో నిర్మితమైన సామాజిక, రాజకీయ శాస్త్రాల నిజమైన విశ్వవిద్యాలయం – USSR లోని ఏకైక స్వతంత్ర విశ్వవిద్యాలయం.

ఒక ముఖ్యమైన ప్రసన ఖైదీల మధ్య సమాచార మార్పిడి. సమాచార మార్పిడిని నిషేదిన్చినప్పటికీ, వాస్తవానికి జైలు అధికారులు కొంతమేరకు సహిస్తున్నారు. "అంతర్గత తపాల సేవలకు" సంబంధించి నిరంతరం పోరాటం జరుగుతున్నది, కనీ పార్టీలు రెండూ కొన్ని అంగీకృత నిబంధనల ప్రకారం ఈ ఆట ఆడాయి. జైలు లోని ప్రతి అంతస్తులోనూ ఉన్న నాలుగు లేదా ఐదు వార్డుల మధ్య సమాచార పంపిణీ సహజంగానే సులభం. వేర్వేరు అంతస్తులలోని వార్డుల మధ్య నిట్టనిలువు సమాచార పంపిణీ తక్కువ సులభంగా ఉంటుంది. అవి ఒకే విధంగా జరుగుతూనే ఉన్నాయి. ఒక సంకేతం వచ్చిన వెంటనే సమాచార పత్రాలు ఉంచిన ఒక సంచి పై అంతస్తు నుండి క్రిందికి దించుతారు. వర్డార్ల వద్ద పొడుగాటి కర్రలు ఉన్నాయి, ఈ సంచులను వాటి ద్వారా అడ్డుకోవడానికి వారు ప్రయత్నించేవారు. కిటికీలన్నిటినీ నిరంతరం కాపలా కాయడం అసాధ్యమైనందున, వార్డర్లు వాడే కర్రలను తమ వద్ద ఉన్న కర్రలతో తప్పించే ధైర్యం ఖైదీలకు ఉన్నదున చాలా అరుదైన సందర్భాలలో మాత్రమె వారు విజయవంతంయ్యేవారు. సంచిని తీసుకున్నప్పుడు లేదా మళ్ళీ పైకి పంపిన వెంటనే విజయం సాధించాలని ఆటయొక్క నియమాలు డిమాండు చేశాయి. కిటికీలకు ఉన్న కడ్డీలు ఈ విన్యాసాలన్నిటినీ అనుమతించేటంత ఎడంగా ఉన్నాయి. Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 202-203

మా బ్యారక్ జైలు విశిష్టత ఏమిటంటే, ఎవరైనా స్వేచ్చగా ఉన్నట్లు వివిధ బ్లాకులకు చెందిన గణనీయమైన సంఖ్యలోనో ఖైదీలతో ఎవరైనా గంటల తరబడి కూర్చిని మాట్లాడవచ్చు – లేదు ఇంకా స్పష్టంగా చెప్పాలంటే,USSRలోని స్వేచ్చగా ఉన్న పౌరులు స్పష్టత అంటే మరింతగా భయపడున్నందున, స్వేచ్చగా ఉన్న పౌరుల కంటే ఎక్కువ స్వేచ్చగా ఖైదీలు ఉన్నారు. మా చర్చలు రెండు తోటలలో, మూడు యార్డులో జరిగేవి. ఎవరైనా ఒకరు పొరుగువారి గదిలోకి వెళ్ళవచ్చు, ఆసుపత్రిని, సాంస్కృతిక సంస్థలున్న గదిని సందర్శించవచ్చు, వివిధ నడవాలలో షికారు చెఊఅవక్చు.

జైలు గ్రందాలయంలోకి చూస్తే ఐదు నుండి పదిమంది పాఠకులను, ఇద్దరు లేదా ముగ్గురు సహాయకులను, అందరూ మా మనుషులే అంటే ఖైదీలను చూడడం ఖాయం. అక్కడ ఒకరు ఉంది మెదడుకు మెటా వెయ్యవచ్చు...

ప్రతి జైలు గదికీ వారానికి రెండు పుస్తకాలను జైలు నిబంధనలు అనుమతించేవి. వారంలో పుస్తకాలను జైలు గదుల మధ్య మార్పిడి చేసుకోవచ్చు. జైలు లోపల పుస్తకాలను పంపిణీ చెయ్యడానికి స్వేచ్చ ఉన్నవారు గ్రంధాలయానికి వెళ్లి పుస్తకాలను బయటకు తేవచ్చు...

గ్రంథాలయంలో చాలా (కోర్సులను) పాఠ్యాంశాలను నిర్వహించేవారు. చదువురాని వారికి చదవడం, వ్రాయడం నేర్పారు, చదువుకున్న వారికోసం అంకగణితం, భూగోళం, సహజ శాస్త్రాలలో (కోర్సులు) పాఠ్యాంశాలు ఉండేవి. ప్రత్యేకంగా ఇందు కోసం ముద్రించిన పాఠ్యపుస్తకాలను ఉపయోగించేవారు. నేను వాటిని పరిశీలించాను. కొన్నిటిని రేఖా చిత్రాలతో ఆసక్తికలిగించే విధంగా

వ్రాశారు. విద్యార్థులూ, అధ్యాపకులూ ఇరువురూ ఖైదీలే. అంకగణితాన్ని విప్లవం తరువాత సోవియట్ సంస్థలో (బుక్ కీపర్ గా) జామా ఖర్చులు వ్రాసే గుమస్తాగా పనిచేసిన మాజీ ఉక్రెయిన్ వ్యాపారి అయిన ఒకమోస్తరు వృద్ధుడు బోధించే వాడు...

మాకు ఒక డ్రామా సర్కిల్, ఒక ఆర్కెష్ట్రా, మరియు ఒక స్నేమా షో కూడా ఉన్నాయి. సోవియట్ యూనియన్లో "సాంస్కృతిక కార్యకలాపాలు" అని పిలుస్తున్న వీటన్నిటి కోసం ఆరు నుండి ఎనిమిది పెద్ద గదులంతా స్థలాన్ని ఆక్రమించే, మొత్తం ఒక బ్లాక్ అంతటినీ కేటాయించారు. వాటిలో సగాన్ని సాంస్కృతిక కార్యకర్తలూ, సంగీత కళాకారులూ ఆక్రమించారు. జైలు గదులలోని మంచి గదులు అవి. . Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 353

ఇర్కుట్స్క్ జైలులో నేను జరిపిన చాలా సమావేశాలు, సంభాషణలు నాకు సోవియట్ జీవిత వాస్తవాలను తిరిగి నేర్పాయి... బహిష్కరణకు గురైన తరువాత కన్నా జైలులోనే నేను స్వేచ్ఛగా ఉన్నానని ఆ తరువాత అనుభూతి పొందాను. జైలులో నేను అనుభవించిన స్వేచ్ఛ నుండే కాదు, దేశం యొక్క సజీవ స్ఫూర్తిని తమతో తీసుకువస్తున్న వేలాది ఖైదీల నిరంతర ప్రవాహం ద్వారా బయట ప్రపంచంతో నాకు స్వేచ్ఛాయుతంగా ఏర్పడిన సంబంధాల ద్వారాకూడా నాలో ఈ సంచలనం తలెత్తింది.

బయట ప్రపంచంతో ప్రత్యక్ష సంబంధానికి కొదువలేదు. బయట సంస్థలలో వ్యక్తిగతంగా పనిచేసే వారు లేదా బంధువులను సందర్శించదానికి అనుమతి పొందిన వారు మాలో కొద్ది మంది ఉన్నారు. వారు జైలుకు తిరిగి వచ్చినప్పుడు వారు ఏ శోధనకూ గురికానందున వారిద్వారా ఉత్తరాలు అందుకోవడం, పంపడం సాధ్యమయ్యేది. అధికృత ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా అక్కడ ఉన్నాయి. పరిపాలనా విభాగ కార్యాలయం ప్రక్కన జైలులో పోస్టు ఆఫీసు కూడా ఉంది, సాధారణ తపాలా లావాదేవీల కొరకు అది మాకందరికీ తెరిచే ఉంది. సెన్సార్ విధానం రూపంలో తప్ప ఆచరణలో లేదు. ఈ జైలు GPU జైలు కాదు, అంటే డ్రకోనిక్ తీవ్రతతో ఉన్న రాజకీయ ఖైదు, కానీ పీపుల్స్ కమిస్సరిఎట్ ఆఫ్ జస్టిస్ కు చెందిన దాదాపు 1917 నాటి వాతావరణంతో ఉన్న ఒక సాధారణ "క్రిమినల్" జైలు... Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 357

ఈ "దివ్యమైన" జైలులో నేను గడిపిన కాలంలో ఏఖైదీ అయినా విదేశాలలో ఉన్న తన స్నేహితునికి, రష్యాలోని ఏ ఇతర ప్రాంతం నుండి వ్రాసుకున్నట్లే ఉత్తరాలు వ్రాసుకోవచ్చు. నేను అక్కడే, అప్పుడే రష్యా లోని నా మిత్రులకు, విదేశాలలోని నా బంధువులకు అనేక ఉత్తరాలు వ్రాసాను. GPU ఆ సమయమంతా నేను ఎవరితోనైనా సంభాషించడాన్ని నిషేదిన్చినందున ఇదే మొదటి సారి. Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 358

ఆకలి మరియు రద్దీ ఉన్నప్పటికీ, జైలులో పాఠ్యాంశాలు (కోర్సులు), లెక్చర్లు, ప్రచారం వంటి కార్యకలాపాలతో తీరిక లేకుండా ఉంది. (నిరక్షరాస్యులకు) చదువు రానివారికి అక్షరాలూ నేర్పారు. బోధనా రవంత అర్ధమైనవారి కొరకు అంకగణితం, భూగోళం, భౌతిక శాస్త్రం వగైరాలు పాఠ్యాంశాలుగా బోధనా నిర్వహించారు. అక్కడ వాద్య బృందం, రంగస్థలం ఉన్నాయి, ఖైదీల నుండి సంగీతకారులనూ, నటులనూ నియమించే వారు. సినిమాలు చూపించే వారు. జైలోలోని గ్రంధాలయం (జైలు లోని) ప్రతి గదికీ పుస్తకాలు, వార్తా పత్రికలూ అందించేది. వైద్య సిబ్బందికి ల్యాటిన్ బాష నేర్పడానికి పాఠాలు చెప్పమని నన్ను అడిగారు. యువకులు ఆసక్తితోనూ, ఎటువంటి నిరాశనూ చూపకుండా ఈ

తరగతులన్నిటికీ హాజరయ్యారు, విన్నారు. Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 312

"ప్రస్తుతానికి మీరు తొమ్మిదవ నడవాలోని రాజకీయ విభాగంలోకి వెళతారు; మీరు అక్కడ మీ సహచరులను కొందరిని కనుగొంటారు. మీ గది రోజంతా తెరిచే ఉంటుంది. మీరు స్వేచ్ఛగా తిరగవచ్చు, కొంత సూర్య స్నానం చెయ్యవచ్చు(సూర్య రశ్మిని ఆస్వాదించవచ్చు). మీరు రాజకీయ ఖైదీలకు ఇచ్చే (రేషన్ ) ఆహారాన్ని పొందుతారు, ఫిర్యాదు చెయ్యడానికి ఏమీ ఉండదు. ఇటలీలో కన్నా మెరుగ్గా ఉంది," అని కొద్దిగా ఎగతాళి చేసే చిరు నవ్వుతో ఆ గుమస్తా ముగిస్తాడు.

నేను అక్కడ ఇద్దరు రాజకీయ ఖైదీలను చూశాను... తోటలో నడవడానికి వారు నన్ను వారితో తీసుకు వెళ్ళారు, వారు నాకు జైలు యొక్క సాధారణ పటాన్ని చూపారు. రాజకీయ ఖైదీలమైన మాకు కొన్ని యార్డులలోనూ, భావనాలలోనూ స్వేచ్ఛగా తిరగడానికి అనుమతించారు. పని చేసేవారికి కూడా అవే హక్కులు ఇచ్చారు, మరియు మంచి దుస్తులు వేసుకుని అందరూ "మేదావుల" మాదిరి కనిపిస్తున్నారు. Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 338

ట్రాట్స్కీయిస్ట్ ఖైదీల సంస్థ తమని తాము" కలెక్టివ్ ఆఫ్ ద వర్ఖ్నే – ఉరల్స్క్ లెనినిస్ట్ బోల్షెవిక్స్" అని పిలుచుకుంటున్నది. అది అతివాద, మధ్యేవాద, మితవాద ముఠాలుగా చీలిపోయింది. ఈ విభాగాల కూర్పూ, వాటి భావజాలంలో కూడా కొన్ని హెచ్చు తగ్గులు ఉన్నప్పటికీ, మూడు ముక్కలుగా చీలిన ఈ చీలిక నేను నివాసమున్న మూడు సంవత్సరాలూ కొనసాగింది. వర్ఖ్నే – ఉరల్స్క్ వద్దకు వచ్చిన తరువాత మూడు కార్యక్రమాలు, రెండు వార్తా పత్రికలను నేను చూశాను... మితవాద వర్గం మరియు మధ్యే వాద వర్గం, వారి మధ్య, జైలులో ప్రావ్దా (జైలులో నిజం), అతివాద వర్గం వారి 'ద మిలిటెంట్ బోల్షెవిక' ప్రచురణ అయ్యేవి. ఈ వార్తా పత్రికలు నెలకు ఒకమారో లేక రెండు నెలలకు ఒకమారో వచ్చేవి. ప్రతి ప్రతిలోనూ 10 నుండి 20 వ్యాసాలూ విడిగా వ్రాసిన పుస్తకాల వలే అంటే 10 నుండి 20 వ్రాత పుస్తకాల కట్ట మాదిరిగా ఉండేది. ఇది వార్డు నుండి వార్డుకు పంపిణీ అయ్యేది, ఖైదీలు వంతులవారీ ఈ వ్రాత పుస్తకాలను చదివేవారు. ప్రతి జైలు విభాగానికీ ఒక కాపీ చొప్పున మూడు కాపీలు ఈ పత్రికవి వచ్చేవి. Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 211

ట్రాట్స్కీ యిస్ట్ మెజారిటీ యొక్క ఈ ఆలోచనలన్నీ నన్ను ఉదాశీనుణ్ణి చేశాయి. వారి దృక్పధం స్టాలినిస్టు అధికారస్వామ్యానికి భిన్నంగా ఏమీ లేదు; వారు కొంచెం మర్యాదగా, మానవీయంగా ఉన్నారు,అవి ఆ మాత్రమే. Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 263

ట్రాట్స్కీయిస్టుల, సోసహలిస్టుల, అనార్కిస్టుల రచనలన్నిటినీ వాటిని వ్రాసిన సమూహాలను నిషేదించడానికి ముందు చట్టబద్దంగా USSRలో ప్రచురించారని చెప్పితీరాలి. అవి GPU నిషేదానికి లోబడి ఉండవు, అందుచేత ఖైదీలవద్ద అవి ఉన్నప్పుడు వాటిని స్వాధీనం చేసుకోరు. ట్రాట్స్కీ, ప్లేకేనోవ్, మార్టోవ్, క్రోపోట్కిన్, బుఖ్హారిన్ ల రచనలను చట్టబద్దంగానే మేము చదవవచ్చు. కానీ 1934 నుండి చట్టబద్దంగా ప్రచురించిన పుస్తకాలతో సహా పుస్తకాలన్నిటినీ స్వాధీనం చేసుకోవడం ప్రారంభించారు. Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 231

ఖైదీలలో అత్యధిక బాగం ఆ ప్రపంచానికి చెందిన నీచులు (ప్లెబియన్లు) అత్యంత వైవిధ్య భరితమైన వర్గాలకు చెందినా వారు. ఇతర ఖైదీల అవసరాలకు హాజరు కావడం మరియు పర్యవేక్షించడం, స్నానాల గదులను శుభ్రం చెయ్యడం, ఆసుపత్రిలో పని చెయ్యడం, అంబులెన్స్ సేవలను నడపడం; వంట గదులలో, స్టోర్ రూముల్లో, మంగలి షాపుల్లో పని చెయ్యడం; జైలు కార్యాలయంలో, వివిధ సాంస్కృతిక విభాగాలలో, గదులు ఊడ్చడం, లోపల కాపలా పనులు చెయ్యడం వంటి అన్నిరకాల పనులు జైలు లోపల చెయ్యడానికి మొదటగా 200మందిని నియమించారు. వాస్తవానికి గవర్నరు, విభాగాల అధిపతులు, డాక్టర్లు వంటి వేతనం తీసుకును పనిచేసే బయటనుండి వచ్చిన వారు కొద్ది మంది మాత్రమే ఉన్నారు. Ciliga, Ante, The Russian Enigma. London: Ink Links, 1979, p. 347

హిట్లర్ మరియు స్టాలిన్ల వ్యవస్థల మధ్య ఒక ముఖ్య వ్యత్యాసం బలహీనమైన వారిని, చికిత్స పొందుతున్న వారిని చూసే విధానం. ఆస్చ్విట్జ్లో అనారోగ్యానికి గురైన వ్యక్తిని వెంటనే విషవాయువు ప్రయోగించో లేకా కాల్చో చంపివేసే వారు. కానీ స్టాలిన్ యొక్క శిబిరాలలో వారి క్రూరత్వం ఏమైనప్పటికీ, అనారోగుయంతో ఉన్న వారి పట్ల వ్యవహరించవలసిన పైనుంచి సూచించిన విధానం,అటువంటి పదాన్ని ఈ సందర్భంలో ఉపయోగించవలసి వస్తే అది మొత్తం మీద అది మానవీయమైనది... మరణాలకు ప్రణాళిక వెయ్యలేదు. చనిపోవలసిన వారిని పూర్తిగానే చంపారు, కానీ ఇతరులు చాలా మంది అస్తవ్యస్త విధానాలవలన నిర్లక్ష్యం వలన చనిపోయారు. నేను ఇంతకు ముందే చెప్పినట్లు రోజువారీ నివేదికలు శిబిరాల కేంద్ర నిర్వహణ విభాగానికి వెళ్ళాలి, మరణాల రేటు నిర్ణీత స్థాయిని మించి ఉంటే (నివారణకు) ఏదన్నా చేసేవారు. 80 శాతం అంటే చాలా ఎక్కువ. శిబిరా కమాండెంట్ రాజిన్ నీ అతని మొత్తం సిబ్బందినీ తొలగించారు, కమాండెంట్ పై విచారణ జరిపి మరణ శిక్షో, లేదా దీర్ఘకాలిక జైలు సిక్షో విధించే వారు. శిబిరాల వ్యవస్థ మారుమూల ప్రాంతాలకు కార్మికులను అందించగలదు, అదే సందర్భంలో ప్రభుత్వానికి ప్రమాద కారులని భావించిన కానీ చంపడానికి ఉద్దేసించని వారిని వేరు చేయడానికి తోడ్పడుతుంది. ఖైదీల నుండి నియమించిన డాక్టర్లు మంచివారు, అంకితభావం గలవారు, గొప్ప త్యాగం చేసి ఎంతోమందిని మరణం నుండి రక్షించారు. వారిలో కొంత మంది రాక్షసులు ఉన్నమాట నిజమే కానీ మొత్తం మీద ఆసుపత్రులు మానవత్వపు ద్వీపాలు. Berger, Joseph. Nothing but the Truth. New York, John Day Co. 1971, p. 197

# పెద్ద సంఖ్యలోని జైలు శిక్ష అనుభవిస్తున్న ప్రజలు స్టాలిన్ కు అతను అనుసరిస్తున్న బలమైన విధానాలకు మద్దతు కొనసాగించారు

ఆ వ్యవస్థ యొక్క బాధితులుగా తామే కార్మిక శిబిరాలలో అనేక సంవత్సరాలు గడిపిన తరువాత కూడా, పెద్ద సంఖ్యలోని ప్రభుత్వ మద్దతు దారులు స్టాలిన్ నూ, బోల్షివిక్కు పార్టీనీ, అణచివేత అవసరం అనీ నమ్ముతున్నారు? Getty & Naumov, The Road to Terror. New Haven, Conn.: Yale Univ. Press, c1999, p. 9

హిట్లర్ యొక్క నిజమైన కుట్ర ముందు,మునుపటి సంవత్సరాల బూటకపు కుట్రలు మరచిపోయినట్లున్నారు. అణచివేసిన ప్రతిపక్షంలో బ్రతికి బయటపడిన, యుద్ధ ప్రయత్నంలో ఉపయోగాపడే వారిని నిర్బంధ శిబిరాల నుండి బయటకు తెచ్చి ముఖ్యన జాతీయ పనికి

కేటాయించారు. తొసివేసిన, బహిష్కరించిన తుఖచావస్కీ యొక్క శిష్యులను తిరిగి సైనిక ప్రధాన కార్యాలయానికి తరలించారు. నమ్మదగిన ఒక నివేదిక ప్రకారం స్టాలిన్ గ్రాడ్ విజేత, మాజీ పోలిష్ కమ్యూనిస్టు, తుఖాచావస్కీ సిబ్బందికీ కొమిన్ ఫాం కు మధ్య అనుసంధాన కర్తగా పనిచేసిన రోకోవస్కీ వారిలో ఒకడు. కుట్ర పన్నాడనీ, విదేశీ శక్తులతో గట్టి సంబంధం కలిగి ఉన్నాడనీ 1930ల ప్రారంభంలో ఆరోపణలకు గురైన 'ఇండస్ట్రియల్ పార్టీ' అధ్యక్షుడు ప్రొఫెసర్ రంజిన్ విడుదలయ్యాడు, అతని సేవలకు ప్రశంసలు పొందాడు, అత్యధిక బహుమతులు, పతకాలు పొందాడు. వాస్తవానికి సోవియట్లను జాతీయ -బూర్జువా రిపబ్లిక్కుగా మార్చాలని ప్రతిపాదించిన ప్రొఫెస్సర్ ఉస్ట్రియలోవ్ ప్రముఖ మాస్కో వార్తా పత్రికలకు సహాయకారిగా తిరిగి కనుపించాడు. Deutscher, Isaac. Stalin; A Political Biography. New York: Oxford Univ. Press, 1967, p. 486

గలినా సేరెబ్రియకోవ్, సైబీరియాలో దాదాపు 20 సంవత్సరాలు గడిపి ఈ సమయంలో ఇద్దరు ప్రముఖ బాధితులైన సేరెబ్ర్యకోవ్, సోకోలింకోవ్ లను వివాహమాడింది. ఇంట జరిగినా ఆమె తన పార్టీ మనస్తత్వాన్ని నిలుపుకొంది. పునరావాసం తరువాత 1962 మరియు 1963లలో రచయితల సమావేశాలలో మాట్లాడుతూ సరళీకరణ పోకడలకు వ్యతిరేకంగా హృదయపూర్వకంగా మాట్లాడింది. Conquest, Robert. The Great Terror. New York: Oxford University Press, 1990, p. 165

నిందితుల దగ్గర బండువులలో చాలా మందిని అరెస్టు చేశారు. రెండవ, మూడవ విచారణల బాధితుల వారసులు ఊహించిన దానికంటే ఎక్కువమంది బ్రతికి బయటపడ్డారు. అలా బయటపడిన వారిలో అత్యంత ప్రముఖులు గలినా సేరెబ్రియకోవ్. పిల్లల పుస్తకాల రచయిత్రిగా బాగా ప్రాముఖ్యతపొందింది. ఆమె మొదట సేరెబ్ర్యకోవ్ ను, ఆ తరువాత సోకోలింకోవ్ ను వివాహమాడింది. కృశ్చెవ్ నాయకత్వంలో ఆమె మాస్కోకు తిరిగివచ్చింది. శ్రీమతి కార్ప్-మాలటోవ్ వంటి ప్రముఖ వ్యక్తుల మాదిరిగానే పార్టీ పై ఆమె విశ్వాసం చెక్కు చెదరలేదు. స్టాలిన్ వ్యతిరేక 'థా'కు వ్యతిరేకంగా నిలిచిన సాంప్రదాయ కమ్యునిస్టు గానే మిగిలిపోయింది. Laqueur, Walter. Stalin: The Glasnost Revelations. New York: Scribner's, c1990, p. 81

పాత బోల్షివిఇకులకు విధించిన కఠినమైన శిక్షలకు చాలా మంది ఆనందంగా ఉండడంలో ఆశ్చర్యం లేదు. తనకోసం ఎదురు చూస్తున్న విదిరాతను దేనినైనా అంగీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ఈ రోజును చూడడానికి తానూ బ్రతికి ఉండడం చాలని ఒక ఖైదీ చెప్పడం ఒకటు కొన్నిసార్లు వినడం జరిగింది. Berger, Joseph. Nothing but the Truth. New York, John Day Co. 1971, p. 157

ఒక రోజున చిందరవందరగా ఉన్న, హింసాత్మకంగా ప్రతిఘటిస్తున్న ఒక యువకుని లోపలి ఈడ్చుకు రావడం జరిగింది; గది తలుపులు మూసినా వెంటనే ఆటను తలుపులు బాదడం మొదలు పెట్టాడు. నేరుగా డుబిన్స్కి, ఇవనోవ్ ల వద్దకు వెళ్ళాడు... అతను ఇవనోవ్ మంచంపై కూర్చున్నాడు. అతను శపించడం ప్రారంభించాడు, ఇంతగా శపించడం ఇంతకూ ముందు నేనెన్నడూ వినలేదు.

భయంకరమైన విషయం ఏమిటంటే ఆటను ప్రభుత్వాన్ని, నాయకుల్ని, స్టాలిన్ ని సహితం శపించాడు. విన్న వారందరికీ ఇది ప్రమాదకరం. గూఢచారులు అతని మాటలు వింటున్నారేమో అని ఇవనోవ్ అతనికి గుర్తు చేశాడు.

'వాళ్ళని విననివ్వండి' అని ఆ కుర్రవాడు జవాబిచ్చాడు. 'నాకు పోయేది ఏముంది?' తానూ కూడా ప్రతిపక్షానికి చెందినవాడినని మాకు చెప్పాడు- మేము ఎంత సరైన వారమూ మీరు చూడలరా అని అతనన్నాడు! ...

మేము విన్నాము, ఎమాన్నా చెప్పడానికి నిర్ఘాంతపోయాము. అప్పుడు తలుపు తెరచుకుండ్, ఆ కుర్రవాడిని తీసుకు పోయారు, మేము అతనిని గురించి మరలా ఎప్పుడూ వినలేదు.

ఖైదీల స్పందన విలక్షణంగా ఉంది. కొందరు మౌనం వహించారు. 'పిచ్చివాడు, అతనికి ఏమి కానుందో!' అని ఇతరులు గుసగుసలాడారు. కానీ 'అతనిలో నిజంగా ప్రమాదకరమైన ప్రతీఘాత విప్లవకారుడు ఉన్నాడు' అని అందరూ బిగ్గరగా చెప్పారు. 'అటువంటి తెగించిన నేరస్తుల నుండి తనను తాను రక్షించుకోవడానికి' ప్రభుత్వం తీసుకుంటున్న అణచివేత చర్యలు ఎంత అవసరమో వివరిస్తూ ఒక మాజీ న్యాయవాది ఒక ఉపన్యాసం కూడా ఇచ్చాడు. దురదృష్టవంతుడైన ఆ ఆగంతకుని ప్రత్యేక న్యాయస్థానం కాక ఈ జైలు గదిలో ఉన్న ప్రతీఘాత విప్లవానికి పాల్పడ్డారని ఆరోపణను ఎదుర్కొన్న ఖైదీలే అతనిని కాల్చి చంపాలని తీర్పు చెప్పేవారనడంలో సందేహం లేదు. మరొక మాటలో చెప్పాలంటే న్యాయస్థానం కన్నా వారే కఠినంగా శిక్షించే వారు. Berger, Joseph. Nothing but the Truth. New York, John Day Co. 1971, p. 158

## బహిష్కృతులు  బహిష్కృత ప్రాంతంలో తమ వృత్తులను చేసుకోవచ్చు

[1935, డిసెంబరు 23, NKVD/ ప్రోక్యూరసీ  యొక్క బహిష్కృతుల ఉపాదిపై ప్రకటన పత్రం]

1. USSR యొక్క NKVD ప్రత్యేక బోర్డ్ నిర్ణయాలా ఆధారంగా పరిపాలనా పరంగా బహిష్కృతులైన వ్యక్తులు ఉదాహరణకు ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, డాక్టర్లు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, చిట్టాపద్దులు వ్రాసేవారు,మరియు నైపుణ్యం గల కార్మికులు వారు నివసించడానికి అనుమతించిన ప్రాంతంలోని సంస్థలలో, పరిశ్రమలలో, ప్రత్యేక బోర్డ్ నిర్ణయం ప్రకారం వారు బహిష్కరణకు గురైన ప్రాంతంలో తమ వృత్తుల నిర్వహణ హక్కును కోల్పోయిన వ్యక్తులు తప్ప మిగతా వారిని  వారి నైపుణ్యానికి తగినట్లు,  ఉపాదికై నియమించవచ్చు.

2. వివరణ: పైన పేర్కొన్న అంశం#1లో పేర్లు ఉన్న వారిని గోప్యత అవసరమైన లేదా రక్షణ శాఖకు చెందినా సంస్థలు, పరిశ్రమలలో ఉద్యోగంలో నియమించరాదు. USSR యొక్క NKVD అనుమతితో వ్యక్తిగత కేసులలో ఈ నియమానికి మినహాయింపు ఇవ్వవచ్చు. Getty & Naumov, The Road to Terror. New Haven, Conn.: Yale Univ. Press, c1999, p. 185

4. పైన పేర్కొన్న అంశం#1లో పేర్లు ఉన్న వారి పిల్లలను వారి తల్లిదండ్రులపై ఆధారపడిన వారిగా బహిష్కరించినప్పుడు వారిని బహిష్కరించిన ప్రాంతం లోని విద్యా సంస్థలకు బదిలీ చెయ్యడాన్ని అనుమతిన్చాదమైనది.

5. బహిష్కృతులకు NKVD ప్రత్యేక బోర్డు నిర్ణయాన్ని అందించే సందర్భంలో NKVD సంస్థలు వారికి గల తమ బహిష్కృత ప్రాంతంలో తమ నైపుణ్యానికి తగిన ఉద్యోగం చేసే హక్కును వివరించి వారికి తగిన ధృవీకరణపత్రాలను ఇవ్వ వలసిన బాధ్యతా ఉంది.

Signed: NKVD Commissar, Yagoda and Procurator of the USSR, Vyshinsky. Getty & Naumov, The Road to Terror. New Haven, Conn.: Yale Univ. Press, c1999, p. 186

[ప్రోటోకాల్ #36కి అనుబంధం]

1. దరఖాస్తు దారుడి సామాజిక మూలంగా పరిమితులను లేదా దరఖాస్తు దారుడి తల్లిదండ్రుల హక్కుల రద్దుకారణంగా వారి ఉన్నత విద్యా సంస్థలలో మరియు సాంకేతిక కళాశాలలలో ప్రవేశానికి సంబంధించిన వాటిపై ఉన్న పరిమితులను రద్దు చెయ్యాలి... Getty & Naumov, The Road to Terror. New Haven, Conn.: Yale Univ. Press, c1999, p. 186

# ఖైదీలను సరిగ్గా చూడాలని వైషిన్స్కీ వాదించాడు

తగిన సాక్ష్యాధారాలు లేనందున ఖైదీలను విడుదల చెయ్యాలని ప్రభుత్వ న్యాయవాదులు ఇచ్చిన ఆదేశాలను NKVD అధికారులు అమలు చెయ్యడానికి నిరాకరిస్తున్నారని, 1936, ఫిబ్రవరిలో USSR యొక్క ప్రభుత్వ న్యాయవాది వైషిన్స్కీ స్టాలిన్ కు ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వ న్యాయవాదులు, న్యాయస్థానాలు అసమర్థులనీ; ప్రభుత్వ న్యాయవాదులు ఖైదీల విడుదలకు సూచనలు చేయవచ్చుననీ, కనీ నిర్ణయాధికారం NKVD చేతులలోనే ఉండాలని NKVD ప్రముఖుడు యగోడా జవాబిచ్చాడు. ఫిబ్రవరి 16న స్టాలిన్ మాలటోవ్ కు ఈ విధంగా వ్రాశాడు, " కామ్రేడ్ మాలటోవ్: వైషిన్స్కీ వాదన సరైనదని నాకు అనిపిస్తోంది.". Getty & Naumov, The Road to Terror. New Haven, Conn.: Yale Univ. Press, c1999, p. 219

తగిన ప్రక్రియకు బదులుగా వాదించడం, సాక్ష్యాల ఆధారంగా జాగ్రత్తగా తీర్పులివ్వడం, అన్ని కేసుల లోనూ ప్రతివాదుల న్యాయవాదులకు బలమైన పాత్ర, మొత్తం జనాభాకు సమానంగా వర్తించే గట్టి చట్టపరమైన నిబంధనలు, మరియు చట్టాన్ని బలోపేతం చెయ్యడం వంటి అన్ని విషయాలకూ వ్యతిరేకంగా 1932 -1936 ల మధ్య వైషిన్స్కీ నిలిచాడు. Thurston, Robert. Life and Terror in Stalin's Russia, 1934-1941. New Haven: Yale University Press, c1996, p. 6

పొలిట్ బ్యూరోలో స్టాలిన్ కుడిభుజమూ, సోవ్నర్కోం (మంత్రివర్గం)అధ్యక్షుడూ అయిన మాలటోవ్ కు NOVD యొక్క పరిపాలనా అధికారాలను తగ్గించమని 1936, ఫిబ్రవరిలో వైషిన్స్కీ వ్రాశాడు. ఈ మంత్రవర్గ ప్రత్యేక సమావేశం,దాని అంతర్గత న్యాయస్థానం, ముఖ్యంగా ప్రతీఘాత విప్లవ ఆందోళనలకు సంబంధించిన కేసుల్లోనూ మరియు "ఉగ్రవాద ఉద్దేశాల వ్యక్తీకరణ జరిగిన"కేసుల్లోనూ, సాక్షులను గానీ లేదా నిందితులను గానీ పిలవకుండానే చర్చ జరిపింది/ విచారణ జరిపింది.ఈ క్రమంలో తీవ్రమైన తప్పులు సంభవించవచ్చు. ప్రత్యేక సమావేశానికి కేసులను విచారించడానికి గల హక్కులకు గరిష్ట పరిమితిని విధించాలని వైషిన్స్కీ కోరాడు, సాధారణ న్యాయ విధానాన్ని అనుసరించి, సాధారణ న్యాయస్థానాలకు వెళ్లాలని ఆటను నమ్మాడు. ప్రత్యేక సమావేశంలో విచారణ జరుగుతున్న కేసుల

విషయంలో పరిశోధనలో సేకరించిన సమాచారాన్ని చాలా జాగ్రత్తగా తనిఖీ చెయ్యడానికి, తదుపరి చర్యలు తీసుకోవడానికి తగిన ఆధారాలు కనుగొనలేకపోతే, ఖైదీలను విడుదల చెయ్యడానికి (ప్రోక్యూరసీ)న్యాయవ్యవస్థను అనుమతించాలి.

... అందుకు బదులుగా వస్తుగత ఆధారాలపై దృష్టి పెట్టాలని ఆటను నమ్మాడు. బహిరంగ విచారణల మాదిరిగా కాకుండా “విద్యాపరమైన లేదా చట్టబద్ధమైన విధులను వేటినీ అవి నిర్వర్తించనందున”, NKVD యొక్క రహస్య విధానాలపై అతను బహిరంగ దాడి చేశాడు. అటువంటి అనేక వ్యాసాలలో ఒకటి అయిన వ్యాసాన్ని ఆ తరువాత ప్రచ్రించిన వ్యాసంలో చట్ట ఉల్లంఘనలకూ, మరియు పేలవమైన పరిశోధనాత్మక విధానలకూ వ్యతిరేకంగా అతను గట్టిగా హెచ్చరించాడు. ఎలా నిర్వహించ కూడదో అనేక ఉదాహరణలను అతనిచ్చాడు... Thurston, Robert. Life and Terror in Stalin’s Russia, 1934-1941. New Haven: Yale University Press, c1996, p. 7.

యెజోవ్ నివేదికను చర్చించడంలో ఇద్దరు మాత్రమే అసమ్మతిని తెలిపారు. మొదటి చూపులో ఎంత వింత అనిపించినా , NKVDకార్యాచరణలోని అసలు లోపాలను గురించి మాట్లాడిన వైషిన్స్కీ వారిలో ఒకరు. అన్నిటికన్నా ముందు, అరెస్టయిన వారిపై ఎంతటి దాపరికం లేని వత్తిడిని వారు తెచ్చారో నిరూపించిన అసభ్యకరమైన దుర్భాషలతో నిండిన పరిశోధకులనుండి వచ్చిన విచారణల వ్రాతప్రతులను ఆయన చదివారు. ఏప్రాముఖ్యతాలేని ఒక సాధారణ పరిశోధకుడు అరెస్టు చేసిన ఒకనిపై “మౌనంగా ఉండకు, ఆటలాడకు... ఇది అలా కాదని నిరూపించు” అని సందించిన మాటలను ఉదాహరించిన తరువాత నిందితుడు తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవలసిన అవసరం లేదనీ దానికి భిన్నంగా నేరస్తుని నేరాన్ని నిరూపించవలసిన బాధ్యత పరిసోధకునిది అని వైషిన్స్కీ ప్లీనంలో పాల్గొన్నవారికి వివరించాడు. Rogovin, Vadim. 1937: Year of Terror. Oak Park, Michigan: Labor Publications, 1998, p. 278

పరిపాలనా వైఫల్యాలకు బలిపశువులుగా ఇంజనీర్లనూ, నిర్దేశకులనూ(డైరెక్టర్లు) చెయ్యడాన్ని ఆపివేయ్యమని, 1934, జులైలో స్టేట్ డిప్యూటీ ప్రాసిక్యూటర్ గా స్థానిక ప్రాసిక్యూటర్లకు ఒక ఆదేశం పంపాడు. విచక్షణా రహితంగా జరుగుతున్నా ప్రాసిక్యూషన్లను అతను గట్టిగా నిరాకరించాడు. సైబీరియన్ కోర్టులు తప్పుగా ఇచ్చిన పెద్ద సంఖ్యలోని శిక్షలను ఈ మధ్యనే రద్దు చెయ్యవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నాడు. ఈ రకమైన అరెస్టులను ఆయన ఖచ్చితంగా నిషేదించాడు. Webb, S. Soviet Communism: A New Civilisation. London, NY: Longmans, Green, 1947, p. 363

# జైలులో ఉన్నారని చెబుతున్న వారి సంఖ్యా చాలా ఎక్కువగా ఉంది

**అవి తన వద్ద ఉంటే సోవియట్ ప్రభుత్వం గణాంకాలను విడుదల చేసే వరకూ ఈ అంకెలపై వివాదం కొనసాగుతుంది.** ప్రస్తుతమున్న సాక్ష్యం ఆధారంగా మనం చెప్పగలిగిందల్లా అసాధారణంగా  పెద్ద సంఖ్యలో పురుషులూ, చాలా కొద్ది మంది స్త్రీలూ – ఏదో ఒక కారణం వలన కార్మిక శిబిరాలలో ఆ సమయంలో ఉన్నట్లు కనిపిస్తుందనీ, మరియు అరెస్టు అయిన వారిలో లెక్క

లేనంతమందిని కాల్చి చంపారని మాత్రమే.

కాల్చి చంపిన వారితో పాటు పెద్ద సంఖ్యలో పోషకాహారం లోపం వలనా అనారోగ్యం వలనా కార్మిక శిబిరంలో చనిపోయినట్లు చెబుతారు. కార్మిక శిబిరాలలో ఉంచినవారిలో 90 శాతం మంది అంతరించి పోయారని కాంక్వెస్ట్ వాదిస్తాడు. కానీ దీనికి అర్ధం లేదు, ఈ సిబిరాలన్నీ వంట చెరకు సేకరణ, రహదారుల నిర్మాణం,కాలువల తవ్వకం, గనుల తవ్వకం, వ్యవసాయం మొదలైన పనులు చేసే కార్మిక శిబిరాలు మాత్రమె అయినందున ప్రభుత్వం పనులు పూర్తీ చెయ్యాలనుకుంటే 90 90 శాతం మంది అంతరించి పోయారనదానికి అర్ధం లేదు. ఎ జైలు శిబిరంలోనైనా చనిపోయినట్లే కార్మిక శిబిరాలలో కూడా కొంతమంది చనిపోయారనడంలో సందేహం లేదు. కనీ మళ్ళీ ఈ అంకెలన్నీ గణాంకాలు అందుబాటులో లేకపోతే ఊహలు మాత్రమే.

ఏమైనప్పటికీ, జైలు శిక్షలూ, మరణాలకు సంబంధించిన లెక్కల ప్రశ్న, అవసరమైన ప్రశ్న కాదు. ప్రేరణ మరియు అపారాధం ఏమిటి అన్నదే ప్రాధమిక ప్రశ్న. వీరిని ఎందుకు అరెస్టు చేశారు? వారు చేసిందేమిటి? వేగంగా అరెస్టు చెయ్యడానికి, జైలు శిక్ష వెయ్యడానికి శిక్షాస్మృతిని ఎందుకు సవరించారు? అంతర్లీనంగా కొన్ని సందర్భాలలో కృశ్చెవ్, మెద్వెదేవ్, కాంక్వెస్ట్ మరి ఇతరులు బహిరంగంగా ముందుకు తీసుకు వచ్చిన సూత్రం అమాయక ప్రజలను క్రూరంగా హింసించిన ఒక నియంత యొక్క ఉన్మాదం. కనీ ఈ అభిప్రాయంలో సామాజిక విశ్లేషణ కంటే సంచలనాత్మక జర్నలిజమే ఉన్నదని కొట్టివెయ్య వలసి వస్తుంది. అంతేకాక స్టాలిన్ ఒక్కడే ప్రాసిక్యూషన్లను ప్రారంభించలడు. పార్టీ నాయకత్వం మొత్తం పాల్గొనక పోయినా కేంద్రనాయకత్వం వరకు పాల్గొని ఉంటుంది. ఆ సమయంలో నాయకత్వం యొక్క అంతరంగికులలో మాలటోవ్, కగానోవిచ్, జడనోవ్,వోరోశిలోవ్, మనుయిల్స్కి లు ఉన్నారు. ఆ విధంగా అనుభవస్తులైన స్టాలిన్ వ్యతిరేకులను నమ్మవలసి వస్తే మనకేడురయ్యేదే ఒక ఉన్మాది అయిన నియంత కాక ఉన్మాద నియంతల సమూహం. వీరోచిత విప్లవ కర్తవ్యనిర్వాహణలో,సోషలిస్టు పారిశ్రామికీకరణకు వారు జరిపిన ధృఢమైన పోరాటంలో వీరి చరిత్రను పరిశీలిస్తే వారు తప్పు చేసినా చెయ్యకపోయినా తాము సోషలిజానికి ఎదురౌతున్న ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నామని నమ్మి వారు పనిచేశారు అన్నది స్పష్టమౌతున్నది. వారంతా బాధ్యతాయుతమైన వ్యక్తులు, హింసించడం కోసమే హింసించే బాపతు కాదు లేదా తేలికగా కాల్చివేతలను ఆమోదించేవారు కాదు. Cameron, Kenneth Neill. Stalin, Man of Contradiction. Toronto: NC Press, c1987, p. 128

NKVD పురాతన పత్రాలపై జెమ్స్ కోవ్ మరియు డుగిన్ ల యొక్క ఇటీవలి పరిశోధనలలో, గులగ్ లలో శిక్షకు గురైనవారి పరిమాణం మరియు మరణాల రేటుపై పాశ్చాత్యుల అత్యధిక అంచనాలు గణనీయంగా అతిసయోక్తులని తేలింది.

[అదో జ్ఞాపికలు:1938 చివరి నాటికి కార్మిక శిబిరాలలో 80లక్షల రాజకీయ ఖైదీలు (సాధారణ నేరస్తులను కలుపుకొని కాక) ఉన్నారని కాంక్వెస్ట్ వేసిన అంచనా, NKVD పురాతన పత్రాల ఆధారంగా డుగిన్ ఉదాహరించిన గులగ్ ల లోని 5 లక్ష ల రాజకీయ ఖైదీలకు 20 రెట్లు, అదే మూలం నుండి జెమ్స్ కోవ్ ఉదాహరించిన మొత్తం గులగ్ మరియు జైళ్ళలో ఉన్న జనాభాకు నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. జెమ్స్ కోవ్ ఇచ్చిన గణాంకాల ప్రకారం గులగ్ లు, కార్మిక శిబిరాలు, శ్రామికుల కాలనీలు అన్నిటిలోనూ కలిపి 1939, జనవరి 1నాటికి శిక్ష అనుభవిస్తున్న(రాజకీయ మరియు సాధారణ నేరస్తులతో సహా)

మొత్తం ఖైదీల సంఖ్య 16,72,438కు అదే జనవరి మధ్యలో జైళ్ళలో అదనంగా ఉంచిన ఖైదీలు 3,50,538 కలిపి మొత్తం 20లక్షల మందికన్నా కొంచెం ఎక్కువగా ఖైదీలు ఉన్నారు.] Getty and Manning. Stalinist Terror. Cambridge, NY: Cambridge University Press, 1993, p. 248

(అలెక్ నోవె)

స్టాలినిస్ట్ అణచివేతల బాధితుల సంఖ్య అని తెలియజేస్తున్న గణాంకాలు నిర్వచన అస్పష్టతకు కూడా లోనయ్యాయి. ఇది బహిష్కృతుల సంఖ్యను ప్రభావితం చేస్తుంది. మైనస్ ఇచ్చిన (అంటే నిషేదించిన నగరాలలో తప్ప ఎక్కడైనా నివసించవచ్చు) వారినుండి, తరచుగా కఠినమైన మారుమూల ప్రదేశాలకు బహిష్కరించిన వారే కాని ముళ్ళ కంచేల మధ్య ఉంచని  వారు కోడా ఇందులో వస్తారు. Getty and Manning. Stalinist Terror. Cambridge, NY: Cambridge University Press, 1993, p. 262

సోవియట్ చరిత్రకారుడు జెమ్స్ కోవ్ ఇచ్చిన, 1937లో గులగ్ లలో నిర్భంధించిన వారి సగటు సంఖ్య 9,94,000, 1939 నాటికి మొత్తం గరిష్టంగా 13,60,019కు పెరిగింది. దీనర్థం నిర్బందితులలో పెద్ద భాగం సాంకేతికంగా గులగ్ లలో లేరనీ, జైళ్ళ లోనూ, కాలనీల లోనూ మరియు [ప్రత్యేక స్థావరాల లోనూ] ఉన్నారని. 1939 కొరకు అదే ముగింపు సాక్ష్యం ద్వారా సూచించడం జరిగింది. (ఆర్కైవ్ల లోని ఆధారాలన్నీ నకిలీవని మనం భావిస్తే తప్ప) Getty and Manning. Stalinist Terror. Cambridge, NY: Cambridge University Press, 1993, p. 269

1930-1953కాలానికి చెందిన నిర్బంధలో లోపలకు వచ్చిన విడుదలై బయటకు వెళ్ళిన పట్టికలను డుగిన్ అధ్యయనం చేశాడు, మరియు  శిబిరాలు, కాలనీలు, జైళ్ళు అన్నిటిలోకి ఈ మొత్తం కాలమంతటిలోనూ  వచ్చి, వెళ్ళిన వారి సంభావ్యతా సంఖ్య 118లక్షలు లేదా 1937-1950 కాలానికి 88,03,000 అని నిర్ధారణకు వచ్చాడు. 1946, జనవరి 1 నాటికి సిబిరాలలోనూ, కాలనీల లోనూ ఉన్న వారి సంఖ్య 13,71,986 అనీ అందులో 5,16,592 మందిని విప్లవ ప్రతీఘాత చర్యలకుగాను శిక్షించినవరానీ(2,03,607 మందిని మాతృదేశానికి ద్రోహం చేసి నందుకూ, 15,499 మందిని గూఢచర్యానికీ, వగిరాలకు) చూపే పట్టికలను తిరిగి తయారుచేశాడు.  ఈ గణాంకాలు బహిష్కృతులను, జైలులో ఉన్నవారిని సహజంగానే మినహాయిస్తాయి. సాక్ష్యాదారాలు మద్దతివ్వని పెద్ద సంఖ్యలను ఉదహరించడం కొనసాగిస్తున్న (రాయ్ మెద్వెదేవ్ & సోల్జెనెత్సిన్, అలాగే కాంక్వెస్ట్ తోసహా)అందరినీ అతను విమర్శించాడు...

మరొక మూలం ఈ క్రింది గణాంకాలను ఇస్తున్నది: ఒక సైనిక రంగ చరిత్రకారుడైన ఎమెలిన్, 1941, జూన్ లో 23లక్షల మంది [నిర్బంధితులు] ఉన్నారని ప్రకటించాడు, ఇవి గులగ్ లు, కాలనీలు, జైళ్ళు, [ప్రత్యేకస్థావరాలను మినహాయించి]  అన్నిటిలోనూ ఉన్న వారి మొత్తం కావచ్చు. 1941 చివరి నాటికీ ఈ నిర్బందితులలో 4,20,000 మంది ఎర్రసేనలో పనిచేస్తున్నారు. 1941- 1943లలో "ఇనతకు ముందు శిక్షకు గురైనవారు" పది లక్షల మంది పనిచేస్తున్నారు. Getty and Manning. Stalinist Terror. Cambridge, NY: Cambridge University Press, 1993, p. 271

కార్మిక శిబిరాలపైనా మరియు ఇతర అణచివేతకు గురైన సమూహాలపైనా ఇప్పుడు వెలుగులోకి వచ్చిన కొత్త సమాచారం 1930ల చివరలో గులగ్ వ్యవస్థలో ఉన్న జనాభా స్థాయి 40నుండి 50లక్షలనే

నా వాదనలను ధృవీకరించడానికి మొగ్గు చూపాయి. గులగ్ జనాభా (కాలనీలలో ఉన్న వారిని మినహాయించి)1941 జనవరిలో ప్రారంభ గరిష్ట స్థాయి 15 లక్షలకు చేరుకున్నదని జేమ్స్ కోవ గణాంకాలు సూచిస్తున్నాయి. మనం కార్మిక కాలనీలలోనూ, జైలులోనూ ఉన్న ఖైదీల సంఖ్యను కూడా దీనికి కలిపి చూస్తే, యుద్ధానికి ముందు 23 లక్షల ఖైదీలు ఉన్నారనే నెక్రసోవ్ యొక్క గణాంకాలలోఇవి ఇముడుతాయి. ఈ సమయంలో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రత్యేక స్థావరాలు కూడా ఉన్నాయి: ఇవ్నిట్స్ కీ మరియు జేమ్స్ కొవ్ ల ఇరువుబు చెప్పిన దాని ప్రకారం 1939 నాటికి తమ బహిష్కృత ప్రాంతం లోని 50లక్షలు ఆ దరిదాపులలొని అసలు కులక్కులలో 9లక్షలు మాత్రమే ఉన్నారు. బాల్టిక్ మరి ఇతర సామూహిక సమూహాలకు చెందిన [ప్రత్యేక పునరావాస స్థావరాలలో ఉన్న] 15 లక్షలమందిని వీరికి మనం కలిపినా అక్కడ ఇప్పటికీ 40లక్షలకు దరిదాపులోనే ఉంటారు. ఇది చాలా పెద్ద సంఖ్య అనీ, అవమానకరమైన అమానవీయతను సూచిస్తున్నదనీ నా హృయానికి అనిపిస్తున్నా పాశ్చాత్య దేశాలలోని కాంక్వెస్ట్, రొసెఫీల్డేలు, రష్యాలోని మెద్వెదేవ్ & ఒప్సీంకోలు ప్రతిపాదించిన గణాంకాలకన్నా చాలా తక్కువే. Getty and Manning. Stalinist Terror. Cambridge, NY: Cambridge University Press, 1993, p. 290

ఎంత మంది [ఖైదీలు చనిపోయారు]అనేది ఈ చర్చ ద్వారా లేదా ఇతర చర్చల ద్వారా పరిష్కారం కాదు. ఆ వాదనకు గణనీయమైన పత్రాల (డాక్యుమెంటేషన్)మద్దతు లేకపోయినా మాజీ USSRలో (ఖైదీల సంఖ్య విషయంలో) అధిక మొత్తాలు సరైనవేననే వాదన కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ఉన్న సమాచారం సూచిస్తున్న జైళ్ళలోని మరణాల సంఖ్యకన్నా ఎక్కువ సంఖ్యను చూస్తున్న వారు, ఏ ఇతర రంగంలో నైనా ఉపయోగించే ఉత్తమమైన సాక్ష్యాలను ఊహాగానాలకు అనుకూలంగా వదిలివేస్తున్నారు. Thurston, Robert. Life and Terror in Stalin's Russia, 1934-1941. New Haven: Yale University Press, c1996, p. 140

1930 మరియు 1940 దశకాల కాలమంతా అనేకమందిని అరెస్టు చేసి పునర్విధ్యా కేంద్రాలకు పంపేవారు, 1937లో పరివర్తన తరువాత ఇవి కొత్త ప్రాంతాలలో నిర్మాణాలకు సహాయపడుతున్న శిక్షకు గురైన వారి నివాస ప్రాంతాలుగా (శిక్షా కాలనీలుగా)అయ్యాయి. ప్రచ్ఛన్న యుద్ధం ఆరంభం కావడంతో అభివృద్ధి చేసిన విస్తృత సోవియట్ వ్యతిరేక సాహిత్యంలో నిర్బందితుల సంఖ్య విపరీతమైన ఊహాగానాలకు నిలయమయ్యింది. ఈ మూలాలలోని 1938లో జైలుకు పంపిన వారి సంఖ్య అంచనాలు ఇరవై లక్షల నుండి ఒక కోటి ఇరవై లక్షల వరకు ఉన్నాయి. ఇటువంటి అనేక అంచనాలు ఒకప్పుడు శిబిరాలకు పంపబడిన వారి స్వీయ ఆసక్తుల మేరకు చేసిన ఊహాగానాలు మరియు పుకార్లపై ఆధారపడినవి. వేర్వేరు మొత్తాల మధ్య ఉన్న వ్యత్యాసాలు కార్మిక శిబిరాలలో ఉన్న (లేదా కార్మిక శిబిరాలలోని వేతన పట్టికలలో ఉన్న)జనాభాకు సరిపోతాయని అనుకొన్నవి; ఒక నిర్దిష్ట జనన మరణాల రేటును ఊహించుకుని వేసిన జనాభా అంచనాలకూ వాస్తవ జనాభా లెక్కలలో చూపిన సంఖ్యకూ మధ్య వ్యత్యాసాలు; వార్తాపత్రికల చందాదారుల సంఖ్యా (ఒక పత్రికను చదువుతున్నారని ఊహించిన వారి సంఖ్యతో హెచ్చించగా వచ్చిన సంఖ్యా) తదితరాలపై ఆధారపడిన, సోవియట్ జనాభా లెక్కలలో వ్యత్యాసాలని ఆరోపించిన అంశాలపై మిగిలినవి ఆధారపడి ఉంటాయి. ఈ అత్యంత ఊహాజనితమైన అంచనాలను జాగ్రత్తగా సమీక్షించి, విమర్శించాడు సోవియట్ వ్యవహారాల బ్రిటిష్ నిపుణుడు వీట్ క్రాఫ్ట్ (1981).పాశ్చాత్య సాహిత్యం ఆధారపడిన అంచనాలకు

ఆధారమైన గణాంక వ్యత్యాసాలను, జనాభా అంచనాలను పరిశీలించిన తరువాత 1939లో కార్మిక శిబిరాలలో ఉన్న తర్కబద్ధ గణాంక గరిష్ఠ సంఖ్యపై ఈ విధంగా వీట్ క్రాఫ్ట్ వాదిస్తున్నాడు:

[1938లో ఉన్న 38 కార్మిక శిబిరాల సమూహాలలో ఒకటైన వోర్కుటలో 15,000 మంది నిర్బంధంలో ఉన్నట్లు తెలిసిందే. వీట్ క్రాఫ్ట్ ను ఉదాహరించడానికి], "ఖచ్చితంగా బాగా తెలిసిన శిబిరాలలో వోర్కుట ఒకటి, ఇది సగటుకంటే తక్కువగా ఉన్నదన్న సూచనలు లేవు. వోర్కుట జనాభా విలక్షనమైనదని భావిస్తే, 1938లో మొత్తం మీద నిర్బంధంలో ఉన్న వారి సంఖ్యను 6,00,000 కన్నా తక్కువని అంచనా వస్తున్నది." Szymanski, Albert. Human Rights in the Soviet Union. London: Zed Books, 1984, p. 245

... వోర్కుట పరిపాలన గురించిన మరియు శిబిరాల పరిపాలనా వ్యవస్థల సంఖ్యల గురించిన సమాచారం ఆధారంగా వచ్చిన గణాంకాలు, పౌర హక్కులు తొలగించిన వారి సమాచారానికి వర్తించే సహేతుకమైన నిష్పత్తితో కలిసి 1937–1938కాలంలో షుమారు 10లక్షల మంది లేదా సోవియట్ జనాభాలో 5% కార్మిక శిబిరాలలో పని చేస్తున్నారని వచ్చిన అంచనాకు యాదృచ్ఛికంగా గొప్ప విశ్వసనీయతను ఇస్తుంది.

ఈసంఖ్య యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి 1978లో మొత్తం అమెరికా సంయుక్త రాష్ట్రాల 230 లక్షల నల్లజాతి జనాభాలో దాదాపు 2,00,000 మంది (రమారమి 1%) జైలు శిక్ష అనుభవించారు. Szymanski, Albert. Human Rights in the Soviet Union. London: Zed Books, 1984, p. 246

ఇంకొంచెం ముందుకు చూస్తే, ప్రత్యేకించి 1947 తరువాత సోవియట్ వ్యతిరేక ప్రచారంలో అత్యంత శక్తివంతమైన ఆయుధంగా సోవియట్ యూనియన్ లోని "నిర్బంధ శ్రమను" ఉపయోగించారు. వాస్తవం నిజంగా ఏమైనప్పటికీ వాటితో సంబంధం లేని అత్యంత మోసపూరితమైన గణాంకాలను "రష్యన్ నిపుణులు" సృష్టించారు, చూపులకు విధ్యా సంబంధమైన, పండితుల పని లాగా కనుపించే అతి పెద్ద మోసాన్ని పాత మెన్షివిక్కులైన డేవిడ్ డల్లిన్ మరియు బోరిస్ నికోల ఎవస్కి లు చేసారు. వారి రచన 'రష్యాలో బలవంతపు శ్రమ' (Forced Labor in Russia)లో శిబిరాలలో ఉన్న జనాభా కోటి నుండి కోటి ఇరవై లక్షల వరకు ఉన్నారన్న వారి వాదనను ప్రసినించిన వారి నెవరినైనా వాస్తవానికి కమ్యునిస్టులు గానో లేదా రష్యా ఏజంట్లు గానో చూశారు, అయినప్పటకీ సమస్య యొక్క అత్యంత ప్రాథమిక అధ్యయనం కూడా డల్లిన్- నికోల ఎవస్కిల గణాంకాల అసబద్ధతను ఎత్తి చూపుతాయి. Werth, Alexander. Russia; The Post-War Years. New York: Taplinger Pub. Co.,1971, p. 34

ఇప్పటివరకు మన వద్ద ఉన్న సమాచారం ఏదీ ఆ సంవత్సారాలలో అరెస్టు అయిన వారి సంఖ్యపై పూర్తిగా నమ్మదగిన అంచనాకు రావడానికి అనుమతించవని అంగీకరించవలసి ఉంది. సోవియట్ నిర్బంధ శిబిరాలలో ఉన్న జనాభాపై అందుబాటులోకి వచ్చిన సమాచారం, సాంప్రదాయ అంచనాను నిర్ధారించడానికి (చాలా దూరంగా ఉంది) సరిపోదు.

... "ప్ర తీఘాత విప్లవ చర్యలకు, ప్రభుత్వ వ్యతిరేక నేరాలకు" గాను... కోర్టులచ్చే మరియు చట్ట విరుద్ధ సంస్థలచే 1930 నుండి 1953 వరకు ఉన్న మొత్తం కాలంలో 33,78, 234 మందిని సిక్షించారనే

స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవం, 1936-1938ల మధ్య మధ్య అరెస్టు అయినవారి సంఖ్యపై రచయితల మన ముందుంచుతున్న అంచనాల పరిమాణం సరైనదేనని ఏమీ సూచించటం లేదు... అయితే సూచనలన్నీ సాంప్రదాయ సాహిత్యంలో ఉదాహరించిన గణాంకాలు అందుబాటులో ఉన్న సాక్ష్యాలతో సరితూగడం లేదని సూచిస్తున్నాయి...

సాంప్రదాయ రచనల రచయితలు అనుసరించిన విధంగా కాక, మూల సమాచారాన్ని కొంచెం జాగ్రత్తగా ఎంపికచేసుకుని క్రమబద్ధంగా అధ్యయనం చేస్తే సోవియట్ చరిత్రలోని ఈ కీలకమైన కాలం గురించిన మన అభిప్రాలను మార్చివేస్తాయి. మనకు జ్ఞానాన్ని అందించే ఎంత సరిపోనిదో చూసిన తరువాత, ఇంతటి విస్తారమైన ఇంతవరకు కనుగొనని మూల సమాచార సంపదను జల్లెడపట్టే కర్తవ్యానికి తనకు తానుగా అంకితమైన ఏ పరిశోధకుడైనా కేవలం వక్రబుద్ధి ద్వారా ప్రేరణకు గురికావడం అసంభవం. కానీ, వాస్తవానికి ఇదంతా అతను విశ్లేషించే మూల సమాచారంపైన, పట్టు సంపాదించాలని ప్రయత్నిస్తున్న సమస్యలపైన ఆధారపడి ఉంటుంది.

సాంప్రదాయ (క్లాసికల్) సాహిత్యంలో ఎక్కువభాగం ఆధారపడిన, ఆ జ్ఞాపకాలు వ్రాసిన రచయితల నిజాయితీని అనుమానించడానికి కారణం ఏమీ లేనప్పటికీ, తరచుగా వారి రచనలలో కనిపిస్తున్న “17వ మహాసభ”లో చూపినట్లుగా లేదా పార్టీ యొక్క పాతతరం నాయకత్వం మొత్తాన్ని క్రమబద్ధంగా నిర్మూలించారని, స్టాలిన్ ప్రత్యర్థిగా  కిరోవ్ పాత్ర వంటి ఇతివృత్తాలు వారు ఇస్తున్న సమాచారం, దేశవ్యాపితంగా చోటుచేసుకున్న చారిత్రిక ఘటనలను గురించి ఎందుకు ఎలా అనే విషయంలో వారిస్తున్న వివరణల యొక్క ఖచ్చితత్వంపై కొంత అనుమానాన్ని రేకెత్తిస్తున్నాయి. Rittersporn, Gabor. Stalinist Simplifications and Soviet Complications, 1933-1953. New York: Harwood Academic Publishers, c1991, p. 13-15

మొట్టమొదటి సారి 1993లో అనేకమంది చరిత్రకారులకు గతంలో రహస్యంగా పరిగణించిన సోవియట్ పోలీసుల పురాతన పత్రాలను చూసే అవకాశం వచ్చింది/ (పత్రాల ప్రాప్యత దక్కింది), జైళ్ళలోనూ కార్మిక సిబిరలలోనూ ఉన్న జనాభాను గురించి చక్కగా నమోదు చేసిన అంచనాలను నిర్ణయిన్చాగాలిగారు.మహా ప్రక్షాలనల ముగింపుకు దగ్గరగా, 1939 జనవర్ నాటికి మొత్తం గులగ్ లలోని మొత్తం జనాభా 20,22,976 అని వారు కనుగొన్నారు. ఆ సమయంలో,తాము పాలనా వ్యవస్థ విధేయులమని వారు అభ్యంతరం చెబుతున్నప్పటికీ, అతిగా జరిగిన భీభత్సానికి ఆకస్మికంగా వారిని బాధ్యులను చేస్తూ  అనేక మంది ఇంటలిజెన్స్ మరియు రహస్య పోలీసు (NKVD) అధికారుల, న్యాయ వ్యవస్థ యొక్క సభ్యుల, మరియు ఇతర దర్యాప్తు కమిటీలతో సహా, ప్రక్షాళన కర్తల ప్రక్షాళన మొదలయ్యింది.

... కఠినమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, చాలా మంది గులగ్ ఖైదీలు బ్రతికి బయట పడ్డారు. క్షమా బిక్ష ప్రసాదిన్చినప్పుడు, లేదా వారి శిక్షా కాలం ముగిసినప్పుడు వారు చివరికి సమాజంలోకి తిరిగివచ్చారు. పురాతన పత్రాల లోని సమాచారం ప్రకారం ఏ సంవత్సరంలోనైనా 20నుండి 40 శాతం ఖైదీలను విడుదల చేశారు.

రెండో ప్రపంచ యుద్ధ సమయంలో దాదాపు 10లక్షల గులగ్ ఖైదీలను సంయంలో

సేవలందించడానికి  విడుదల చేశారు. 1934-1953ల మధ్య గులగ్లలో జరిగిన చావులలో సగం పైగా యుద్ధం జరిగిన సంవత్సరాలలో (1941-45), ప్రధానంగా పోషకాహార లోపం వలన, తీవ్రమైన ఆకలికి మొత్తం సోవియట్ ప్రజలు గురవాదం సాధారణమైన ఆ కాలంలో జరిగాయని పురాతన పత్రాలు తెలియజేస్తున్నాయి. (దాదాపు 2కోట్ల 20లక్షల మంది సోవియట్ పౌరులు యుద్ధంలో మరణించారు). ఉదాహరణకు, 1944లో కార్మిక శిబిరంలో చావులు వెయ్యికి 92. యుద్ధానంతర పునరుద్ధరనతో 1953నాటికి శిబిరాల లోని చావులు వెయ్యికి 3కు తగ్గాయి. Parenti, Michael. Blackshirts and Reds, San Francisco: City Light Books, 1997, p. 79

నేరుగా (టెర్రర్) భీభత్సంలో పాల్గొన్న వారి మొత్తం సంఖ్య వంటి దుర్భరమైన బురదకు సంబంధించి నేను పెద్దగా వ్రాయడం లేదు, నేను నా స్వంత అంచనాను ఇవ్వలేదు.

అందుబాటులో ఉన్న లెక్కలలో తక్కువ సంఖ్యకు నా పరిశోధనాలు మద్దతు ఇస్తాయని నేను చెప్పాను, అవి అదే చేశాయి. వెఇస్స్ బెర్గ్ మరియు గోడిన్ ల అంచనాలకు సంబంధించి అవి సందేహాలతో నిండి ఉన్నాయని నేను నమ్ముతున్నాను.

మొదట, అతను చాలా మంది ఖైదీలను రెండుసార్లు లెక్కించి ఉండవచ్చునని, వైస్బెర్గ్ ఆమోదించినట్లు, ఎంతమందిని అనేది అతనికి తెలవదు.

రెండు, నేనో చూపించినట్లు, ఖైదీల టర్నోవర్ పై (ఖైదీలు మారిపోవడంపై) అతని ఆలోచనలను సవాలు చెయ్యడానికి తీవ్రమైన కారణం వుంది.

మూడు, ఆటను లేక్కిన్చినవన్నీ ఖార్కొవ్ మరియు దాని పరిసరాల నుండి మాత్రమే వచ్చినవని అతనికి ఎలా తెలుసో అతను స్పష్టం చెయ్యలేదు; ఏ సంఖ్యా అయినా దూరం నుండి వచ్చి చేరి ఉండవచ్చు [మొత్తం సంఖ్యను అది పెంచి ఉండవచ్చు],  దీనిని సవరించడానికి అరెస్టు అయిన వారి సంఖ్యను తగ్గించవలసి ఉంటుంది.

నాలుగు, ఖార్కొవ్ లేదా మరే ఇతర ప్రాంతమైనా ఎంత సంక్లిష్టమైనవో మనకు తెలవదు. మాస్కో, లెనిన్ గ్రాడ్, మరి ఇతర పెద్ద నగరాలు ఖచ్చితంగా గణనీయమైన సంఖ్యలో జైళ్ళను, ఖైదీలను కలిగి ఉన్నాయి; కనీ ఓంస్క్, వోలోగోడా, మరియు కుర్స్క్ లు అవి కలిగి ఉన్నాయా? నాకు తెలవదు, నేను సాక్ష్యాధారాల కోసం ఎదురు చూస్తాను.

ఐదు, మరిన్ని నిర్దిష్ట సాక్ష్యాల వెలుగులో, శిబిరం యొక్క పరిమాణంగురించి జాగ్రత్తగా వేసిన లెక్కలు బలహీనపడ్డాయి;  వోర్కుట్స్ ట్రోయ్ వ్యవస్థలో లేని ఇద్దరు పోలిష్ జాతీయులు 1938 నాటికి అందులో 2,50,000 మంది ఖైదీలు ఉన్నారని వ్రాశారు. వారు వ్రాసిన తరువాత ఒక వాస్తవ ఖైదీ 1938లో  15,000 మందిమరియు 1941లో 19,000మంది మాత్రమే ఉన్నారని గణాంకాలు ప్రచురించాడు.

ఆరు, మొత్తం గణాంకాల విషయంలో NKVD అధికారుల మాటను తప్పక పరిగణించాలని నాకు నమ్మకం లేదు. అందరినీ ముంచెత్తిన ఒక భారీ ప్రక్రియలో అందరితో పాటు తాము కూడా ఒక భాగమని వాదించడం ద్వారా, వారు తమని తాము రక్షించుకునే ప్రయత్నం చేసి ఉండవచ్చు; వెఇస్ బెర్గ్ వద్ద వారిలో ఒకరు చేసిన వ్యాఖ్య వలన ఈ అభిప్రాయం మిగిలి ఉంది.

చివరగా, అంకెల విషయంలో ఖైదీలు తమ అంచనాలను అన్ని రకాల అశాస్త్రీయ మార్గాలలో రూపొందించారు. తనకు తెలిసిన జైలు గదులలోని ఖైదీ ఔత్సాహిక గణాంకవేత్త తన అంచనాలను " కథల, నడవాలలో విన్న సంభాషణల తునకల, పాయిఖనాలలో కనుగొన్న పాత వార్తా పత్రికల, పరిపాలనా ఆదేశాల, ప్రాంగానాలలోని వాహనాల కదలికల, గేటు ముందు అడుగుజాడలను ముందుకు వెనుకకు తీసుకునే శబ్దం" వంటి ఆధారాలపై వేశారని గుస్టావ్ హెర్లింగ్ జ్ఞాపకం చేసుకున్నాడు.స్పష్టంగా, అతనికీ అతని తోటి ఖదీలకూ వారివద్ద ముద్రించిన సంఖ్యలతో రశీదులు లేవు. మరియు ఈ పద్ధతిలో వేరే ఎక్కడా వీటిని గురించి ప్రస్తావించగా నేను చూడలేదు. చిన్న గదులు మరియు శిబిరాల స్థాయి కంటే పెద్ద స్థాయిలో మొత్తం ఖైదీల సంఖ్యను గురించి ప్రత్యక్షంగా తెలిసిన ఖైదీ ఎవ్వరూ లేరు

వెఇస్ బెర్గ్ యొక్క లేదా మరి ఏ ఇతర అంచనా తప్పని నేను చెప్పడం లేదు, కాంక్వెస్ట్ చేసిన విధంగా చేసిన లెక్కలు వేసే పద్ధతి దేనిపైనైనా నాకు నమ్మకం లేదు. నా వ్యాసంలో చెప్పిన (పాయింట్ని)విషయాన్ని తిరిగి చెప్పాలంటే అందుబాటులో ఉన్న సాక్ష్యాలు చాలా ముక్కలు ముక్కలుగా ఉన్నాయి, వాటిని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. Thurston, Robert W. “On Desk -Bound Parochialism, Commonsense Perspectives, and Lousy Evidence: A Reply to Robert Conquest.” Slavic Review 45 (1986), 242-243.

## తమప్రయోజనాలకే వ్యతిరేకంగా పోరాడుతున్న ఖైదీల పునర్విధ్యకు బోల్షివిక్కులు ప్రయత్నిస్తారు

సోవియట్ యూనియన్ ను క్రూరత్వం లేదా మానవత్వం పట్ల ఉదాశీనతతో నిర్దేశిస్తున్న, దాని అంతిమ లక్ష్యం ప్రపంచం లోని ప్రతి ఒక్కరినీ ఏక తాటి పైకి తీసుకు రావడం మరియు సార్వత్రిక శాంతి కోసం పనిచెయ్యడం అయిన ఒక రాజకీయ పార్టీపై సూత్రప్రాయంగా నిందించడం ఎంత అసంబద్ధమో, ఇటీవలే మరణించిన OGPU అధిపతి మెంజిన్స్కిఒక మారు నాకు వివరించాడు. విప్లవకర పోలీసులు, కార్మికుల గొప్ప సోదరులు, నిరంతరం సరిదిద్దడానికి ఏదైనా అవకాసం దొరుకుతుందేమోననే లేదా సాధారణ ఖైదీలనే కాక రాజకీయ ఖైదేలను కూడా సరిదిద్దే (ఈ విషయంలో జైలు సంస్థ నిర్వహణలో దాదాపు అసంబద్ధమైన స్థితి వరకు సహనం, చొరవలను తీసుకున్నారు) అన్వేషణలో వారు నిరంతరం ఉన్నారు అనే వాస్తవాన్ని అతను నాకు ఎత్తి చూపాడు. కమ్యూనిస్టులు ద్వంద్వ సూత్రంతో ప్రారంభిస్తారు. సాధారణ చట్టాన్ని అతిక్రమిస్తున్న వారు తమ స్వీయ ప్రయోజనాలను అర్థం చేసుకోలేని, తమ జీవితాలను తాము నడుపుతున్న వారు, వారిని సరిదిద్దడానికి చేయవలసిన మంచి పని ఈ విషయాన్ని వారి హృదయానికి హత్తుకునేటట్లు వారిని ప్రభావితం చెయ్యడం.కార్మిక వర్గ విప్లవానికి శత్రువులైన, సార్వత్రిక విప్లవానికి ముందస్తు సూచనలిచ్చేవారు కూడా (వారు నిజాయితీపరులైతే) తప్పుగా అర్థం చేసుకున్నవారే, వారిని సరిదిద్దడానికి చేయవలసిన మంచి పని దానిని వారికి నిరూపించడమే. అందువలన ప్రతి రకమైన జైలునూ ఒక విధ్యాలయంగా మార్చడానికి నిరంతరం కృషి చెయ్యాలి. Barbusse, Henri. Stalin. New York: The Macmillan company, 1935, p. 84

## బహిష్కరించిన ప్రజలను తిరిగి రావడానికి అనుమతించారు

... అతనిని (జెనెరలోవ్) సైబీరియాలోను ఒక (అస్పష్టమైన) అప్రసిద్ధమైన పని చెయ్యడానికి

పంపారు. 1933 చివరలో అతనిని తిరిగిరావడానికి అనుమతించి పార్టీలో అతని స్థానంలో తిరిగి ఉంచారు. అయినప్పటికీ అతనిని అసమర్ధునిగా చూచిన కొత్త పద్దతి లోని అధికారస్వామ్యపు అధికారుల క్రింద తక్కువ స్థాయి దినచర్యల నిర్వహణకు డ్నీప్రోపెట్రోవస్క్ కు తిరిగి పంపారు. ఆ తరువాతే అతనుషూరా.టోకేవ్, గ్రిగోరిని వివాహమాడాడు. Comrade X. London: Harvill Press,1956, p. 9

## జైళ్ళు చాలా సౌకర్యవంతంగా ఉన్నాయనీ, వసతి గృహలలా ఉన్నాయనీ కేంద్ర కమిటీ ప్లీనం ఫిర్యాదు చేసింది.

[జపాన్, జర్మనీ మరియు ట్రాట్స్కీ వాద ఏజంట్ల విద్రోహ, విచ్ఛిన్నకర, గూఢచర్య కార్యక్రమాలపై యెజోవ్ యొక్క నివేదిక ఆధారంగా 1937, మార్చి 3 కేంద్ర కమిటీ ప్లీనం చేసిన తీర్మానం]

ట్రాట్స్కీ వాదుల సోవియట్ వ్యతిరేక ముసుగును తొలగించడంలో ఆలస్యం జరగడానికి నిర్ణయాత్మకంగా దోహదపడిన దేశభద్రతా సంస్థల పనిలో కొనసాగుతున్న ప్రధాన లోపాలు:

... d) ట్రాట్స్కీ వాదులు, జినోవీవ్ వాదులు, మితవాదులు, సోషలిస్టు విప్లవకారులు, మరి ఇతరుల వంటి శిక్షకు గురైన సోవియట్ ప్రభుత్వ నీచమైనశత్రువుల పట్ల అంతర్గత భద్రతా వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ప్యూపిల్స్ కమిస్సారియట్ ఆఫ్ ఇంటర్నల్ అఫైర్స్ ) యొక్క జైలు విధానం మరింత భరించశక్యం కానిది.

ఒక నియమంగా ఈ ప్రజా శతృవులను అంతర్గత భద్రతా వ్యవహారాల మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఉన్న రాజకీయ ఏకాంత వాస జైళ్ళకు పంపారు. రాజకీయ ఏకాంత వాస జైళ్ళలో సౌకర్యాలు జైళ్ళ కన్నా అసంకల్పిత విశ్రాంత గృహాలను పోలి సౌకర్యవంతంగా ఉన్నాయి.

ఏకాంతవాస రాజకీయ జైళ్ళలోని ఖైదీలు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి, దేశంలో జరుగుతున్న సంఘటనలను గురించి చర్చించుకోవడానికి, తమ సంస్థలకు సోవియట్ వ్యతిరేక రాజకీయ ప్రణాళికలను వివరించడానికి, మరియు జైలు వెలుపల పరిచయాలను పెంచుకోవడానికి అవకాశం ఉంది. ఖైదీలు అపరిమిత పరిమాణంలో సాహిత్యం, కాగితం, రచనాసాధనాలను పొందారు, అసంఖ్యాకమైన ఉత్తరాలను, టెలిగ్రాములను, తమ జైలు గదులలో స్వంత పరికరాలను అమర్చుకునే హక్కును, జైలు ఆహార పొట్లలతో పాటు జైలు వెలుపలి నుండి ఆహార పొట్లాలను ఏ పరిణామంలోలేదా కలగోలుపులో పొందే హక్కును, కలిగి ఉన్నారు. Koenker and Bachman, Eds. Revelations from the Russian Archives. Washington: Library of Congress, 1997, p. 114

1930ల ప్రక్షాలణలలో రాజకీయ ఖైదీలను పట్టుకునే వ్యవస్థను మార్చాలనే యెజోవ్ ప్రతిపాదనను అతను(స్టాలిన్) సమర్ధించాడు. స్టాలిన్ ప్రేరేపణతో 1937, ఫిబ్రవరి-మార్చి కేంద్ర కమిటీ ప్లీనం యెజోవ్ నివేదికపై డిక్రీలో (ఆదేశంలో), సోవియట్ ప్రభుత్వ శత్రువులకు (ట్రాట్స్కీ, జినోవీవ్, సోషలిస్టు రివల్యూషనరీలు వగైరా) సంబందించిన జైలుపాలన భరించలేనిది అని ఒక ప్రత్యేక అంశాన్ని ప్రవేశపెట్టింది. జైళ్ళు తప్పనిసరి విశ్రాంతి గృహాల మాదిరిగా ఉన్నాయి. [ఖైదీలను] సమాజంతో కలిసిపోవడాన్ని అనుమతించారు, వారు తమ ఇష్టానుసారం ఒకరికి ఒకరు ఉత్తరాలు వ్రాసుకోగలరు,పొట్లాలు వగైరా తీసుకోవడాన్ని అనుమతించారు. అయితే చర్యలు తీసుకున్నారు. ఈ

దురదృష్టవంతుల కోసం 'విశ్వవిద్యాలయాల' ప్రసక్తే ఉండదు. Volkogonov, Dmitri. Stalin: Triumph and Tragedy. New York: Grove Weidenfeld, 1991, p. 9

మౌఖికంగా కానీ, వ్రాతపూర్వకంగా కానీ 1937-38 అణచివేతలను తీవ్రతరం చెయ్యమని స్టాలి బహిరంగంగా ఎప్పుడూ పిలుపివ్వలేదు. ప్రవ్దాలో సంక్షిప్తంగా ప్రచురించిన 1937, ఫిబ్రవరి-మార్చి ప్లీనం లోని అతని ప్రసంగంలో కూడా ట్రాట్స్కీయిజం నుండి ఎదురయ్యే ప్రమాదం పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి వగైరాలే ఉన్నాయి. ... అతను 1937-38 ఫిబ్రవరి-మార్చి ప్లీనంకు యెజోవ్ ఇచ్చిన నివేదికపై తీర్మానాన్ని ఈ దిగువ విషయాలతో(అంశాలతో) సహా సవరించాడు[తిరిగి వ్రాశాడు] :

...C. సోవియట్ పాలనా సత్రువులకోసం సృష్టించిన వ్యవస్థ భరించలేనిది. వారి వసతి తరచుగా జైలు కంటే తప్పనిసరి నర్సింగ్ హోంను పోలిఉంటుంది(వారు ఉత్తరాలు వ్రాస్తారు, పొట్లాలు అందుకుంటారు, మరియు ఇంకా ఎన్నో) . Volkogonov, Dmitri. Stalin: Triumph and Tragedy. New York: Grove Weidenfeld, 1991 , p. 336

స్టాలిన్ మరియు జడనోవ్ ల టెలిగ్రాంలో లోని ట్రాట్స్కీయిస్టులను బహిరంగ పరచడంలో ఆలస్యాన్ని గురించిన సూత్రీకరణలనే యెజోవ్ నివేదికపై తీర్మానం [1937, ఫిబ్రవరి చివరలో] పునరావృతం చేసింది. "సోవియట్ పాలనకు వ్యతిరేకంగా ట్రాట్స్కీయిస్టులు పన్నుతున్న క్రూరమైన కుట్రలను బహిరంగం చెయ్యడానికి అవసరమైన అన్ని అధికారాలూ 1932-33లలోనే" NKVD చేతిలో ఉన్నాయని అది సూచించింది.

... NKVD యొక్క గత నాయకత్వం, ప్రత్యేకించి ట్రాట్స్కీయిస్టుల విషయంలో తప్పుడు దిద్దుబాటు విధానాన్నిఅనుసరించి "ట్రాట్స్కీ, జినోవీవ్, మితవాద, సోషలిస్టు రివల్యూషనరీలు మరి ఇతర సోవియట్ పాలనకు అత్యంత దుర్మార్గులైన శత్రువుల విషయానికి వచ్చినప్పుడు భరించలేని ... జైలు పాలనను స్థాపించింది అని అది [తీర్మానం] చెప్పింది. ఒక నియమంగా ఈ ప్రజా శతృవులందరినీ ప్రయోజనకరమైన పరిస్థితులను అందించే... జైళ్ళను కాక తప్పనిసరి విశ్రాంత గృహాలను పోలి ఉంటాయనడం మరింత సముచితమైన రాజకీయ ఖైదీల ఏకాంతవాస జైళ్ళు అని పిలవబడుతున్న వాటిలోకి పంపుతున్నారు... అరెస్టు అయినవారికి సాహిత్యం, కాగితాలు, రచనా సామాగ్రిని అపరిమిత పరిమాణంలో అనుభవించే హక్కును, అపరిమితమైన సంఖ్యలో ఉత్తరాలను, టెలిగ్రాములను అందుకోవడానికి, తమ జైలుగదులలో వ్యక్తిగత సామాగ్రిని ఉంచుకోవడానికి, అధికారిక పోషణతోపాటు జైలు బయట నుండి ఆహార పొట్లాలను ఎంత పరిమాణంలో అయినా మరియు ఏ కలగలుపులో అయినా పొందడానికి అనుమతించారు. Rogovin, Vadim. 1937: Year of Terror. Oak Park, Michigan: Labor Publications, 1998, p. 280

ఇప్పటికీ, తరువాతి సంవత్సరాల సిబిరాలతో పోలిస్తే, సోలోవ్కిలగ్జరీ రిసార్ట్ వంటిది. దీనికి ఒక నాటకశాల ("పేరిస్ ఆఫ్ ద నార్త్), ఒక వార్తాపత్రిక ఉన్నాయి,దగ్గరి బంధుబుల సందర్శనాలు అప్పుడప్పుడూ అనుమతించారు. రాజకీయ ఖైదీలు లక్షలలో కాక వేళల్లో ఉన్నారు. అధికారిక నివేదికల ప్రకారం 1934లో సోవియట్ యూనియన్ అంతటా ఉన్న కార్మిక శిబిరాలలో 8,00,000 మంది ఖైదీలు ఉన్నారు, కానీ ఈ సంఖ్యలో సాధారణ నేరస్తులు కూడా ఉన్నారు. ఈ ఖైదీలలో కొద్దిమంది కమ్యూనిస్టులు ఉన్నారు; అందుకు బదులుగా ఖైదీలలో ప్రధాన భాగం "వర్గ శతృవులుగా" భావించిన

వారు, చెప్పాలంటే లేదా ఉదారంగా వ్యాఖ్యానించాలంటే "పెట్టుబడిదారీ మూలాలకు చెందినవారు ఉన్నారు. Laqueur, Walter. Stalin: The Glasnost Revelations. New York: Scribner's, c1990, p. 72

# బాల్టిక్ – వైట్ సీ కెనాల్ నిర్మాణంలో సహాయపడిన ఖైదీలకు శిక్షలు తగ్గిస్తారు

[వైట్ సీ-బాల్టిక్ కెనాల్ నిర్మాణ స్థలంలో పనిచేస్తున్న అపరాధి-కార్మికుల ప్రత్యేక హక్కులపై USSR కేంద్ర కార్యనిర్వాహక కమిటీ 1932, సెప్టెంబరు 1 తీర్మానం]

... సోవియట్ పాలన యొక్క ఈ గొప్ప నిర్వహణ, వైట్ సీ-బాల్టిక్ జలమార్గంలో ప్రాధమిక పనిని విజయవంతంగా పూర్తిచెయ్యడం గురించి USSR యొక్క కేంద్ర కార్యనిర్వాహక కమిటీ ఈ క్రింది నిర్ణయాలు చేస్తున్నది:

1. నిర్మాణ ప్రాజెక్టు పనిలో తమ సామర్ధ్యాన్ని నిరూపించుకన్న ఖైదీలకు వారి శిక్షలో మిగిలి ఉన్న భాగాన్నీ, అవసరమైన చోట అనుబంధ శిక్షలను అనుబవించడం నుండీ విముక్తులను చేసే హక్కును యూనిఫైడ్ స్టేట్ పొలిటికల్ డైరెక్టరేట్ [OGPU] కు ఇవ్వాలని నిర్ణయించింది.

2. దిద్దుబాటు కార్మిక శిబిరాలలో ఉన్న సాధారణ హక్కులతో పాటు, సమాజ రక్షణ కొరకు తీసుకున్న చర్యలో భాగంగా విధించిన శిక్షా కాలాన్ని తగ్గించడాన్నిఇతర ఖైదీలందరికీ (వైట్ సీ-బాల్టిక్ జలమార్గం నిర్మాణంలో మనస్సాక్షిగా పాల్గొన్న) మంజూరు చెయ్యమని OGPUను ఆదేశించాలని నిర్ణయించింది.

3. ఈ తీర్మనంలోని 1వ పేరాకు అనుగుణంగా విముక్తులైన వారి శిక్షలను రద్దు చేసే విషయాన్ని సమీక్ష కొరకు USSR యొక్క కేంద్ర కార్యనిర్వాహక కమిటీ నివేదించమని OGPUను ఆదేశించాలని నిర్ణయించింది.

పాత, కొత్త నేరస్తులందరినీ కనిపెట్టడం చాలా పెద్ద పని, అందుకు చాలా పేద పోలీసు బలగం అవసరం. నేను ఇంతకూ ముందే సూచించినట్లు సోవియట్ పోలీసులకు అనేక నిర్మాణాత్మక కర్తవ్యాలు కూడా ఉన్నాయి. నిర్బంధ కార్మిక శిబిరాలలో ఉన్న స్త్రీ, పురుషులకు భాద్యత వహిస్తున్నందున, వేలాది మందికి అటువంటి శిక్ష విధిస్తున్నందున, రష్యా లోని కొన్ని గొప్ప నిర్మాణ మరియు పారిశ్రామిక సంస్థలను పోలీసులు నిర్వహిస్తారు. బాల్టిక్-వైట్ సీ కెనాల్, మాస్కో-వోల్గా కెనాల్ వంటి గొప్ప ప్రజా పనులను నిర్మించారు, 2200 మైళ్ళ ట్రాన్స్ సైబీరియన్ రెండు మార్గాల రైల్వే లైనును కనీసం లక్ష మంది స్త్రీ, పురుష ఖైదీల సైన్యాన్ని ఇందుకోసం ఉపయోగించి నిర్మించారు. ఇందుకోసం వారు తీవ్రమైన మూడు సైబీరియన్ శీతాకాలాలలో విరామం లేకుండా పనిచేసారు. రష్యాలోని చాలా ప్రధాన రహదారులను, ప్రత్యేకించి కొత్త వ్యూహాత్మక మోటారు రోడ్లను పోలీసులు నిర్మించారు. Littlepage, John D. In Search of Soviet Gold. New York: Harcourt, Brace, c1938, p. 202

[1931లో] OGPU సంస్థల పర్యవేక్షణలో మొదట నిపుణులను వారి పూర్వ ప్రాంతాలకు పంపారు, ఆ తరువాత సోషలిజం యొక్క మంచికోసం పనిచెయ్యడానికి సంసిద్ధతను వ్యక్తీకరించడాన్ని దృష్టిలో ఉంచుకొని, గతంలో "విధ్వంసకులు" అని ముద్రవేసిన అనేక మంది వ్యక్తులకు "క్షమా బిక్ష"

ప్రకటించారు. Siegelbaum and Sokolov. Stalinism As a Way of Life. New Haven, Conn.: Yale University Press, c2000, p. 98

మనుషులైనందున, ఎవరి శ్రమ అయితే 'నోరిల్స్క్'ను ఉనికిలోకి తెచ్చిందో ఆ ఖైదీలు సహజంగానే తమ పని, దేశం పట్ల వారి భక్తికి తగిన గుర్తింపు వస్తుందని, తమ శిక్షలు తగ్గింసుతారని సహజంగానే ఆశించారు, కనీ వారి ప్రాధమిక ధ్యేయం హిట్లర్ ను ఓడించాడమని నేను వాంగ్మూలమిస్తున్నాను.

యుద్ధానంతరం ఏమిజరిగిందంటే, పనులను నిర్దేశించిన, స్వేచ్ఛా జీవులైన జీతాలు అందుకుంటున్న మనుషులు పదొన్నతులను, (డెకరేషన్స్)బహుమతులను పొందగా ఆర్టికల్ 58 క్రింద నిర్బందిన్సిన వారితో సహా, తమ కోటాలను మించి పని చేసిన కొందరు ఖైదీలు తమ శిక్షలో మూడు లేదా నాలుగు సంవత్సరాల తగ్గింపును పొందారు. అయితే, ఒక వేళ వారు 20 లేదా 25 సంవత్సరాల శిక్షను అనుభవిస్తూ ఉంటే ఇదేమంత గొప్ప తగ్గింపు కాదు, కానీ దీనిని మంచి శకునంగా తీసుకున్నారు. Berger, Joseph. Nothing but the Truth. New York, John Day Co. 1971, p. 206

# 1939, సెప్టెంబరులో పోలెండు కోసం పోరాడిన ఖైదీలపట్ల న్యాయంగా వ్యవహరించారు

**[సోవియట్ సిబిరాలలోని యుద్ధ ఖైదీలను విడుదలపై 1939, అక్టోబరు 3 నాటి NKVD ఆదేశం]**

**యుద్ధ ఖైదీలకు సంబంధించి అఖిల రష్యా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ అక్టోబరు 2న చేసిన క్రింది తీర్మానాన్ని మేకకు సమాచారం మరియు దిశానిర్దేశం కోసం ఈ దిగువన తిరిగి ఇస్తున్నాము:**

**కామ్రేడ్ బెరియా, మరియు మేఖిల్స్ ల ఈ దిగువ ప్రతిపాదనలను ఆమోదించండి.**

... 1. వారి నివాస ప్రాంతాలు పశ్చిమ బిలో రష్యా, పశ్చిమ ఉక్రెయిన్ లో ఉన్న ఉక్రేనియన్, బైలోరష్యన్ మరియు ఇతర జాతులకు చెందిన యుద్ధ ఖైదీలను వారి ఇళ్ళకు వెళ్ళడానికి అనుమతించాలి.

2. నోవోగ్రాడ్-వోల్యన్స్కి-కోరేట్స్-ల్వోవ్ రోడ్డు నిర్మించడానికి, 25,000 యుద్ధ ఖైదీలను డిసెంబరు ఆఖరు వరకు ఉంచాలి

3. జర్మన్ భాగం లోని పోలెండ్ లో నివాస ప్రాంతాలు ఉన్న యుద్ధ ఖైదీలను ప్రత్యేక వర్గంగా కేటాయిస్తారు, జర్మనీతో చర్చలు ప్రారంభమై వారిని స్వదేశానికి పంపే సమస్య పరిష్కారం అయ్యేవరకు వారిని శిబిరాలలో నిర్బందిస్తారు.

... 6. జెక్ ఖైదీలను (షుమారు 800 వ్యక్తులు) USSRకు వ్యతిరేకంగా పోరాడమని ప్రతిజ్ఞపై వారు సంతకం చేసిన తరువాత వారిని విడుదల చేస్తారు.

... 8. నమోదు చేసిన యుద్ధ ఖైదీలకంటే ఆఫీసర్ స్థాయి యుద్ధ ఖైదీలకు మెరుగైన (రేషన్) ఆహారం అందుతుంది.

10. ఆఫీసర్లు మరియు  నమోదు చేసిన మనుషులతో సహా యుద్ధ ఖైదీలందరూ, అన్ని విలువైన వస్తువులనూ, యుద్ధ ఖైదీల పరిపాలన నిర్ణయించిన పరిమితిని మించి  ఏమైనా డబ్బులు ఉంటె వాటిని రాసీదుకు బదులుగా భద్రతా కోసం శిబిరాల పరిపాలనా విభాగానికి అప్పగించాలి.

... 3. జర్మను భాగం లోని పోలెండులో నివాసాలున్న యుద్ధ ఖైదీలందరినీ తాత్కాలికంగా శిబిరాలకే పరిమితం చేస్తారు. ఈ సమస్యపై జర్మనులతో మన చర్చలు ముగిసిన తరువాత వారిని క్రమ పద్ధతిలో వారి స్వదేశానికి పంపుతామని మనం వారికి వివరించాలి.

4. ఉక్రెయినియన్, బైలోరష్యన్, మరి ఇతర జాతులతో సహా నమోదు చేసిన మిగతా యుద్ధ ఖైదీలందరినీ, ఎవరి నివాసాలైతే మన భూభాగంలో ఉంటాయో వారందరినీ వెంటనే ఇంటికి  పంపాలి. ఇంటికి చేరుకోవడంలో సలహాతో సహా వారికి అన్నివిధాలా సహాయం అందించాలి. వారు త్వరలోనే USSR పౌరులు అవుతారని వారికి గుర్తు చెయ్యడానికి, యుద్ధ ఖైదీలందరికీ ప్రధాన రాజకీయ బోధనా ప్రయత్నాలను ప్రారంభించాలి. రెండు ప్రముఖ (సమావేశాల) అసెంబ్లీ సెషన్ల గురించి, అవి నిర్ణయించే సమస్యలను గురించి సైనికులకు వివరించాలి. ఎన్నికల ప్రచారంలో మనం ఉపయోగిస్తున్న వేదిక గురించి సైనికులకు తెలియజేయాలి. సైనికులను మన వేదికకు సమర్థకులుగా, కార్యకర్తలుగా మార్చడానికి బోధకులు ప్రయత్నించాలి. Koenker and Bachman, Eds. Revelations from the Russian Archives. Washington: Library of Congress, 1997, p. 163

# ఖైదీలను న్యాయంగానూ మరింత బాగానూ చూసుకోవాలని వైషిన్స్కీ  డిమాండు చేశాడు.

తమకు తాము అధిక భీమా పొందే ఉద్దేశంతో ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ వకీళ్ళు (ప్రోక్యూరేటర్లు) కేసులను సెక్షన్ 58క్రింద తప్పుగా వర్గీకరిస్తున్నారు. భీభత్సం (టెర్రర్)యొక్క వేగాన్ని తగ్గించడానికి స్పష్టంగా ప్రయత్నిస్తూ,  ప్రతీఘాత విప్లవకారులనే ఆరోపణ చెయ్యడానికి ప్రతి స్థాయిలోనూ ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ వకీళ్ళు(ప్రోక్యూరేటర్లు) తమపై స్థాయి ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ వకీళ్ళ(ప్రోక్యూరేటర్ల)  అనుమతి పొందాలని వైషిన్స్కీ ఇప్పుడు ,[1938, ఫిబ్రవరిలో] నిర్దేశించాడు.

రైలురోడ్డు సిబ్బందిపై ప్రతీఘాత విప్లవకారులని చేసిన తప్పుడు ఆరోపణలను గురించి స్టాలిన్, మాలటోవ్ లకు ఫిర్యాదు చేసినప్పుడు [1938] మార్చి మధ్యలో వైషిన్స్కీ సామూహిక రాజకీయ అరెస్టులకు వ్యతిరేకంగా పనిచేస్తూనే ఉన్నాడు. 1937లో ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ వకీళ్ళు(ప్రోక్యూరేటర్లు) “హానికరమైన పరిణామాలూ మరియు చెడు ఉద్దేశాలూ లేనప్పుడు కేవలం సాంకేతిక నియమాలను అధికారికంగా ఉల్లంఘించి దోపిడీకి పాల్పడినందుకే” కేసులను కోర్టులకు

తీసుకు వెళ్లి పది సంవత్సరాల జైలుశిక్ష వేస్తూ తీర్పులను పొందారని వైషిన్స్కీగుర్తించాడు. ఆ తరువాతి నలుగు నెలల్లో ఇటువంటి కేసులన్నిటినీ సమీక్షించాలని వైషిన్స్కీ ప్రతిపాదించాడు...

ఫిబ్రవరి ప్రారంభంలో హింసను ప్రయోగించడాన్ని ఖండించడం కూడా వైషిన్స్కీ ప్రారంభించాడు. కీవ్ లోని ఒక ప్రభుత్వ సైనిక న్యాయ నిర్వహణ వ్యవస్థ వకీలు (ప్రొక్యూరేటర్) చెప్పినదాని ప్రకారం ఖైదీలను కొట్టి, ఎక్కువ కాలం నిలబడమని బలవంత పెట్టారని యెజోవ్ యొక్క సహాయకుడు ఫ్రినోవస్కీకి,అతను (వైషిన్స్కీ) తెలియజేశాడు. వైషిన్స్కీ ఆందోళన కొంతమేరకు ఆచరణాత్మకమైనది: "వారిపైన పెట్టిన కేసులు పూర్తిగా నిరాధారమైన కారణంగా" దుర్వినియోగ బాధితులు కొందరు విడుదలైన తరువాత ఆ ప్రాంతంలో ఈ దుర్వ్యవహారం గురించి విస్తృతంగా తెలిసింది. ఇంకా వైషిన్స్కీ నిజంగా కోపంగా కనిపించాడు; అతను కల్పిత కేసులను ప్రత్యక్షంగా ఎత్తి చూపి, తప్పుచేసిన NKVD అధికారులను అరెస్టు చేయాలని డిమాండు చేశాడు. నిందలు వేసేవరినీ, తప్పుడు ఖండనలు చేసేవారినీ 1938 నాటికి తప్పు చేసినట్లు నిర్ధారించి జైలుకు పంపారు.

మర్చి చివరి నాటికి (ప్రొక్యూరసీ) ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ కౌన్సిల్ "నిజాయితీపరులైన సోవియట్ పౌరులను కొట్టడం" తన స్బ్నులోకి శతృవుల చొరబాతువలన జరిగిందని సాధారణ ప్రసూచన చేసింది. "సోవియట్ న్యాయ ప్రజాస్వామ్య సూత్రాలను" బలోపేతం చెయ్యాలని ప్రభుత్వ న్యాయవాదులందరినీ ఆదేశించారు. అదే సమయంలో, నిద్ర లేకుండా చేసి, ఖైదీలను బెదిరించడంద్వారా తానూ ఒక సోవియట్ వ్యతిరేక సమూహంలో ఉన్నాననే ప్రకటనపై సంతకం చేసేటట్లు ప్రొద్బలం చెయ్యడాన్ని నిరసిస్తూ యెజోవ్ కు ఒక ఉత్తరాన్ని వైషిన్స్కీ వ్రాసాడు ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ జనరల్ తప్పు చేసిన వాళ్ళపై విచారణ జరిపి వారిని న్యాయవ్యవస్థ ముందు ఉంచే ప్రయత్నం చేశాడు.

వైషిన్స్కీ రెండు రోజుల తరువాత (ప్రొక్యూరసీ) ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ లోపలనే ఉన్న శతృవులను ప్రస్తావిస్తూ మాలెంకోవ్ కు లేఖ వ్రాశాడు. "అనేక చోట్ల" ఏ కారణం లేకుండానే పౌరులపై విచారణ జరిగింది. ఫలితంగా పైస్థాయి ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ, మరియు న్యాయ వ్యవస్థ అనేక కేసులను కొట్టివేసింది.కొద్ది వారాలలోనే వైషిన్స్కీ యొక్క అధికారులు దేసవ్యప్తంగా ఖైదీలపై మోపిన అభియోగాలను, మరియు ఇప్పటికే నిర్ణయించిన కేసులపై, నిరాధారమైన వాటిని తొలగించే దృష్టితో, దర్యాప్తులో తలమునకలై ఉన్నారు. మరణ శిక్షకు సంబంధించిన అన్ని కేసులనూ వ్యక్తిగంగా తనకు, తాను అందుబాటులో లేనప్పుడు తన సహాయకునికి సూచించాలని ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ వకీళ్ళకు జూన్ లో ఆదేశించాడు. అప్పటి నుండి , జులై 25నుండి ప్రతీఘాత విప్లవ నేరాలన్నిటినీ మాస్కోలోని ప్రభుత్వ న్యాయ నిర్వహణ వ్యవస్థ జనరల్ యొక్క కార్యాలయం పరిష్కరించవలసి యుండి; వాటిని సమీక్షించడానికి 12మంది సిబ్బందిని నియమిస్తారు. వాస్తవానికి కొన్ని కేసులు వెళ్ళినప్పటికీ, ఆగస్టు 1 నుండి కొత్త కేసులేవీ ట్రోఇకాకు వెళ్ళవలసిన పనిలేదు. ఈ మార్పులు భీభత్సాన్ని ఆపడానికి వేసిన ముందడుగులకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

తగిన ఆధారాలు లేకుండా రాజకేయ ఆరోపణలు చేసినందుకు, ఆగస్టు ప్రారంభంలో ఓబ్లాస్టు స్థాయిలోని ప్రభుత్వ న్యాయవాదిని వైషిన్స్కీచొరవతో విచారించారు. నిందితుడు కొన్ని సాధారణ నేరాలను కూడా ఉదాహరణకు దుష్కృత్యాలను ప్రతీఘాత విప్లవ చర్యలుగా వర్గీకరించాడు. ప్రజా

శత్రువుల ఆదేశాలను పాతిచిన ఈ "అతి జాగ్రత్తపరుడికి" 5 సంవత్సరాలు జైలు శిక్ష పడినదని ప్రావ్దా పత్రిక ప్రకటించింది. "కేసు యొక్క సారాంశాన్ని లోతుగా పరిశీలించకుండా" చట్టవిరుద్ధంగా అరెస్టుకు ఆదేశాలు ఇచ్చినందుకు ఓంస్క్ నగర మాజీ ప్రభుత్వ న్యాయవాదికి అక్టోబరులో రెండు సంవత్సరాల జైలు శిక్ష వేశారు. ఎలా పని చేయకూడదు అనేదానిపై న్యాయవ్యవస్థకు ఈ నివేదికలు శక్తివంతమైన సూచనలు.

... ఈ సమయానికి భీభత్సాన్ని సులభతరం చేసే దశనుండి దానిని వ్యతిరేకించే దశకు చేరుకుంది/మారింది.

వైషిన్స్కీ ఎప్పుడూ హీరో కాదు కానీ యెజోవ్ దానిని నడుపుతున్నప్పుడు NKVDని విమర్శించిన ధీశాలి; స్టాలిన్ జీవించి ఉన్నంతవరకో ప్రముఖ స్థానాలలో కొనసాగాడు. ప్రధాన కార్యదర్శి ఆమోదం లేకుండా ప్రభుత్వ న్యాయ వ్యవస్థ భీభత్సాన్ని నిరసించాడని, అరికట్టడానికి అది తీసుకున్న చర్యలను ఎప్పటికీ తీసుకోలేదు.

... కానీ ఇప్పటికే లేదా ఇంతకూ ముందే NKVD తన శక్తిని కోల్పోయింది, వైషిన్స్కీ దాని పద్ధతులను పదే పదే సవాలు చేయగా, మనస్సాక్షి ఉన్న పార్టీ అధికారులు ఆ సంస్థను అడ్డుకోగలరు. Thurston, Robert. Life and Terror in Stalin's Russia, 1934-1941. New Haven: Yale University Press, c1996, p. 109-112

# జైలునుండి సమాజానికి సేవలందించిన శాస్త్రవేత్తలకు శిక్షలు తగ్గించారు

ప్రాణాలతో వదిలివేసిన శాస్త్రవేత్తలను శిబిర మరియు జైలు ప్రయోగాశాలలలో అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క 4వ ప్రత్యేక విభాగం పర్యవేక్షణలో పరిశోధనలు చేయడానికి ఉంచారు... త్వరిత ఫలితాలే ప్రధానం, మరియు వారు వాటిని సాధించినప్పుడు, స్టాలిన్ కొంత దయ చూపి,కొన్ని సందర్భాలలో శిక్ష తగ్గించడం లేదా ఖైదీని విడుదల చెయ్యడం చేసేవాడు. జైళ్ళలోనూ, శిబిరాలలోనూ శాస్త్రవేత్తలు చేస్తున్న పనిని గురించి బెరియా యొక్క ఏజన్సీ స్టాలిన్ కు నిరంతరం సమాచారం ఇస్తుంది...

1951, ఫిబ్రవరిలో కృగ్లోవ్ ఈ విధంగా నివేదించాడు:

"1947లో (10 సంవత్సరాలు జైలు శిక్ష పడిన) ఖైదీ-నిపుణుడు అబ్రంసన్, ఆటోమొబైల్ కార్బ్యురేటర్ కోసం ఆర్థికంగా ప్రయోజనకరమైన కొత్త మరియు అసలైన వ్యవస్థను ప్రతిపాదించాడు. ZIS-150పై చేసిన పరీక్షలో 10.9% ఇంధనం పొదుపు అయ్యింది. అబ్రంసన్, మెకానికల్ ఇంజనీర్ అర్దేజ్వనిడ్జే మరియు ఇంజిన్-బిల్డర్ ట్స్వేట్కోవ్ లకు శిక్షలు రెండు సంవత్సరాలు తగ్గించాలని ప్రతిపాదిస్తునాము.

మీ నిర్ణయానికై విజ్ఞప్తి చేస్తున్నాను

స్టాలిన్ తన ఆమోదం తెలిపాడు.

Volkogonov, Dmitri. Stalin: Triumph and Tragedy. New York: Grove Weidenfeld, 1991, p. 556

# ఖైదీలు జైలులో మార్క్సిజంపై తమ అభిప్రాయాలను మార్చుకున్నారు.

రాజకీయేతర ప్రతివాదులు మాత్రమే కాదు, బలమైన రాజకీయ ప్రత్యర్థులను కూడా “యెజోవ్ పద్ధతులతో” లొంగదీయవచ్చు ననడంలో సందేహం లేదు. పార్టీపట్ల లేదా మతం పట్ల విధేయత వారిని ప్రేరేపించిందని ఎవ్వరూ వాదించలేనందున, బల్గేరియన్ ప్రొటెస్టెంట్ ఫాస్టర్ల తమ 1949, ఫిబ్రవరి విచారణలలో చేసిన ప్రకటనలను ఈ సందర్భానికి ఎంతో సమయోచితమైనవి. వారి ఒప్పు కోళ్లలో తామంతా తమదేస కమ్యూనిస్టు పాలనను “కొత్త వెలుగులో చూశామని” ప్రకటించారు. వారి చివరి అభ్యర్ధనలలో ఫాస్టర్ నుమోవ్ పోలీసులు తమపట్ల దయ, ప్రేమ చూపినందుకు కృతజ్ఞతలు తెలిపాడు, మరియు ఇంకా “నా ప్రజలపట్ల, మొత్తం ప్రపంచం పట్ల పాపం చేసాను. ఇది నా పునర్జన్మ”; పాస్టర్ డిఅప్కోవ్ తన నేరాన్ని ఆమోదిస్తున్నప్పుడు కళ్ళనీళ్ళపర్యంతమయ్యాడు, ఇంకా ఇలా చెప్పాడు “నాకు మరణ శిక్ష విధించి నన్ను పనికిరాని అమరాజీవిని చెయ్యవద్దు. ఉపయోగ కరమైన పౌరునిగా, పితృభూమి సంఘటన హీరోని కావడానికి నాకు సహాయపడండి”; జైలులో ఉన్నప్పుడు 12,000 పేజీల మార్క్సిస్టు సాహిత్యాన్ని తానూ చదివాననీ, అది తన ప్రాపంచిక దృక్పధాన్ని పూర్తిగా మార్చివేసిందనీ ఇంతకూ ముందు ప్రకటించిన పాస్టర్ బెజ్లోవ్ “కొత్త జీవితం అంటే ఏమిటో నాకిప్పుడు మేధోపరమైన అవగాహన ఉంది, నేను అందులో నాపాత్ర పోషించాలనుకుంటున్నాను” అని ప్రకటించాడు. Conquest, Robert. The Great Terror. New York: Oxford University Press, 1990, p. 126

# శిక్షా స్మృతి ప్రతీఘాత విప్లవ కార్యకలాపాలకు విశాలమైన నిర్వచనం ఇవ్వాలని లెని న్ కోరుకున్నాడు.

అతని [లెనిన్)శిక్షాస్మృతి సవరణల ప్రణాళికలో, ప్రతీఘాత విప్లవ కార్యకలాపాలనే భావనకు సాధ్యమైనంత విస్తృత వివరణ ఇవ్వాలని ఆటను పట్టుబట్టాడు. ఈ నిర్వచనాన్ని అంతర్జాతీయ బూర్జువాజీతో ఎలా జత చెయ్యాలంటే ఈ రకమైన నేరం న్యాయపరమైన దృక్కోణంలో చాల అస్పష్టంగామారి, అన్ని విధాల ఏకపక్ష చర్యలకు విస్తృత మార్గాన్ని తెరిచింది. ఇతర విషయాలతో పాటు, “ప్రచారం మరియు ఆందోళన” మరియు ఇతర బూర్జువా దేశాలతో సమంగా సోవియట్ పాలన యొక్క సమాన హక్కును గుర్తించ నిరాకరించి, దానిని బలప్రయోగంతో కూల్చి వెయ్యడానికి ప్రయత్నిస్తున్న అంతర్జాతీయ బూర్జువాలలో ఒక భాగానికి తోడ్పడే “ఒక సంస్థలో పాల్గొనడం లేదా దానికి సహాయం చెయ్యడం” కూడా ఈ నేరంలో భాగమే. ఈ నిర్వచనం ఇప్పటికే చాలా విస్తృతంగా ఉంది, ఇంతకన్నా చండాలమేమంటే ఈ నేరామ్ మరనశిక్షకు దారి తీస్తుందనేది వాస్తవం, ఇది సార్వత్రిత ద్వారా

విస్తరించబడుతుంది. “అంతర్జాతీయ బూర్జువాలలో (సోవియట్ పాలనను చురుకుగా వ్యతిరేకిస్తున్న) బాగానికి విశేషంగా సహాయం” చేసిన ఎవరైనా, అదేవిధంగా దేశంలోపల ఈ బూర్జువాలకు “సహాయం చేసే లేదా చెయ్యగల” ఏ సంస్థకు చెందినా వాడైనా, వారు కూడా దోషులే! పెద్ద పెట్టుబడిదారీ దేశాలు USSRను భయపెత్తదాన్ని కొనసాగిస్తున్నంత వరకు భీభత్సాన్ని ఉపయోగించికునే లేదా ఉపయోగిస్తామని భయపెట్టే అవకాశాన్ని ఉంచుకోవాలని ఆ సమయంలో లెనిన్ ఆత్రుతతో ఉన్నాడని ఈ కేసు సూచిస్తున్నది.

అవసరమైనప్పుడు దృఢమైన చర్యలు తీసుకోలేని బలహీనమైన ఉదారవాదానికి లెనిన్ అప్పుడు చాలా దూరంగా ఉన్నాడు. Lewin, Moshe. Lenin’s Last Struggle. New York: Pantheon Books. C1968, p. 133

# మార్క్సిజంను గురించి మంచి అవగాహన ఉన్న మంచి జైళ్ళ నిర్వాహకులను గుర్తించడం కష్టం

మిగతా అన్నిచోట్ల మాదిరిగానే రష్యాలో కూడా పెద్ద ఇబ్బందులలో ఒకటి సరైన సిబ్బందిని నియమించుకోవడం. మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతం పట్ల విధేయతకు ప్రాధాన్యత ఇవ్వడంతో, మంచి కంయూనిస్తులై ఉండి అదేసమయంలో మంచి జైలు నిర్వాహకులుగా, సంఘవిద్రోహ శక్తులను మలచేవారిగా చమత్కరంగల వారిని సంపాయించడం కష్టం. ఇక్కడే ఆదర్శాల నుండి అనేక నిష్క్రమణలు జరుగుతాయి. ఇతర చోట్ల మాదిరిగానే రష్యాలో కూడా అవి జరిగాయనడంలో సందేహం లేదు. సాధారణ జైలు క్రూరత్వాన్ని నిబంధనలు నిషేదిన్చినప్పటికీ, ఈ కష్టం కారణంగానే అవి కొనసాగే ప్రమాదం ఉంది. Davis, Jerome. The New Russia. New York: The John Day company, c1933, p. 238

# ఏ దేశంలో జైలులో ఎక్కువమంది ప్రజలు ఉన్నారు

| 2004లో ఎక్కువ మంది ప్రజలు జైలులో ఉన్న దేశం | (వేలల్లో) |
|---|---|
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు | 2,079 |
| చైనా | 1,549 |
| రష్యా | 847 |
| ఇండియా | 314 |
| బ్రెజిల్ | 308 |
| థాయ్ ల్యాండ్ | 214 |

| | |
|---|---|
| ఉక్రెయిన్ | 198 |
| దక్షిణ ఆఫ్రికా | 181 |
| మెక్సికో | 175 |
| ఇరాన్ | 164 |

మొలం: న్యూస్ వీక్ ఇంటర్నేషనల్ , జనవరి 2005

## హిట్లర్ నుండి హీర్స్ట్ వరకు కాంక్వెస్ట్ నుండి సోల్జే నేత్సిన్ వరకు

ఉదాహరణకు (1996లో) 25కోట్ల 20 లక్షల జనాభా ఉన్న, ప్రపంచ వనరులలో 60% ఖర్చుచేస్తున్న అత్యంత భాగ్యవనతమైన దేశం అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఎంతమంది ప్రజలు జైలులో ఉన్నారు? ఏ యుద్ధ (ముప్పు)భయమూ లేని, దేశ ఆర్థిక స్థిరత్వానికి భంగం కలిగించే లోతైన సామాజిక మార్పులు ఏమీ లేని దేశం అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పరిస్థితి ఏమిట్?

1996లో జైళ్లలో ఉన్నట్లు 55 లక్షల మంది ఇంతకూ ముందు ఎన్నడూ అమెరికా సంయుక్త రాష్ట్రాల జైళ్ళ వ్యవస్థలో లేదని, 1997 ఆగస్టులో వార్తాపత్రికలలో కనుపించిన చిన్న వార్తలో FLT-AP వార్తా సంస్థ వార్తా నందించింది. ఇది 1995 నుండి 2,00,000 పెరుగుదలను సూచిస్తుంది. అంటే దానర్థం నేరస్తులు అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని యువజనులలో 2.8% సమానం అని. ఈ సమాచారమంతా ఉత్తర అమెరికా న్యాయ శాఖలో భాగమయిన వారందరికీ అందుబాటులో ఉంది. సోవియట్ యూనియన్ లోని జైళ్ళలో ఇప్పటి వరకూ ఉన్నవారి గరిష్ట సంఖ్య కన్నా ఎక్కువగా 30 లక్షల మంది నేరస్తులు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో నేడు ఉన్నారు! సోవియట్ యూనియన్ లో గరిష్టంగా యువజనులలో 2.4% వారి నేరాలకు గాను జైలులో ఉండగా అమెరికాలో ఆసంఖ్య 2.8% గా ఉంది, ఇంకా పెరుగుతున్నది. 1997లో అమెరికాలో నేరస్తుల సంఖ్యలో పెరుగుదల 96, 100 అని, 1988, జనవరి 18న అమెరికా సంయుక్త రాష్ట్రాల న్యాయశాఖ విభాగం పత్రికా ప్రకటనలో వెల్లడించింది.

సోవియట్ కార్మిక శిబిరాలకు సంబంధించినంత వరకు, ఖైదీల పట్ల పాలకు కఠినంగా ఉన్నారని, ఖైదీలకు కష్టంగా ఉన్నదనీ అనడంలో వాస్తవం ఉంది. కాని నేడు అమెరికా సంయుక్త రాష్ట్రాల లోని, హింస,మాదక ద్రవ్యాల వినియోగం, వ్యభిచారం, లైంగిక బానిసత్వంతో (అమెరికా సంయుక్త రాష్ట్రాల జైళ్లలో సంవత్సరానికి 2,90,000 మానభంగాలతో) పండిపోయిన జైళ్లలో ఉన్న పరిస్థితి ఏమిటి? నేడు అమెరికా సంయుక్త రాష్ట్రాల జైళ్లలో సురక్షితంగా ఉన్నామని ఎవ్వరూ భావించరు!మరియు గతంలో ఎన్నటికన్నా భాగ్యవంతంగా ఉన్న సమాజంలో నేడున్న స్థితి ఇది! Sousa, Mario. Lies Concerning the History of the Soviet Union, 15 June 1998.

*****

# Soviet Union HAS A PROGRESSIVE PRISON AND EXILE SYSTEM

The Soviet prison system, as applied to ordinary criminals, embodies a number of progressive penological ideas. Educational and manual training instruction courses exist in the more advanced prisons; prisoners are not required to wear uniforms; and the well-behaved prisoner receives a vacation of two weeks every year, which is certainly a unique Russian institution. Chamberlin, William Henry. Soviet Russia. Boston: Little, Brown, 1930, p. 124

In the 1930s, as we have seen, the spread of industrialization and collectivization brought about a socialist state with a broad spectrum of social and political rights. As we would expect from such a state, the legal and prison systems that it established were essentially just and nonpunitive. In fact, they were praised and admired by liberal attorneys and penologists throughout the world. People's courts, in which ordinary citizens sat with a professional judge on the bench, tried 80 percent of all cases, and legal services could be obtained free of charge. As a desirable alternative to prisons, "agricultural and industrial labor colonies" were established where some prisoners brought their families and where they were allowed to marry. The basic objective of the system was rehabilitation, not just in words, as in capitalist states, but in reality, as was dramatically shown, for instance, in the film Road to Life, depicting the regeneration of teenage criminals. One of the most extensive industrial camp projects was the building of the Baltic-White Sea Canal by prisoners, a vast enterprise whose three chief engineers were former "wreckers." At the completion of the project, 300 prisoners received scholarships, 12,000 were freed, and 59,000 had their sentences reduced. Such was the normal course of working class justice in the USSR. Therefore, if changes were made in some aspects of the system, there must have been reasons for it. Cameron, Kenneth Neill. Stalin, Man of Contradiction. Toronto: NC Press, c1987, p. 128

We built the Mosco w-Volga Canal for the most part with convict labor. Back then, convicts were real criminals and were treated accordingly. Actually, I'd say that on the whole our convicts received fairly humane treatment. They were considered to be the products of capitalist society. Therefore, it was felt that our socialist society should re-educate them rather than punish them. Talbott, Strobe, Trans. and Ed.

Khrushchev Remembers. Boston: Little Brown, c1970, p. 99

Ordinary criminals, such as murderers and thieves, are mixed up indiscriminately in forced labor camps with members of the various disfavored groups such as the kulaks, nomads, ex-priests, and the like. In fact, the authorities seem to have a more friendly feeling for ordinary criminals than for social groups which have opposed their various reforms. They treat a brutal murderer, as a rule, with more consideration than a small farmer who didn't want to turn his domestic animals and house and garden into a common pool with his neighbors to make a collective farm.

